
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఖమ్మం
6-7-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 157
పేజీలు: 8+16 వెల: 6.50



# నేడే రేవంత్, చంద్రబాబు
# కీలక భేటీ



## ప్రజాభవన్‌లో సాయంత్రం 6గం.కు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై5:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై సిఎంలు భేటీ కావటం ఇదే మొదటిసారి. ప్రధానంగా షెడ్యూల్ 9,షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశంఉంది. దాదాపు రూ.24వేలకోట్లు ఎపి ప్రభుత్వం తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ, రూ.7వేల కోట్లు తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఎపి పట్టుబడుతోంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి నెలలో

**షెడ్యూల్ 9,10లలోని సంస్థల విభజనపై కీలక చర్చ**

**విద్యుత్ బకాయిలపై ఇరు రాష్ట్రాల భిన్న వాదనలు**

**ఇప్పటివరకు విభజన వివాదాలపై 30 సమావేశాలు**

**53 సంస్థల ఆస్తుల పంపిణీపై వీడని వివాదాలు**

సిఎం చొరవతో ఢిల్లీలో ఎపి భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి పడిన చిక్కుముడి కూడా విడిపోయింది. ఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. షెడ్యూల్ 9లోఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు,నగదు నిల్వల పంపణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంతరాలేమీ లేవు. మిగతా 23సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాలమధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూల్‌లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ,అంబేడ్కర్ యూనవర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు ఉన్నాయి. స్థానికత, ఐచ్ఛికాల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర మార్పు అంశం చాలా రోజులుగా రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉంది. ఎపి స్థానికత కలిగిన >>2



శుక్రవారం లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్ వద్ద సతీమణితో కలిసి కీర్‌స్టార్మర్ విజయ దరహాసం

# బ్రిటన్‌లో ‘లేబర్’కు జై

### సాధారణ ఎన్నికల్లో కంగుతిన్న కన్సర్వేటివ్‌లు
### ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా
### సునాక్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఓటమి
### కొత్తనేతగా కీర్ స్టార్మర్
### బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి ప్రకటన రాగానే ప్రధానిగా స్టార్మర్ బాధ్యతల స్వీకారం

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. ఇప్పటివరకూ అధికారంలో ఉన్న కన్సర్వేటివ్స్ భారీ ఓటమి చవిచూసారు. రిషిసునక్ పాలన యంత్రాంగం ప్రజలకు రుచించలేదు. మొత్తం 650 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ 412 స్థానాల్లో విజయం సాధించింది. కన్సర్వేటివ్స్ 121 స్థానాల్లో విజయం సాధించారు. ఎల్డీ పార్టీ 71 స్థానాల్లోను, ఎస్ఎన్‌పి తొమ్మిది, ఎస్ఎఫ్ ఏడు, ఇతరులు 28 స్థానాల్లో గెలిచారు. 2019 నాటి ఎన్నికల్లో లేబర్ పార్టీకి వచ్చిన స్థానాలకంటే అదనంగా 211 స్థానాలు వచ్చాయి. అలాగే కన్సర్వేటివ్స్‌కు మాత్రం 250 స్థానాలు తగ్గాయి. అదేవిధంగా లిబరల్‌డెమొక్రాట్స్‌కు 63 స్థానాలు ఎరిగాయి. అదేవిధంగా ఎస్ఎన్‌పీకి 38 స్థానాలు తగ్గాయి. ఎస్ఎఫ్ స్థానాలు యధాతథంగా ఉంటే ఇతరులు 28 >>2

| మొత్తం సీట్లు - 650 | |
|---|---|
| లేబర్ పార్టీ | 412 |
| కన్సర్వేటివ్స్ | 121 |
| లిబరల్ డెమొక్రాట్స్ | 71 |
| స్కాటిష్ నేషనల్ పార్టీ | 9 |
| సిన్‌ఫీన్ | 7 |
| ఇతరులు | 28 |



## తెలంగాణ సిఇఒగా సుదర్శన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై5:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా సీనియర్ ఐఎఎస్ అధికారి సుదర్శన్‌రెడ్డి (2002 బ్యాచ్) నియమితుల య్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుత సిఇఒ వికాస్ రాజ్‌ను ఇసి రిలీవ్ చేసింది. సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం జిఎడి ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. దీంతో వికాస్‌రాజ్ రాష్ట్ర ప్రభుత్వ విధుల్లోకి రానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు త్వరలో కీలక >>2

# జాబ్ క్యాలెండర్ ఇస్తాం

### గ్రూప్-2, డిఎస్సీ పరీక్షల తేదీలపై టిజిపిఎస్‌సి, విద్యాశాఖతో చర్చించి నిర్ణయం
### గ్రూప్-1 మెయిన్స్‌లో 1:100 మందిని ఎంపిక చేస్తే నోటిఫికేషన్ నిలిచిపోవచ్చు
### విద్యార్థి సంఘాల నేతలు, అధికారులతో సిఎం రేవంత్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జులై5:** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు,స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో విద్యార్థి సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా... ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికీ 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రూప్1, గ్రూప్2,గ్రూప్3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటినీ అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి,ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని సిఎం చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తున్నామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్‌లోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీచేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సిఎం స్పష్టం చేశారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు,జరుగుతున్న ఆందోళనల గురించి సిఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు.

గ్రూప్1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1:50 నిష్పత్తి చొప్పున కాకుండా 1:100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్‌పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్1 పరీక్ష పేపర్ల లీకేజీ,తప్పుడు నిర్ణయాల కారణంగా రెండుసార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటీషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సిఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టిజిపిఎస్‌సి పకడ్బందీగా నిర్వహించిందని >>2

### 5 ఎకరాలలోపు వారికే
# రైతు భరోసా?
## కేబినెట్ సబ్‌కమిటీకి నివేదిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై5:** రైతు భరోసాపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మంత్రులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయనున్నారు.ఈనెల 11 నుంచి 16 వరకు అన్ని జిల్లాలో రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం సచివాలయంలో సమావేశం అయింది. కమిటీ చైర్మన్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసా విధివిధానాలు,అర్హతగల ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది. రోజుకు మూడు సమావేశాలు చొప్పున జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో రైతులతో కేబినెట్ సబ్ కమిటీ భేటీ కానుంది. 5 ఎకరాల కటాఫ్ పెట్టాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించనున్నారు. >>2

## తమిళనాడు బిఎస్‌పి అధ్యక్షుడి హత్య



**చెన్నై,జులై 5:** తమిళనాడు బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆరుగురు గుర్తుతెలీని వ్యక్తుల ముఠాహత్య చేసింది. సెంబియంకు సమీపంలో శుక్రవారం సాయంత్రం ఈఘోర సంఘటన చోటుచేసుకుంది. వెనువెంటనే గ్రీమ్స్‌రోడ్డులో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించినా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నిందితులను పట్టుకునేందుకు పది ప్రత్యేక బృందాలను నియమించారు. ఆర్మ్‌స్ట్రాంగ్‌తో ఉన్న మరో ఇద్దరికి తీవ్ర >>2

### విద్యుత్ బిల్లులపై
# ఇక క్యూఆర్ కోడ్
### కరెంటు ఛార్జీల చెల్లింపునకు కొత్త విధానం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇక నుండి వినియోగదారులకు విద్యుత్ బిల్లుల చెల్లింపునకు సంబంధించి సరికొత్త విధానం క్యూఆర్ కోడ్ అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో జులై నెల నుండి ఈ విధానం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎస్పీడీసీఎల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థచే జారీ చేయబడే విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్ ముంద్రించనున్నారు. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కరెంటు బిల్లు మొత్తాన్ని చెల్లించే అవకాశం ఉంటుంది. ఈ క్యూఆర్ కోడ్ తో కలిగిన కరెంటు బిల్లులు జులై మొదటి వారం నుండి తీసే మీటర్ రీడింగ్ సమయం నుండి ఇవ్వనున్నారు. కాగా రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన కొత్త మార్గదర్శకాల ప్రకారం అమెజాన్, గూగుల్ పే, ఫోన్ పే తదితర థర్డ్ పార్టీ యాప్స్ నుండి నేరుగా బిల్లుల చెల్లింపు సదుపాయాన్ని తాజాగా నిలిపివేసింది. తీసుకుంది. కరెంట్ బిల్లులను థర్డ్ పార్టీ >>2



# ఆగస్టు 11న నీట్-పిజి పరీక్షలు
### జాతీయ పరీక్షల బోర్డు ప్రకటన

**న్యూఢిల్లీ,జులై 5:** కేంద్ర జాతీయ పరీక్షల బోర్డు నీట్ పిజి పరీక్షల తేదీలను ప్రకటించింది. వైద్యవిద్యపోస్టు గ్రాడ్యుయేట్‌కోర్సుల్లోప్రవేశాలకు వచ్చే ఆగస్టు 11వ తేదీ రెండు షిఫ్ట్‌ల్లో పరీక్షలు జరుగుతాయని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెల్లడించింది. వాస్తవానికి ఈ పరీక్షలనుఈనెల 22వ తేదీ నిర్వహించాల్సి ఉండగా నీట్‌పిజి పరీక్షను కొద్దిగంటలముందు వాయిదా వేసారు. అనేక అవకతవకలు లోపాలు అవినీతి లీకులు జరిగాయన్న వివాదంతో యుజి పరీక్షలు రద్దుకావడం ఈనేపథ్యంలోనే పిజి పరీక్షలను కూడా వాయిదావేసారు. నీట్ పిజి 2024 పరీక్షకు హాజరయ్యేందుకు కటాఫ్ తేదీలు కూడా ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీగా ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యకళాశాలల్లో పిజి కోర్సుల్లోచేరాలంటే ఆ తేదీలోపే ప్రవేశం ఉంటుందని తెలుస్తోంది. ఎన్‌బిఇ అధ్యక్షుడు డాక్టర్ అభిజాత్‌సేత్ మాట్లాడుతూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వ >>2

## ఘోర ప్రమాదం
### ఆటోను ఢీకొన్న కారు
### ముగ్గురు దుర్మరణం
### మహబూబాబాద్ జిల్లాలో ఘటన

**దంతాలపల్లి, జులై 5, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి మీద శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. దంతాలపల్లి మండలం చారి తండా శివారులో ఆటోను కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో రాకపోకలు స్థంబించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతుల్లో దంతాలపల్లి మండలం పిరిశెట్టిగూడెం గ్రామ వాసులు పగిండ్ల కుమారు, పగిండ్ల అంజలి, పగిండ్ల మంజుల భర్త, భార్య కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోడ్రైవర్ తొర్రూర్ మండలం, వెలికట్ట గ్రామానికి చెందిన అనే వ్యక్తి కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు.

# నవీన్, రవిపాల్ అరెస్టుకు సిద్ధం
### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
### ప్రభాకరరావు, శ్రవణ్‌ను భారత్‌కు రప్పించే యత్నం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బిఆర్ఎస్ ఎం ఎల్సిగా వున్న నవీన్ రావు, ఎస్ఐబికి అప్పట్లో టెక్నికల్ కన్సల్టెంట్‌గా పనిచేసిన రవిపాల్ పాత్రపై పోలీసులకు మరిన్ని ఆధారాలు లభించాయి. ఫోన్ ట్యాపింగ్‌కు కావలసిన విదేశీ ఉపకరణాల కొనుగోలుకు నవీన్ రావు నిధులు సమకూర్చగా వీటిద్వారా రవిపాల్ ఉపకరణాలను విదేశాల నుంచి కొన్నట్లు పోలీసులు తేల్చారు. ఈ గోల్‌మాల్‌లో మీడియా అధినేత శ్రవణ్ రావు కూడా వున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. శ్రవణ్‌రావు ఇప్పటికే అమెరికాకు ఉడాయించగా హైదరాబాద్‌లోనే వున్న బిఆర్ఎస్ ఎంఎల్సి నవీన్ రావు, ఎస్ఐబి నాటి కన్సల్టెంట్ రవిపాల్‌లను అరెస్టు చేయాలని ఈకేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నిర్ణయించినట్లు సమాచారం.

మరోవైపు ఈ కేసులో కీలకంగా వుండి అమెరికాకు పారిపోయిన ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావులను భారత్‌కు రప్పించేందుకు రెడ్ కార్నర్ నోటీసు జారీయత్నం ప్రయత్నాలను పోలీసులు వేగవంతం చేశారు. రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసులో ఇప్పటి వరకు సాధించిన పురోగతిని హైకోర్టుకు నివేదించడం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలతో పాటు ఎవరెవరి ఫోన్లను ట్యాపింగ్ చేశారు, ఎవరి ఆదేశాల మేరకు చేశారనే దానిపై పోలీసులు హైకోర్టుకు నివేదించడం విదితమే. పోలీసులు హైకోర్టుకు సమర్పించిన వివరాలలో తొలిసారిగా బిఆర్ఎస్ ఎంఎల్సి నవీన్ రావు పేరును ప్రస్తావించారు.

మాజీ మంత్రి కెటిఆర్ పేరును కూడా ప్రస్తావించారు. అయితే ఇందులో నవీన్‌రావు పేరును పోలీసులుపలుమార్లు ఉటంకించారు. నవీన్‌రావుతో పాటు ఎస్ఐబి నాటి కన్సల్టెంట్ రవిపాల్‌లు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో వుంది. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ ఉదంతం వెలుగుచూసిన మొదట్లోనే బిఆర్ఎస్ ఎంఎల్సి నవీన్ రావు, రవిపాల్‌ల పేర్లు ప్రచారంలో వచ్చింది. ఫోన్ ట్యాపింగ్‌కు కావలసిన ఉపకరణాలను ఎస్ఐబికి అనధికారికంగా సమకూర్చింది రవిపాల్ అని, ఇతనికి మీడియా అధినేత శ్రవణ్ రావుతో పాటు నవీన్ రావులు సహకరించారని అప్పట్లో వార్తలు వచ్చాయి.

దీనిపై అప్పట్లోనే రవిపాల్ వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసినప్పటికీ అరెస్టు చేయలేదు. అయితే ఫోన్ ట్యాపింగ్‌లో తన పేరు వస్తుండడాన్ని నవీన్‌రావు ఖండించారు. ఈ కేసులో తాను అమాయకుడినని ఆయన చెబుతూ వచ్చారు. ఈ కేసులో అప్పట్లో రవిపాల్ పాత్రపై పోలీసులకు నమ్మదగ్గ ఆధారాలు లభించక పోవడంవల్లే అరెస్టు చేయలేదని ప్రచారం జరిగింది.

# బావిలో విషవాయువు లీక్
### ఐదుగురు మృతి, ఛత్తీస్‌ఘడ్‌లోని జాంబ్‌గిరిలో ఘటన



గ్యాస్ లీకయిన బావి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని చంపా జిల్లా జాంబ్‌గిరి (కికిర్ధా)లో బావితో విషవాయువు లీకేజీ కారణంగా ఐదుగురు మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రామచంద్ర జైశ్వాల్ బావిలో చెక్క ముక్క పడడంతో దానికి తీసేందుకు బావిలోకి దిగాడు. బావిలోకి దిగిన అతను బయటకు రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. జైశ్వాల్ రక్షించే క్రమంలో రమేష్ పాటిల్, రాజేంద్ర పాటిల్ ఒకరి తరువాత మరొకరు బావిలోకి దిగారు. వారు కూడా బయటకు రాకపోవడంతో కుటుంబసభ్యుల్లో, గ్రామస్తుల్లో ఆందోళన మొదలైంది. బావిలో ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కావడంలేదు ..మరింత ఆందోళన మొదలైంది. ధైర్యం >>2



శుక్రవారం లండన్‌లోని ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్‌తో కరచాలనం చేస్తున్న లేబర్ పార్టీ అధినేత స్టార్మర్

# బ్రిటన్‌లో 'లేబర్'కు జై

>> స్థానాల్లో గెలిచారు. గతం కంటే 14 స్థానాల్లో అదనంగా ఇతరుల సంఖ్యపెరిగింది. లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ బ్రిటన్ రాజును కలిసి ఎన్నికల వివరాలను అందించనున్నారు. ఆ తర్వాతనే 10 డౌనింగ్ స్ట్రీట్‌నుంచి స్టార్మర్ దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అంతకుముందే ప్రస్తుత ప్రధాని రిషిసునక్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రధానిగా రాజీనామాచేసి లేబర్‌పార్టీ అధినేతను అభినందించారు. అలాగే తాను ఇకపై కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా కూడా వైదొలుగుతానని, అయితే తక్షణమే కాదని స్పష్టంచేసారు. మీ కోపం నేను తెలుసుకున్నానని ఆయన ప్రజలనుద్దేశించి ప్రత్యేక వ్యాఖ్యలుచేసారు. 14 ఏళ్లపాటు సాగిన కన్సర్వేటివ్‌ప్రభుత్వంపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోయినట్లు ఈ ఎన్నికలు రుజువుచేసాయి. సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ వెల్లువలాంటి విజయం సాధించింది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ లాంటి కీలక నాయకులు కూడా ఓటమి చవిచూసారు. లిబరల్ డెమొక్రాట్లకు కొంతమేలు జరిగితే మరోచిన్న పార్టీ ఎస్ఎన్‌పి కొన్ని డజన్ల స్థానాలు నష్టపోయింది. ఎన్నికల్లో ఫలితాలు వెలువడినవెంటనే కీర్‌స్టార్మర్ తన సతీమణితో కలిసి బ్రిటన్‌రాజు కింగ్‌ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు చర్చలు జరిపారు. బకింగ్‌హామ్ ప్యాలెస్‌నుంచి ప్రకటన రాగానే కీర్‌స్టార్మర్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈసందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ వెల్లువలాంటి విజయం గత చరిత్రలో ఎన్నడూలేనివిధంగా లేబర్‌పార్టీని వరించిందని, ఈ విజయంతోపాటు తనపై అతిపెద్ద బాధ్యతలనుకూడా ఉంచిందని స్టార్మర్ తమ పార్టీ మద్దతుదారులనుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. కాగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి నిష్క్రమించిన తర్వాత ఏర్పడిన పరిణామాలు బ్రిటన్ ఆర్థికవృద్ధిని కట్టడిచేసాయనే చెప్పాలి. కన్సర్వేటివ్స్ పాలనలోనే బ్రిటన్ యూరోపియన్ యూనియన్‌నుంచి విడిపోవాలని ధృఢసంకల్పంతో వచ్చింది, డేవిడ్‌కామెరాన్ రిఫరెండమ్ నిర్వహించడంతో బ్రెగ్జిట్‌కే ఎక్కువశాతం ఆమోదం తెలిపారు. కామెరాన్ తర్వాత సీనియర్ కన్సర్వేటివ్‌లు థెరాస్సమే పాలనలోకి వచ్చినా ఆమె కూడా స్వల్పకాలంలోనే వైదొలగాల్సి వచ్చింది. ఆతర్వాత బోరిస్ జాన్సన్ ప్రధానిగా పాలనపగ్గాలు చేపట్టి బ్రెగ్జిట్ అమలుచేస్తామని హామీలిచ్చారు. మొత్తంగాచూస్తే ఇపుడు లేబర్‌పార్టీ శకం ప్రారంభం అయింది. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతోబ్రిటన్‌లో ఇక మరోపార్టీ తన పాలనపగ్గాలుచేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

**ఎవరీ కీర్‌స్టార్మర్....?**

యునైటెడ్ కింగ్‌డమ్(యుకె) ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన లేబర్ పార్టీకి అధ్యక్షుడుగా కీర్ స్టార్మర్ కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన మానవహక్కుల న్యాయవాదిగాను, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేసారు. 50 ఏళ్లబ్రిటన్ చరిత్రలో 61 ఏళ్ల వృద్ధప్రధాని ఇపుడు పాలనపగ్గాలుచేపడుతున్నారు. పార్లమెంటుకు కూడా కీర్‌స్టార్మర్ కేవలం తొమ్మిదేళ్లక్రితమే ఎన్నికయ్యారు. సతీమణితోపాటు ఇద్దరు సంతానంతో ఉన్న కీర్‌స్టార్మర్ ఇతర రాజకీయనాయకులకు భిన్నంగా తనకంటూ ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేసారు. లండన్‌కు సమీపంలోని చిన్న పట్టణంలో ఆర్థికసమస్యలతో సతమతం అవుతున్న నలుగురు సోదరుల కుటుంబంలో ఒకరిగా పెరిగాడు. 1963లో జన్మించిన స్టార్మర్ ఒక టూల్ మేకర్; నర్సు దంపతులకు జన్మించాడు. లేబర్‌పార్టీ మొట్టమొదటినేత కీర్ హార్టీ పేరుతో ఆయనకు ఆపేరు కీర్‌స్టార్మర్‌గా నామకరణంచేసారు. స్టార్మర్‌సతీమణి నేషనల్ హెల్త్ సర్వీస్‌లో ఆక్యుపేషనల్ హెల్త్‌విభాగంలోపనిచేసారు. ఇంగ్లండ్‌వేల్స్‌కు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌ప్రాసిక్యూషన్స్‌గా నియమితులయ్యారు.

# రేవంత్, చంద్రబాబు కీలక భేటీ

>> 1853 మంది విద్యుత్ ఉద్యోగుల వేతనాల వ్యత్యాసం,సర్దుబాటు అంశంతో పాటు పౌర సరఫరాల శాఖకు చెందిన ఫుడ్ క్యాష్ క్రెడిట్,వడ్డీ అంశం కూడా ప్రస్తావనకు రానుంది.

**తెలుగు రాష్ట్రాల సిఎంల చర్చలకు నివేదికను సిద్ధం చేసిన ఎపి అధికార యంత్రాంగం**

రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలకు ఎపి ప్రభుత్వం యంత్రాంగం సిద్ధమైంది. విభజన సమస్యలపై ఎపి ప్రభుత్వం వాదనకు సంబంధించి నోట్ సిద్ధం చేయాలని ఎపి సిఎం చంద్రబాబు ఆదేశాలుజారీచేశారు. గత కమిటీలోఉన్న కుటుంబ రావు, ప్రేమ్‌చంద్రారెడ్డి, బాలసుబ్రహ్మ ణ్యంతో అధికారులు మాట్లాడారు. కుటుంబరావు నివేదిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. చీఫ్ సెక్రటరీతో పాటు,సిఎంఒ అధికారులను కూడా హైదరాబాద్ రావాల్సిందిగా సిఎం చంద్రబాబు ఆదేశించారు. షెడ్యూల్ 9,10 సంస్థల విభజనతో పాటు విద్యుత్ బకాయిలు ఇతర సమస్యలపై కూడా చర్చలు జరపనున్నారు. గతంలో జరిగిన చర్చల్లో ప్రతిష్ఠం భన ఎక్కడ ఏర్పడింది. ఇప్పుడు పరిష్కరించాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను సిఎం ఆదేశిం చారు. విద్యుత్ బకాయిలపై కోర్టుల్లో పిటీషన్లు, ఆస్తుల పంపిణీపై కోర్టుల్లో ఉన్న పిటీషన్ల వివరా లనుకూడా సేకరించాలని సిఎంచంద్రబాబు ఆదేశించారు.

**సిఎం రేవంత్‌తో భేటీపై స్పందించిన చంద్రబాబు... ఏమన్నారంటే?**

గత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల విభజన అంశాలపై చర్చించేందుకు తెలంగాణ సిఎం రేవంత్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భేటీ కాబోతున్న విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా ఈ భేటీ జరగనుంది. ఈ క్రమంలో సిఎం రేవంత్‌రెడ్డితో భేటీపై చంద్రబాబు స్పందించారు. శుక్రవారం ఢిల్లీలో చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడటమే నా విధానమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన వేళ కూడా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రెండింటికీ సమన్యాయం చేయలని చెప్పానని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాల మధ్య కొన్ని ఏండ్లుగా పరిష్కారం కాకుండా ఉన్న రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో ఈ భేటీలో చర్చిస్తానని క్లారిటీ ఇచ్చారు. కాగా, రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో... విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లోని సంస్థల పంపకాలు,విద్యుత్ బకాయిలు,ఐదు గ్రామాల విలీనం,కృష్ణా నదీ జలాల పంపకాలపై ప్రధాన చర్చ జరగనున్నట్లు సమాచారం.

# జాబ్ క్యాలెండర్ ఇస్తాం

>> చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్‌లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్‌కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని,అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. గ్రూప్1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయోమెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించలేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్నదానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్లే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. గ్రూప్2, గ్రూప్3 పోస్టుల పెంపుమీదకూడా చర్చ జరిగింది. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచటం కూడా నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్లే అవుతుందని అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్1కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందని,గ్రూప్2,గ్రూప్3 నోటిఫి కేషన్లకు అలాంటి వెసులుబాటు లేదనిచెప్పారు. గ్రూప్2, డిఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. జూలై 17 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డిఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే 7,8 తేదీల్లో గ్రూప్2 ఉండటంతో ప్రిపరేషన్‌ను ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరీక్షలతేదీల విషయంలో టిజిపిఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సిఎం వారికి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం

## జోరు వానలోనూ ర్యాలీలో కార్యకర్తల ఉత్సాహం



శుక్రవారం హైదరాబాద్‌లో ర్యాలీగా వస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై5:** టిడిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బేగంపేట ఎయిర్‌పోర్టులో పార్టీ శ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం తర్వాత చంద్రబాబును తొలిసారిగా భాగ్యనగరానికి చేరుకున్నారు. తెలుగుదేశం శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన ముగించుకుని బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన చంద్రబాబును తొలుత గజమాలతో సత్కరించారు. అనంతరం బేగంపేట నుంచి జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం వరకు ర్యాలీ చేపట్టారు. సన్‌రూఫ్ కారు నుంచి చంద్రబాబు పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బేగంపేటలో జోరు వాన కురుస్తున్నా లెక్క చేయని కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఆయనను చూసేందుకు అభిమానులు వర్షంలోనే ఎదురు చూశారు. తన నివాసానికి ర్యాలీగా వెళ్లిన చంద్రబాబు టిడిపి జెండాను చేతబట్టి కార్యకర్తలను ఉత్సాపరిచారు. జూబ్లీహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు ర్యాలీ చేరుకోగానే భారీగా బాణాసంచా కాల్చి చంద్రబాబుకు స్వాగతం పలికారు. దారి పొడవునా తెలుగుదేశం కార్యకర్తలు,చంద్రబాబు అభిమానులు సైతం పెద్ద సంఖ్యలో వేచి ఉండి స్వాగతం పలికారు. శనివారం విభజన సమస్యల పరిష్కారంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చంద్రబాబుతో భేటీ కానున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరకున్న చంద్రబాబుకు డప్పులు,లంబాడీ నృత్యాలతో స్వాగతం పలికారు. నగరంలో పలుచోట్ల స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు రాక సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# విషవాయువు లీక్

>> చేసి మరో ఇద్దరు జితేంద్రపటేల్, టికేశ్వర చంద్రలు బావిలోకి దిగారు. కనీసం వారు కూడా బయటకు రాలేదు. అసలేం జరుగుతుంది అన్న ఆలోచన మొదలైంది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు బావిని పరిశీలించి విషవాయువు లీకేజీ కారణంగా మృతిచెంది ఉంటారని ప్రాథమిక నిర్ధారణకు వచ్చి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన బిలాస్‌పూర్ రేంజ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ సంజీవ్ శుక్లా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌ను పిలిపించి మృతదేహాలను వెలికి తీసారు. ఈ ఘటనపై బిలాస్‌పూర్ రేంజ్‌ఐజీ సంజీవ్ శుక్లా ఘటనలపై మాట్లాడుతూ.. బావిలో విషవాయువు వెలువడ డంతో వారు చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని, బావిలో విషవాయువు ఎలా వచ్చింది అన్న కోణంలో సంబంధిత శాఖ ద్వారా విచారణ చేపట్టామని ఆయన మీడియాకు తెలిపారు.

# సుదర్శన్ రెడ్డి

>> పోస్టులో నియామకం చేయనుంది. చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిపిఎల్ఎ)గా ఆయ నకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. అదనపు సిఇఒలుగా చేసి రిలీవ్ అయిన ఐఎఎస్ అధికారులు లోకేశ్‌కుమార్‌ను పంచాయతీరాజ్ కార్యదర్శిగా, సర్ఫరాజ్ అహ్మద్‌ను హెచ్ఎండిఏ కమిషనర్‌గా ప్రభుత్వం ఇటీవలే కీలక బాధ్యతల్లో నియమించింది.

# ఇక క్యూఆర్ కోడ్

>> యాప్‌ల ద్వారా చెల్లింపులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబడ వని స్పష్టం చేసింది. అయినప్పటికీ కరెంటు బిల్లులపై దీనిన ప్రభావం ఎక్కడా చూప లేదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ వెల్లడించింది. శుక్రవారం ఉదయం 10 గంటల వరకూ తమ సంస్థ పరిధిలో 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించినట్లు పేర్కొంది.

# అధ్యక్షుడి హత్య

>> గాయాలయ్యాయి. వీరిని సమీపంలోని ఆసుపత్రిలోచేర్పించి చికిత్సచేయిస్తున్నారు. రాత్రి ఏడు గంటలప్రాంతంలో సెంబియం ప్రాంతంలోని నిర్మాణంలోఉన్న ఒక భవనం పనులను పరిశీలిస్తున్నారు. అదే సమయంలో ఆరుగురుసభ్యులున్న గ్యాంగ్ రెండు బైక్‌లపైవచ్చి ఆయన్ను చుట్టుముట్టారు. కత్తులు, కొడవళ్లతో ఆయన్ను పొడిచి అక్కడినుంచి పరారయ్యారు. వెంటనే పార్టీ నాయకులు కార్యకర్తలు సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:05/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 097924
2nd Prize Rs.1000000/- 117825
3rd Prize Rs.7000/- 10401
4th Prize Rs.3500/-
06251 12698 17870 31826 53971
62861 66061 68317 75123 77423
5th Prize Rs.200/-
0024 0173 0566 1434 1838
2943 5688 5790 5856 8908
6th Prize Rs.100/-
0925 3030 4552 4955 5009
5064 5204 5825 7943 9413
7th Prize Rs.50/-
039 148 205 397 463
501 677 782 899 992
8st Prize Rs.100000/- 097924
9st Prize Rs. 50000/- 97924
10st Prize Rs. 30000/- 7924
11st Prize Rs. 1000/- 924
12st Prize Rs. 100/- 24
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 883597
2nd Prize Rs.1000000/- 528659
3rd Prize Rs.7000/- 80603
4th Prize Rs.3500/-
03866 06686 17556 21125 44585
48920 62774 74239 77468 81992
5th Prize Rs.200/-
0049 0416 0668 1342 5202
5224 5686 6187 6889 7079
6th Prize Rs.100/-
2104 2402 3234 3329 4275
4992 5664 6330 7481 8647
7th Prize Rs.50/-
002 100 299 341 419
590 616 750 829 926
8st Prize Rs.100000/- 883597
9st Prize Rs. 50000/- 83597
10st Prize Rs. 30000/- 3597
11st Prize Rs. 1000/- 597
12st Prize Rs. 100/- 97
13st Prize Rs. 10/- 7

DrawDate on:05/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KJ 518444
2nd Prize Rs.1000000/- 354454
3rd Prize Rs.7000/- 43632
4th Prize Rs.3500/-
16913 25191 30655 38757 41474
45756 87497 87538 91587 92763
5th Prize Rs.200/-
0916 1057 1317 1656 3271
3328 7144 8042 8931 9306
6th Prize Rs.100/-
0092 0586 1370 1922 4513
5732 6057 6699 7124 8550
7th Prize Rs.50/-
064 126 270 365 428
598 660 783 863 961
8st Prize Rs.100000/- 518444
9st Prize Rs. 50000/- 18444
10st Prize Rs. 30000/- 8444
11st Prize Rs. 1000/- 444
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TC 681486
2nd Prize Rs.1000000/- 433555
3rd Prize Rs.7000/- 57893
4th Prize Rs.3500/-
06068 09891 13984 17783 27829
34012 34707 49820 53094 76226
5th Prize Rs.200/-
0164 0436 2628 3153 4736
5314 6394 6543 6545 9846
6th Prize Rs.100/-
0036 2141 2376 3946 4119
7377 8095 8169 9399 9707
7th Prize Rs.50/-
040 102 238 383 465
514 621 732 811 967
8st Prize Rs.100000/- 681486
9st Prize Rs. 50000/- 81486
10st Prize Rs. 30000/- 1486
11st Prize Rs. 1000/- 486
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:05/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- DK 321150
2nd Prize Rs.1000000/- 936499
3rd Prize Rs.7000/- 52914
4th Prize Rs.3500/-
03523 04854 20208 27988 32563
48892 50221 71893 79152 83922
5th Prize Rs.200/-
1695 2945 3797 4183 5305
5488 6353 7877 8097 8599
6th Prize Rs.100/-
0428 0776 1416 1736 1920
5735 7266 7491 8671 8916
7th Prize Rs.50/-
052 118 224 371 457
549 696 731 898 934
8st Prize Rs.100000/- 321150
9st Prize Rs. 50000/- 21150
10st Prize Rs. 30000/- 1150
11st Prize Rs. 1000/- 150
12st Prize Rs. 100/- 50
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DE 361992
2nd Prize Rs.1000000/- 347732
3rd Prize Rs.7000/- 70916
4th Prize Rs.3500/-
08983 13736 26760 28891 43470
59402 63629 83113 96063 96925
5th Prize Rs.200/-
0147 0680 1139 3402 3805
4053 5154 6139 9053 9865
6th Prize Rs.100/-
0660 1160 1571 1623 3756
4581 4603 7246 8402 8883
7th Prize Rs.50/-
079 123 286 311 463
587 645 798 895 904
8st Prize Rs.100000/- 361992
9st Prize Rs. 50000/- 61992
10st Prize Rs. 30000/- 1992
11st Prize Rs. 1000/- 992
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:05/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 921758
2nd Prize Rs.7000/- 55165
3rd Prize Rs.3500/-
07882 11049 11409 26499 32169
37589 41368 42640 81238 96232
4th Prize Rs.200/-
0656 3488 3530 4195 5188
5615 6002 8272 8796 9684
5th Prize Rs.100/-
0120 1184 2756 2759 3675
6040 6792 7164 8460 8973
6th Prize Rs.50/-
058 111 295 342 492
517 650 763 861 995

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 252864
2nd Prize Rs.7000/- 27153
3rd Prize Rs.3500/-
15459 22016 27545 45105 46831
66148 70847 72954 82174 82423
4th Prize Rs.200/-
2856 3029 3708 5220 5757
6084 6450 6568 6807 8622
5th Prize Rs.100/-
0020 0792 1242 1857 1952
2121 3531 5712 7499 8333
6th Prize Rs.50/-
086 184 218 394 454
509 609 702 840 995

DrawDate on:05/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 178417
2nd Prize Rs.7000/- 59151
3rd Prize Rs.3500/-
04378 11748 15647 45252 65122
70541 73755 74810 89981 90969
4th Prize Rs.200/-
1841 1891 1935 2633 4264
4444 4766 7677 8472 8510
5th Prize Rs.100/-
0996 1383 2819 3650 3694
4820 5065 6292 6542 7422
6th Prize Rs.50/-
053 114 284 318 407
515 697 741 811 942

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 236315
2nd Prize Rs.7000/- 46542
3rd Prize Rs.3500/-
04712 08247 14771 16915 37496
41100 43270 60081 62231 65585
4th Prize Rs.200/-
1033 1692 3558 4285 5366
5920 6288 9026 9212 9514
5th Prize Rs.100/-
0142 0957 1013 1196 2680
3564 4641 8104 9345 9638
6th Prize Rs.50/-
007 154 250 397 444
548 643 748 865 953

DrawDate on:05/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 126908
2nd Prize Rs.7000/- 61210
3rd Prize Rs.3500/-
15278 26107 37325 37573 48381
59573 61594 72599 83226 94968
4th Prize Rs.200/-
1311 1486 1507 1902 2057
4555 5372 6333 6386 7538
5th Prize Rs.100/-
2696 4518 4549 4777 5940
7220 9037 9246 9922 9976
6th Prize Rs.50/-
013 171 259 379 418
548 660 703 820 928

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 836813
2nd Prize Rs.7000/- 82163
3rd Prize Rs.3500/-
14498 25658 36273 47820 58544
58983 69798 71275 82809 93413
4th Prize Rs.200/-
0560 1141 1385 2546 3674
4305 5643 5838 8995 9352
5th Prize Rs.100/-
0123 1911 2470 3434 5154
5673 5747 5927 7124 9725
6th Prize Rs.50/-
054 102 233 325 422
597 677 751 814 925

# 7 మండలాలు తిరిగి ఇవ్వాలి

## టిటిడిలో భాగం కావాలి

## 558 టిఎంసిల నీటిని కేటాయించాలి

## సిఎంల సమావేశంలో చర్చించే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై5:** శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం ఆరు అంశాలతో కూడిన డిమాండ్స్ జాబితాను సిద్ధం చేసుకుంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలువబడ్డ 7 మండలాలు తిరిగి తెలంగాణలో చేర్చాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1000 కి.మీ. మేర విస్తారమైన తీర ప్రాంతం ఉంది. తెలంగాణకు ఈ తీర ప్రాంతంలో భాగం కావాలి. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం తిరుపతి వెంకటేశ్వర స్వామి, తెలంగాణకు కూడా టిటిడిలో 42.58 శాతం భాగం కావాలి. కృష్ణా జలాల్లో 811 టిఎంసీల నీటి లభ్యత ఉంది. అంతర్జాతీయ నీటి పంపిణీ సూత్రం ప్రకారం క్యాచ్‌మెంట్ ఏరియా నిష్పత్తిలో నీటి పంపకాలు జరగాలి. అదేవిధంగా తెలంగాణకు 558 టిఎంసీ నీటిని కేటాయింపు చేయాలి.

తెలంగాణ విద్యుత్ సంస్థలకు,ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ.24,000 కోట్ల బకాయిలు సత్వరమే చెల్లించాలి. దానిలో భాగంగా ఆంధ్రాకు ఏమైనా చెల్లించాల్సి ఉంటే,వాటిని చెల్లించడం జరుగుతుంది. తెలంగాణకు ఓడ రేవులు లేవు. అందువల్ల విభజనలో భాగంగా ఆంధ్రాలోని కృష్ణపట్నం,మచిలీపట్నం,గంగవరం పోర్ట్స్ లో భాగం కావాలి.

ఈ ఏడు డిమాండ్లపై ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి చర్చించేందుకు సన్నద్ధమయ్యారు.

# ఆగస్టు 11న నీట్-పిజి పరీక్షలు

>> ర్యంలో ఈనిర్ణయం తీసుకున్నామని, పరీక్షా విధానాన్ని అన్ని కోణాలనుంచి మదింపుచేసిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గత ఏడేళ్లుగా నీట్ పిజి పరీక్షలను ఎన్‌బిఇ నిర్వహిస్తోంది. బోర్డు అనుసరిస్తున్న కఠిన విధానాలవల్ల ఎలాంటి లీకులు ఇంతవరకూ వెల్లడికాలేదు. పరీక్షల్లో ఇప్పటివరకూ వెల్లువెత్తిన లోపాలకారణంగా విద్యాశాఖ అధికారులు యాంటిసైబర్‌క్రైమ్ విభాగాన్ని కలిసి చర్చలు జరిపిన తర్వాత మాత్రమే కొత్త తేదీలను ప్రకటించినట్లు అభిజాత్‌సేత్ తెలిపారు. పరీక్షలకు రెండు గంటలముందు మాత్రమే ప్రశ్నాపత్రం తయారవుతుందని ఎన్బిఈ తెలిపింది. ఎంబిబిఎస్ డిగ్రీ ఉన్న విద్యార్థులు నీట్‌పిజి పరీక్షలు రాసేందుకు అర్హులు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యకళాశాల్లోని పిజి కోర్సులు ఈ ప్రవేశపరీక్ష ర్యాంకుల ఆధారంగా వారుచేరేందుకు వీలు కలుగుతుంది. నీట్‌యుజి పరీక్ష పేపర్‌లీక్‌పై దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలతో యుజిసి నెట్‌పరీక్షను కూడా రద్దుచేసారు. ముందురోజే 50 మంది నీట్‌యుజి విజయం సాధించిన 50 మంది గుజరాత్ విద్యార్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ కేంద్ర ప్రభుత్వం, జాతీయ పరీక్షల ఏజెన్సీ(ఎన్టీయే)లు పరీక్షను రద్దుచేయకుండా ఆదేశాలివ్వాలనికోరారు. నీట్‌పరీక్షలపై దాఖలయిన 26 పిటిషన్లను విచారణకు ముందే ఈ పిటిషన్ దాఖలు కావడం గమనార్హం. 67 మంది విద్యార్థులు ఖచ్చితంగా 720 మార్కులు అంటే నూటికి నూరుశాతం సాధించడం ఎన్టీయే చరిత్రలోనేఎప్పుడూ లేదని అభ్యర్థులు వాదిస్తున్నారు. హర్యానా కేంద్రంనుంచే ఆరుగురున్నారు. దీనితో మేఐదో తేదీ జరిగిన పరీక్షల్లో అవకతవకలు, లీకేజిలున్నాయని పెద్దగా విమర్శలు వచ్చాయి. అలాగే 67 మంది విద్యార్థులకిచ్చిన గ్రేస్‌మార్కులతో వారంతా టాప్ ర్యాంకుల్లోకి వచ్చారని ఇదెలాసాధ్యమని అభ్యర్థులుప్రశ్నిస్తున్నారు. సవరించిన పరీక్షల ఫలితాల్లో నీట్ టాప్ ర్యాంకులు 67 నుంచి 61కి దిగిరావడంకూడా పలు ఆలోచనలకు తావిస్తోంది.

# 5 ఎకరాలలోపు వారికే రైతు భరోసా?

>> 92శాతం చిన్న,సన్నకారు రైతులు 5 ఎకరాల లోపు ఉన్నారని మంత్రివర్గానికి అధికారుల నివేదిక అందజేసినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో రైతుబంధు,నిదుల విడుదలలో రూ.26వేల కోట్లు దుర్వినియోగానికి గురి అయినట్లు సబ్ కమిటీకి వ్యవసాయ శాఖ అధికారులకు నివేదిక అందజేశారు.

ఇప్పటికే రైతు నివేదికల ద్వారా తీసుకున్న రైతుల అభిప్రాయాన్ని సబ్ కమిటీ ముందు అధికారులు పెట్టారు. రాష్ట్రంలో సాగు భూమి లెక్కలను మంత్రివర్గానికి అధికారులు అందించనున్నారు. కౌలు రైతులకు రైతుభరోసా ఎలా ఇవ్వాలనే అంశంపై కూడా రైతు సంఘాలు,నిపుణులతో మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు చర్చించనున్నారు. ఈనెల 16వ తేదీన మరోసారి సమావేశమై విధివిధానాలు ఖరారు చేసి అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది.

## వారం - వర్జ్యం

తేది : 06-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి తె.4.26
పునర్వసు తె.4.47
వర్జ్యం సా.4.26-6.05
దు.ఉ.5.46-7.27
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 5:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి మంత్రి సీతక్క శుక్రవారం లీగల్ నోటీసులు జారీ చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారంటూ ఈ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా విడియో పెట్టారని ఆరోపించారు. తనపై చేసిన తప్పుడు ప్రచారానికిగాను లిఖితపూర్వకంగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం.. ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. గత నెల 24న బిఆర్‌ఎస్ అధికా రిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని ఆమె పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు తక్షణమే క్షమా పణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సిబిఐ కేసులో కవితకు రిమాండు పొడిగింపు

### లిక్కర్ స్కాం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత సిబిఐ కేసులో సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) జుడిషియల్ రిమాండును ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించింది. ఈడీ కేసులో కవితను ఇదే సిబిఐ కోర్టు వారం రోజుల క్రితం ఈ నెల 25వ తేదీ వరకు రిమాండును పొడిగించడం తెలిసిందే. సిబిఐ కేసుకు సంబంధించిన గడువు ముగియడంతో కవితను జైలు అధికారులు వర్చువల్ ద్వారా కోర్టులో హాజరు పరిచారు. దీనిపై విచారించిన సిబిఐ ప్రత్యేక కర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును మళ్లీ పొడిగించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఇడి అధికారులు అరెస్టు చేసి, అదే రోజు సాయంత్రం ఢిల్లీకి తరలించడం విదితమే. మరోవైపు సిబిఐ కేసులో ఆ విభాగం అధికారులు ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి ఆప్ నేతలకు అందిన వంద కోట్ల రూపాయల స్కాంలో కవిత పాత్ర వుందని సిబిఐ ఛార్జిషీట్‌ల పేర్కొంది.

## తీహార్‌జైల్లో కవితను కలిసిన కెటిఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ ఎస్ ఎంఎల్‌సి కవితను ఆ పార్టీ నాయకులు కెటిఆర్, హరీష్ రావులు శుక్రవారం కలిశారు. ములాఖత్ సమయంలో వీరిద్దరు కవితతో కలిశారు. కాగా కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టు కూడా కొట్టి వేయడంతో దీనిని సుప్రీం కోర్టులో సవాల్ చేయాలని ఆమె తరపు న్యాయవాది నిర్ణయించడం తెలిసిందే. కవిత తరపు న్యాయవాదిని కెటిఆర్, హరీష్ రావులు శుక్రవారం నాడు ఢిల్లీలో కలిశారు. కవిత బెయిల్‌కు సంబంధించిన బెయిల్ పిటిషన్లను సోమవారం నాడు సుప్రీం కోర్టులో దాఖలయ్యే వీలుందని సమాచారం. అప్పటి వరకు కెటిఆర్, హరీశ్‌రావులు ఢిల్లీలోనే వుండే అవకా శాలున్నాయి.

# మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన పాలక వర్గాలను నియమించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వీటిలో తెలంగాణ లోని వికారాబాద్ జిల్లా తాండూరు, బషీరాబాద్, జగిత్యాల జిల్లా ధర్మపురి, వనపర్తి టౌన్‌లలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయని, వీటికి నూతన చైర్మన్లు, ఇతర పాలకవర్గ సభ్యులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 197 మార్కెట్ యార్డులకు గాను ఇప్పటికే 11 యార్డులకు కొత్తగా కమిటీలను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన వాటికి కూడా త్వరలోనే చైర్మన్లతో పాటు నూతన పాలకవర్గాలను నియమించనున్నట్లు ఆయన వివరించారు. అలాగే మార్కెట్ యార్డుల్లో తమ పంటలను అమ్ముకునేందుకు వచ్చే రైతులకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కొత్త పాలకవర్గాలకు మంత్రి సూచించారు.

**కొత్త అధికారులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చిన మంత్రి**

నూతనంగా ఎన్నికైన ఉద్యాన శాఖ అధికారులకు మంత్రి తుమ్మల నియామక పత్రాలను అందచేశారు. హైదరాబాద్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం కొత్తగా నియమించబడిన ఉద్యాన శాఖలోని అధికారుల అప్పాయింట్మెంట్ లెటర్లు ఇచ్చి, వారికి దిశా నిర్దశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో అధికారుల కృషి వల్ల ఉద్యాన పంటలు, వాటి ప్రాముఖ్యత పెరిగిందన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన అధికారులు కష్టించి పని చేసి రైతుల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కాగా నూతనంగా ఎన్నికైన ఉద్యాన అధికారులకు గత నెల 13వ తేదీ నుండి ఈ నెల 5వ తేదీ వరకూ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ శిక్షణ పూర్తి అయిన తదుపరి మంత్రి కార్యాలయంలో నియామక పాత్రలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యాన శా డైరక్టరన షేక్ యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడిపై భారం పడకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల సవరణ

### ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

### పారదర్శకంగా ఉద్యోగుల బదలీలు

### స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖపై మంత్రి పొంగులేటి సమీక్ష



**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. త్వరలో చేపట్టనున్న ఉద్యోగుల బదలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భమూల ధరలు గణనీయంగా పెరిగినందున వాటికను గుణంగా సవరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో విలువలకు భారీగా వ్యత్యాసం ఉన్న నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా భూముల విలువలను పెంచాలని స్పష్టం చేశారు.

ఏయే ప్రాంతాలలో ఎక్కువ వ్యత్యాసం ఉంది, అక్కడ హేతుబద్ధంగా ఎంత పెంచడానికి అవకాశం ఉంది వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ ధర కంటే భూములకు ఎక్కువ విలువ ఉన్నదనీ, ఆ ప్రాంతాలలో తగ్గించాలన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి కసరత్తు చేయకుండానే భూముల ధరలను పెంచారనీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి పునరావృతం కారాదన్నారు. అలాగే, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా భవనాలను అన్ని ఆధునిక వసతులతో నిర్మించాలన్నారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని అందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలన్నారు. చట్టంలో ఉన్న లొసుగులకు ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలనీ, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారు గంటల తరబడి ఎదురుచూసే పరిస్థితి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్లకు టైమ్ స్లాట్ అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవాలనీ, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ప్రత్యామ్నాయం చూడాలని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అన్నారు.

## డ్రగ్స్ అరికట్టేందుకు సహకరిస్తాం

### తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు దిల్ రాజు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** మహ్మమ్మారి డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌ను అరికట్టేందుకు తమ వంతు బాధ్యతగా తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తామని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దిల్ రాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయమై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువనున్నట్లు చెప్పారు. కాగా ఇటీవల పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సినిమాలు విడుదలయ్యే సందర్భంగా అందులో నటించిన నటీ నటులతో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ నియంత్రనపై అవగాహన కల్పించేలా ఒకటి లేదా రెండు నిముసాల నిడివి కలిగిన వీడియోలను ప్రదర్శించాలని సూచించారు. అలా చేసిన వారికి మాత్రమే ప్రభుత్వం తరపు నుండి రావాల్సిన రాయితీలు, ప్రయోజనాలను కల్పిస్తాని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో దీనిపై ఫిల్మ్ ఛాంబర్ స్పందించింది.

## 17, 21 తేదీల్లో మద్యం షాపులు బంద్


**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** తెలంగానలో జులై నెలలో రెండు రోజులు మద్యం షాపులు మూతపడనున్నాయి. ఈనెల 17న ముస్లింల పవిత్ర పర్వదినమైన మొహర్రం, 21న ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులతో పాటు బార్లు బంద్ కానున్నాయి. దీంతో ఈనెలలో రెండు రోజుల పాటు డ్రై డేగా పరిగణించనున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌తో బిజెపి ఎంపి అరవింద్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, జులై 5:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని శుక్రవారంనాడు ఆయన నివాసంలో నిజామాబాద్ బిజెపి ఎంపీ అరవింద్ కలిశారు. ఈనెల 7న దివంగత నేత డి.శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు సిఎం రేవంత్‌ను ఆయన ఆహ్వానించారు.

## విద్యాశతకం విద్యార్థులకు ఎంతో ఉపయోగం

### ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి




హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జిడిఆర్ పాఠశాల యాజమాన్యం

**గజ్వేల్, జులై 5, ప్రభాతవార్త:** చదువుల గురించి హాస్య బ్రహ్మ శంకర్‌నారాయణ రచించిన విద్యా శతకాన్ని విద్యార్థులు అందరూ చదివి చదువుపై ఆసక్తి పెంచుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ పాఠశాలలో హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ రచించిన విద్యా శతకం పుస్తకాన్ని ఆవిష్కరణ మరియు రాయారావు విశ్వేశ్వరరావు స్వర కల్పన చేసిన కైలాసగిరి వాస పాట సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, విద్యా శతకం పుస్తకం ఆవిష్కరణ, కైలాసగిరి పాట సిడి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు వల్లపురెడ్డి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే ధ్యేయంగా ఏర్పాటుచేసిన తమ పాఠశాలలో ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందన్నారు. వల్లపురెడ్డి నర్సింహారెడ్డి సతీమణి విజయలక్ష్మి శతక కర్త హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణను, గీత స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్ రావును అభినందించారు. అనంతరం శతక కవి శంకర్‌నారాయణను, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని, స్వరకర్త రాయారావు విశ్వేశ్వర్‌రావును, ఇతర అతిథులను ఘనంగా సన్మానించారు.

## ఒఆర్‌ఆర్ వద్ద కాల్పుల కలకలం.. ఇద్దరు పార్థిగ్యాంగ్ సభ్యుల అరెస్టు

### దాడికి యత్నిస్తారన్న అనుమానంతోనే గాలిలోకి కాల్పులు జరిపిన సిసిఎస్ పోలీసులు



పోలీసు వాహనంలో పార్థిగ్యాంగ్ సభ్యుడు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జులై 5, ప్రభాతవార్త:** నగర శివారు పెద్దఅంబర్‌పేట సమీపంలో ఔటర్ రింగురోడ్డువద్ద శుక్రవారం ఉదయం పోలీసుల జరిపిన కాల్పులు కలకలం రేపాయి. పార్థిగ్యాంగ్ సభ్యులను పట్టుకునే క్రమంలో వారు పోలీసులపై దాడికి యత్నిస్నారన్న అనుమానంతో పోలీసులు రెండు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపినట్లు సమాచారం. సంఘటనకు సంబంధించిన వివరాలు... శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో కొయ్యలగూడెం నుంచి నగరానికి వస్తున్న ప్యాసింజర్ ఆటోను కొత్తగూడం వద్ద ఇద్దరు వ్యక్తులు ఆపి ఎల్.బినగర్ వెళ్లాలంటూ ఎక్కారు. ఆటో పెద్దఅంబర్‌పేట ఔటర్‌రింగురోడ్డు సమీపంలోని సంపూర్ణహోటల్ వద్దకు రాగానే ప్రయాణికురాలు దిగేందుకు డ్రైవర్ ఆటోను ఆపాడు. పార్థి గ్యాంగ్ సభ్యులు ఆటోలో వస్తున్నట్లు సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు ఆటోను చుట్టుముట్టారు. ఆటోలోని పార్థిగ్యాంగ్‌ను అదుపులోకి తీసుకునే యత్నం చేశారు.

ఈ క్రమంలో వారు దాడికి దిగవచ్చున్న అనుమానంతో రెండురౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపిన పోలీసులు కదిలితే కాల్చివేస్తామని హెచ్చరించి ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. వరుస దొంగతనాల నేపథ్యంలో పార్థిగ్యాంగ్‌ను పట్టుకునేందుకు నల్లగొండ సీసీఎస్ పోలీసులు నిఘాను పెంచి హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల సహకారంతో పెద్ద అంబర్‌పేట ఔటర్‌రింగురోడ్డు వద్ద పార్థిగ్యాంగ్ సభ్యులను ఇరువురిని పట్టుకున్నారు. అనంతరం వారిని నల్గొండకు తరలించారు. పోలీసులు జాతీయ రహదారిపై అకస్మాత్తుగా ఆటోను చుట్టుముట్టడం గాలిలోకి కాల్పులు జరపడం అనంతరం సినీపక్కీలో ఇద్దరు దొంగలను వాహనాల్లో తరలించడంతో స్థానికులకు అక్కడ ఏంజరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులను సంప్రదించగా... నల్గొండ సీసీఎస్ పోలీసులు పూర్తివివరాలను వెల్లడిస్తారని తమవద్ద ఎలాంటి సమాచారం లేదని చెప్పడం గమనార్హం.

## సింగరేణి కార్మికులకు ప్రధాని మోడీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలి

### బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలి

### వామపక్ష నాయకుల డిమాండ్

### జిల్లా కలెక్టరేట్ ముట్టడి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సింగరేణిని ప్రైవేటీకరణ చేయబోమని ప్రధాని మోడీ గని కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వామపక్ష పార్టీలు సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి, గుర్తించిన నూతన బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉందని, దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ, ఎఐటియుసి, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలో ఉన్న బొగ్గు గనులను కోల్ ఇండియా, సింగరేణికి ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేట్ వారికి ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించిందని వారు ఆరోపించారు. తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన విధంగా నామినేషన్ పద్ధతిలో సింగరేణికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చిన సందర్భంగా సింగరేణిని ప్రైవేట్ పరం చేయమని, కొత్త గనులను సింగరేణికి కేటాయిస్తామని చెప్పి ఈ రోజు మాట తప్పడం జరిగిందని అన్నారు. గుజరాత్ రాష్ర ంలో ఉన్న కొత్త గనులను మినరల్ డెవలప్‌మెంట్ అథారిటీ అయిన గుజరాత్‌ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించి, తెలంగాణలో మాత్రం బొగ్గు గనులను వేలం వేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే వేలం ప్రక్రియను వాయిదా వేయాలని, తెలంగాణ ప్రాంత బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వేలాన్ని రద్దు చేయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా జులై 8 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలుంటాయని తెలిపారు. అదేవిధంగా జులై 17న హైదరాబాద్‌లో వేలం వేసే ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని, వేలం ప్రక్రియను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు, ఐఎఫ్‌టియు నాయకులు కె.విశ్వనాథం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ దుర్గయ్య, ఎఐటియుసి కడారి సునీల్, వైవి రావు, ఎల్.ప్రకాష్, గౌతం గోవర్ధన్, గోషిక మోహన్, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోచం, జిగురు రవి, ఎంఆర్‌సి రెడ్డి, కె.కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి తదితరులున్నారు.

## భూమిని ఢీకొట్టనున్న గ్రహశకలాలు

### ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 5:** గ్రహశకలాలు భూమిని ఢీకొట్టే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని ఇస్రోచీఫ్ ఎస్ సోమ్‌నాథ్ అన్నారు. అదే జరిగితే మానవాళితోపాటు భూమిమీద ఉన్న అధికశాతం జీవ రాశి అంతమై పోతుందని హెచ్చరించారు. ప్రపంచ గ్రహశకల దినోత్సవం పురస్కరిం చుకుని ఇస్రో ఒకవర్కుషాపు నిర్వ హించింది. ఈ కార్యక్రమంలో ఇస్రోచీఫ్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మనజీవితకాలం 70నుంచి 80యేళ్లు మాత్రమేనని మనం ఇలాంటి విపత్తులను చూడకపోవచ్చని దీనితో గ్రహశకలాలు భూమిని ఢీకొట్టే ప్రమాదాన్ని తక్కువగా అంచనావేస్తామని కానీ చరిత్రలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయని తరచూ భూమిని గ్రహశకలాలు ఢీకొడుతుంటాయని గురుగ్రహాన్ని ఓ గ్రహశకలం ఢీకొట్టడంతాను చూసి నట్లు సోమ్‌నాథ్ చెప్పారు.

అలాంటిదే భూమ్మీద జరిగితే అందరం అంతరించిపోతామని ఇవన్నీ కచ్చితంగా జరుగుతాయని కాబట్టి మనం సిద్ధంగా ఉండాలన్నారు. పుడమితల్లిని ఇలాంటి విపత్తునుంచి రక్షిం చాలని భూమివైపు దూసుకొచ్చే గ్రహ శకలాలను దారిమళ్లించే మార్గం ఉందని, భూమికి సమీపంగా ఉన్న గ్రహశకలాలను ముందుగా గుర్తించి ప్రమాదం నివారించవచ్చని అయితే ఒక్కోసారి ఇలాచేయడం సాధ్య పడకపోవచ్చని ఇందుకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భారీ వ్యోమనౌకలతో ఢీకొట్టించి గ్రహ శకలాలను భూమ్మీద పడకుండా దారిమళ్లించాలని ఇందుకోసం ప్రపంచ దేశాలు ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుందని అన్నారు.

## తెలంగాణ శాసనమండలి మనుగడకు ముప్పు!

### తెలంగాణలో 153, ఎపిలో 225 అసెంబ్లీ సీట్లను పెంచాలి

### కేంద్రంలో చంద్రబాబు కీలకం, ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీలో చర్చించండి

### బిఆర్‌ఎస్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 5:** తెలంగాణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని బిఆర్ఎస్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు.

మండలి పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం శాసన మండలిలో కనీసం 40 సీట్లు ఉండాలని, అంతకంటే తక్కువ ఉండకూడదని పేర్కొన్నారు. శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత టర్మ్‌లో చేసిన రాజ్యాంగ సవరణతో మండలి ఉనికి ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందని, దీంతో తెలంగాణ అసెంబ్లీలో సంఖ్య 119కి తగ్గిందన్నారు.

గత అసెంబ్లీ టర్మ్ ముగిసే వరకు ఆంగ్లో ఇండియన్ పదవీకాలం ఉందని, దీంతో గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పురాలేదన్నారు. కేంద్రం చేసిన రాజ్యాంగ సవరణ కొత్త అసెంబ్లీ అమల్లోకి వచ్చిందని... ఇప్పుడు అంగ్లో ఇండియన్ సభ్యుడు అసెంబ్లీలో లేరన్నారు. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 119మాత్రమేనని పేర్కొన్నారు. దీంతో రాజ్యాంగ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీసం 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లంఘించినట్లుగా అవుతుందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టుకు వెళితే వెంటనే మండలి రద్దయ్యే అవకాశ ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలన్నారు. విభజన చట్టం 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో 153కు,ఏపీలో 225కు అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉందన్నారు.

గతంలో అసెంబ్లీ సీట్లను పునర్విభజన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదన్నారు. కానీ,జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ సీట్లను పెంచారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి చంద్రాబుతో మాట్లాడి విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే విధంగా చూసి తెలంగాణ మండలి కొనసాగే విధంగా చూడాలని కోరారు.ప్రస్తుతం ఏపీ సిఎం చంద్రబాబునాయుడు కేంద్రంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీలో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపునకు కృషి చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. శాసనమండలి అవసరమని,పార్లమెంట్‌లో బిల్లు వచ్చిననాడు తాను సుదీర్ఘంగా ప్రసంగించానని గుర్తు చేశారు. శాసనమండలిని కొనసాగించ డానికి ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రికి సూచించారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ,
శ్రీ మైసమ్మ దేవత దేవస్థానము
నాయినోనిపల్లి గ్రామము, పెద్దకొత్తపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

No.02/SMDD/2024 — సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన — తేది: 05.07.2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా శ్రీ మైసమ్మ దేవత దేవస్థానము, నాయినోనిపల్లి గ్రామము, పెద్దకొత్తపల్లి మండలము, నాగర్ కర్నూల్ జిల్లా నందు 2024-2025 సంవత్సరమునకు గాను ఈ క్రింద చూపబడిన హక్కుల గురించి సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము తేది: 16.07.2024, మంగళవారము రోజున ఉ.10.00 గం.ల నుండి శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, మహబూబ్‌నగర్ కార్యాలయము నందు సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలములు నిర్వహించబడును. ఆసక్తిగల వారు దేవస్థానము ద్వారా నిర్ణయించబడిన షరతులకు లోబడి సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలముల యందు పాల్గొనవచ్చును. క్ర.సం., వేలము పద్దుల వివరములు, కాలపరిమితి, డిపాజిట్ డి.డి.: 1) తైబజార్ వసూలు చేసుకొను హక్కు, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, 2) వాహన పూజ సామాగ్రి & పూలు అమ్ముకొను హక్కు, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, 3) తలనీలాలు ప్రోగుచేసుకొనే హక్కు, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, 4) లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్మకము, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, 5) వాహనములపై పార్కింగ్ వసూలు చేసుకొను హక్కు, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, 6) కొబ్బరి కాయలు అమ్ముకొను హక్కు, తేది: 01.08.2024 నుండి 31.07.2025, 5,00,000/-, తేది: 08.07.2024 ఉ.10.00 గం.ల నుండి తేది: 15.07.2024 సా.4.00 గం.వరకు టెండరు షెడ్యూళ్లు దేవస్థాన కార్యాలయములో రూ.500/- చెల్లింపుతో పొందవచ్చును. ఇతర పూర్తి వివరములకు దేవస్థాన కార్యాలయములో లేదా సెల్: 9948466565 నందు సంప్రదించగలరు.

ఫౌండర్ ట్రస్టీ/చైర్మన్ & ధర్మకర్తల మండలి — సం/- కార్యనిర్వహణాధికారి

DIPR.No.1525-PP/CL/Advt/1/2024-25, తేది: 05.07.2024

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://www.scclmines.com

NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)

E142O0088 - Loading, Transportation and delivering of Bottom Ash from STPP Bottom Ash ponds and Transportation and Delivering of Bottom Ash from STPP Hydro bins to Vakilpalli and GDK 7LEP mines Stowing Bunkers for a period of 2 years. - 08.07.2024 - 15:00 Hrs.

E022O0115 - Procurement of Feeder Breaker Chains for IR, Elecon and BEC make 500TPH Feeder Breakers on RC for a period of 2 years - 20.07.2024 - 17:00 Hrs.

E142O0089 - Loading, Transportation and delivering of POB from RG-1 POB Plant to GDK No.1&3 Incline and GDK No.2&2A Inclines for a period of 2 years - 22.07.2024 - 15:00 Hrs.

E082O0113 - Procurement of Coal and Stone Drill Bits on RC basis for a period of 2 years - 22.07.2024 - 17:00 Hrs.

E142O0087 - Loading, Transportation and Delivering of Bottom Ash from KTPP Chelpur Bottom Ash ponds to KTK-1, KTK-5 and KTK-6 Mines, Bhupalpalli Area for a period of three years - 23.07.2024 - 15:00 Hrs.

E072O0077 - Procurement of 27.00R49 ETRTO-TL E4 Radial Tyres with 0 Ring for use on 100T Dumpers - 23.07.2024 - 17:00 Hrs.

E152O0116 - Procurement of Haulage Steel Wire Ropes of 22MM & 26MM for various areas of SCCL - 23.07.2024 - 17:00 Hrs.

E142O0109 - Transportation and Delivering of Bottom Ash from STPP to Kasipet-1 Incline Mine, Mandamarri area for a period of two years -24.07.2024 - 15:00 Hrs. GM (MP)

NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.

CW/KGM/e-24/2024-25, Dt.02.07.2024 - M and R works for Section No.7K i.e., all residential quarters including MC-type quarters etc., at Burma Camp area, Kothagudem Corporate for the year 2024-25 Bhadradri Kothagudem District, Telangana State. Rs.38,68,315/- - 18.07.2024 - 04.00 P.M.

CRP/CVL/MNG/TN-34/2024-25, dt.02.07.2024- Straightening of existing road, construction of 2 No's of Box culverts, laying of CC road patches over existing damaged BT road, providing CC drain along the existing BT road and other drainage improvement works at culverts near M/s VPRMIPL camp at OC-11 section of PKOC, Manuguru Area, Bhadradri kothagudem District, TG. Rs. 1,48,01,200/- - 18.07.2024 - 04.30 P.M.

CRP/CVL/BPA/TN-33/2024-25, Dt.29.06.2024 - Providing RCC lining for bed and side slopes of existing nallah on rise side of Khairagura OCP in Bellampalli Area, Tiryani Mandal, Kumrambheem-Asifabad Dist., Telangana State. Rs. 69,62,683/- - 15.07.2024 - 04.30 P.M. GM (Civil)

PR/2024-25/ADVT/MP/CVL/20

DIPR.No. 1531-PP/CL/Advt/1/2024-25. Dt: 05.07.2024

వార్త

అవినీతికి పాల్పడే వారికి చివరకు మిగిలేది ఆవేదన, అవమానాలే.

-సి. సిమ్మన్

# 'కల్తీ' కాపలాదారులపై చర్యలేవి?

మానవుడికే కాదు పశుపక్ష్యాదులకు ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలక పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున నకిలీ, నాసిరకం మందులు గురువారం పట్టుబడ్డాయి. ఏకంగా నకిలీ ఔషధాలు తయారు చేసే కర్మాగారాన్నే సైబరాబాద్‌పోలీసులు డ్రగ్‌కంట్రోల్ విభాగం అధికారులు మూకుమ్మడిగా దాడులు చేసి ఈ నకిలీ ఔషధాలను తయారుకు ఉపయోగిస్తున్న ముడిసరుకులతో పాటు యంత్రాలను కూడా స్వాధీనం చేసుకొని నిందితులును అదుపులోకి తీసుకున్నారు. దాదాపు యాభై లక్షల రూపాయల విలువ కలిగిన ఈ నకిలీ మందులు మార్కెట్లోకి పోయి ఉంటే ఎన్నివేల మంది ఆరోగ్యాలను హరించి ఉంటాయో. అంతేకాదు ఎంతకాలం నుంచి ఈ కర్మాగారం నడుస్తున్నదో, ఎన్ని కోట్ల రూపాయల నకిలీ మందులు మార్కెట్లోకి వెళ్లాయో చెప్పలేని పరిస్థితి. సరఫరా అవుతున్న నకిలీ నాసిరకం మందుల్లో పదిశాతం కూడా పట్టుబడడం లేదనేది అందరికీ తెలిసిందే. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరించినా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తుంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్ష లాది మంది అధికారులు ఉన్నారు. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అనేక హోటళ్లలో కల్తీ ఇష్టానుసారంగా చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006 తీసుకువచ్చినా అమలు విషయంలో పట్టించుకునేవారు లేరు. అది ఎన్నో ప్రమాదాలను ఉద్దేశిస్తున్నది. భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఎఫ్ఎస్ఎస్ఎ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఎ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. అలాగే ఎన్నో చట్టాలను పట్టించుకోవడం లేదు. 1947 వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం, 1992పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం అమలుకు నోచుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడా అక్కడా అనికాదు దేశవ్యాప్తంగా ఈ కల్తీ విజృంభించిపోతున్నది. ఈకల్తీ ద్వారా రకరకాల రుగ్మతలకు గురవుతున్నారు. ముఖ్యంగా గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు విస్తరిస్తున్నాయి. కల్తీకాటుకు యేటా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు డెబ్భైలక్షల మంది వరకు రకరకాల వ్యాధుల బారినపడుతుంటే అందులో ఐదు లక్షల మందిపైగా మరణిస్తున్నట్లు చెప్తున్నారు. అన్నింటికంటే బాధాకరంగా ఇలా మరణించిన వారిలో ముప్పైశాతానికి మించి ఐదేళ్లలోపల ఉన్నబాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయినట్లు చెప్తున్నారు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యం పిండి, యూరియా, గ్లూకోస్, హైడ్రో జిన్ పెరాక్సైడ్, కాస్టిక్‌సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్ పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీపాలను తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం కూడా ఉందంటున్నారు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపిపదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్తచట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణ శుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. దీంట్లో మామూళ్ల కోసమో అలక్ష్యంతోనో లేక ఇతర కారణాలతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై పటిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సోక్రటీస్

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అజ్ఞానం, అహంకారం, అలసత్వంతో విషాదం

**ఉత్తరప్రదేశ్** హత్రాస్‌జిల్లాలో ఒక స్థానిక మత గురువు బోలే బాబా నిర్వహించిన ఒక సభలో తొక్కిసలాట జరిగి 121మంది మృతి చెందారని, 300మంది గాయపడ్డారని వచ్చిన వార్త తీవ్రంగా కలిచివేసింది. ఇది నివారింపదగ్గ పెనువిషాదం. ఏ కార్యక్రమంలోనైనా అదుపుతప్పిన రద్దీ ఏర్పడితే ఆస్థాయిలో ప్రమాదం కూడా పొంచి ఉంటుంది. అలాంటి ప్రమాదాల్ని జరగకుండా నివారించడానికి పలు మార్గదర్శకాలున్నాయి. వాటినిపాటించాల్సిన నిర్వాహకుల్లో ఏంకాదులే అన్న అహంకారం, పాటించేటట్లు చూడాల్సిన అధికారుల్లోఅలసత్వం ఏదిఎటొచ్చినా నష్టపోయేది మేమేకదా అనితెలియాల్సిన ప్రజల్లోఅజ్ఞానం ఇవన్నీకలిసి అమాయకప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. ఈఘోరాని కిప్రభుత్వమే బాధ్యతవహించాలి. నిర్వాహకుల్నిశిక్షించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చిరుతల బాధ తొలగించాలి

**ఇటీవలకాలంలో** తిరుమల కొండ మెట్ల దారిలో చిరుతల సంచారం ఎక్కువైంది. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు తిరుపతికి వచ్చిమెట్ల దారిగుండా తిరుమలకు చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. ప్రశాంతంగా దైవదర్శనం చేసుకోవాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఈ మధ్య కాలంలో కాలినడక మార్గంలో చిరుతలసంచారం ఎక్కువైంది. అటవీ శాఖ అధికారులు బంధించి జూపార్క్‌కు తరలించినా అడపాదడపా మరల వస్తూనే ఉన్నాయి. భక్తులకు రక్షణ ఏది? కొండపై చిరుతల సంఖ్యను తగ్గించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఫీజులు తగ్గించాలి

**నేడు** పోటీప్రపంచంలో కార్పొరేట్ విద్యాకీలకంగా మారింది. పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలని తల్లిదండ్రులు అప్పులు చేసి చదివిస్తున్నారు. దాని చనువుగా తీసుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజీలు లక్షలలో ఫీజులువసూలు చేస్తున్నారు. దీంతో చిరువ్యాపారులు, దినసరి కూలీలు ప్రైవేట్ ఉద్యోగులువంటి వారు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని దృష్టిలోపెట్టుకుని ప్రైవేట్ స్కూల్ కాలేజ్‌లలో ఫీజులను నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ప్రత్యామ్నాయం చూపాలి

**ప్రతియేటా** ప్రపంచవ్యాప్తంగా 80 లక్షలమంది పొగాకు బారినపడి మరణిస్తున్నారు. ప్రపంచంలో కేన్సర్‌ద్వారా మరణిస్తున్న వారిలో 25 శాతం మందికి పొగాకు కారణం అవుతోంది అని ఇటీవలే ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. విస్తృతమైన సోషల్ మీడియా, స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫారమ్ ప్రచారాల ద్వారా యువకులు పొగాకుఉత్పత్తుల ఆకర్షణకుఎక్కువగా గురవుతున్నారు. ఇది వారి ఆరోగ్యానికి ముప్పుగా పరిణమించింది. చాలా దేశాలలో 13-15 ఏళ్ల వయస్సుగల పిల్లలు పొగాకు, నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని ఆయా దేశాలు సర్వేలు చెపుతున్నాయి. పొగాకుపరిశ్రమ కూడా యువతే లక్ష్యంగా రకరకాల ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెస్తోంది. పరిస్థితి తీవ్రతను గమనించిన భారత్‌సహా అనేక దేశాలు బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడాన్ని నిషేధించాయి. ధూమపాన వ్యసనం, ఇతరత్రా పొగాకు ఉత్పత్తుల వినియోగం ఉచ్చునుంచి బాధితుల్ని బయటపడేయడం ఎంత ముఖ్యమో పొగాకు రైతుల్ని ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లించడం అంతే కీలకం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### డ్రెయిన్లు బాగు చేయించాలి!

**ఈ నెలలో** వానలు సమృద్ధిగా పడతాయని వాతావరణ శాఖ ఇప్పటికే సమాచారం ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నగరాలు, పట్టణాలు, పల్లెల్లో వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రెయిన్లు బాగు చేయించాలి. రాష్ట్రమంతా డ్రెయిన్లు వ్యర్థపదార్థాలతో నిండిపోయిన దుర్భర పరిస్థితి నెలకొంది. అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా ప్రజాజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు. పాలనలో కొంత మార్పు కనపడుతున్నా పారిశుధ్య చర్యలు మరింత వేగవంతం కావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిష్కారం చూపాలి

**ఆంధ్రప్రదేశ్‌లోని** ఎమ్మెల్యేలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం తమ ఇళ్లవద్ద, ఆఫీసుల వద్ద ప్రతీ గురువారం ఒక కౌంటర్‌పెట్టి ప్రజా సమస్యలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్ చేసి అర్జీలు ఇచ్చిన వారికి అకనాలెడ్జ్‌మెంటు ఇచ్చి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కృషి జరపాలి. నెలకోమారు అధికారులతో సమీక్షలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే పాలకులపై నమ్మకం ఏర్పడుతుంది. ఈ

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర e-mail: editpage@vaartha.com

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు

**ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, యేళ్ల తరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం.**

దామెర్ల సాయిబాబ

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెప్తున్నారు. అదృశ్యమైన వారిలో అధికసంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షల అరవై వేల మందివరకు మహిళలు అదృశ్యమయ్యారని గతయేడాది జులైలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవ సభ్యుడి ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాలప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్లలో రెండు లక్షల ఇరవైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యం కాగా, తెలంగాణలో ముప్పైనాలుగువేల నాలుగు వందల మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండు వందల డెబ్భైఎనిమిది మంది మహిళలు, ఏడువేల తొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు పదహారు శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ రాజేంద్రనాథ్ రెడ్డి వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయక పోవడంవల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా నలభైశాతం మంది మాత్రం తిరిగిరావడం లేదని అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. అదృశ్యమైన వారిలో కొందరు చిన్నారులు అక్రమరవాణా ముఠా చేతికి చిక్కుతుండగా, మరికొందరు వ్యభిచారకూపాల్లో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల మధ్యకాలంలో ముప్పైఒక్కవేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ హోంమంత్రి బాలాబచ్చన్ అడిగిన ప్రశ్నకు రాష్ట్ర శాసనసభలో వివరాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్‌లో సగటున రోజుకు ఇరవై ఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అదృశ్యమైన కేసులను ఛేదించడంలో పోలీసులు అంత శ్రద్ధ చూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థంచేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఎన్నోఉన్నాయి. అలాగే మొన్న కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరిచుట్టు తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో న్యాయ స్థానాలైనా లేక అధికారంలో ఉన్న పెద్దలైనా

## ఒక్క మాట

పట్టించుకుంటే తప్ప ఫలితంఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలో, ఇంటి పెద్దో మిస్సయితే ఆ కుటుంబమంతాఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తూ గుండెలను పిండివేస్తూనే ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎన్నోవేల కుటుంబాలు కళ్లల్లోఒత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో, లేక ఇతర కారణాలతో మరణిస్తే బాధఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నంకావడం, ఇతరపనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచి పోతారు. ఆ వ్యక్తి లేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీమృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు పిండప్రదానం వంటివి చేస్తుంటారు. ఇంకొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులు తదితరులు అయితే వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టివారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, యేళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు? తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభవర్ణనాతీతం. కొన్ని కుటుంబాలు గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతుంటాయి. కనిపించిన ప్రతి స్వామీకి బాబాకు మొక్కుతుంటారు. అంజనం వేసి జాడ చెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. దీనికి ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాని కేసులు కూడా ఎన్నో ఉన్నాయి. కొన్ని కారణాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ముఖ్యంగా యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబగౌరవప్రతిష్టలకు ఎక్కడభంగం కలుగుతుందోననే భయం వారిని పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తపడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పోయిన యువతి తిరిగివచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో ఇబ్బందులు ఉంటాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలాఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదు అయిన కేసులను కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికున్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాల తోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి వివిపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడంలేదు. అయితే ఎవరైనా వివిపినో లేక వారి కుటుంబ సభ్యులో మిస్ అయినప్పుడుమాత్రం పట్టించుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు జి వెంకటస్వామి మనువడు వికాస్‌అదృశ్యమైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత ఆకేసును సిబిఐకి అప్పగించారు. అయినా ఇప్పటికీ ఆ బాలుని ఆచూకీ కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటినుండివెళ్లి అదృశ్యమయ్యాడు. ఆయనకుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని అప్పటి హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల చుట్టూతిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకుముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయాడు. ఇలా ఎందరో అదృశ్యమయ్యారు. ఇప్పటికీ అదృశ్యాలు నిత్యం జరుగుతూనేఉన్నాయి. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికి ఉన్నాడో లేదో చెప్పలేరు. ముత్తైదువుగా ఉండాలో లేదో తెలియని అయోమయం. ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండు రోజులుకాదు యేళ్ల తరబడి వేలాది కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికిసంబంధించి వారసత్వపు హక్కుల ధృవీకరణ పత్రం పింఛన్ లాంటివి అంత సులభంగా రావు. చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధ చూపాలి. అవసరమైతే చట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ●

# మత్తుకు బానిసలవుతున్న యువత!


మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావుల సమీపాల్లో, చెరువుగట్టుల వద్ద అడ్డాలుగా మార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తుపదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకుని ఉద్యోగం చేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ, యువకులు లక్ష్యంగా వల వేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటు చేసి, బానిసలుగా మార్చి, మిగితా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లెలవైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కనపడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్ స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్ని మిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బిటెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామశివారులో ఉన్న గుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒక చోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటుపడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాలు వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమై తర్వాత అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధానకారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగపడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాపులు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని, యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పనిచేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్నవారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చేప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లు ఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూమత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. ●

# అధికార పక్షానికి ఇక దీటైన విపక్షం

డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ తొలి సమావేశం తొలి రోజు నుండే అధికార ప్రతిపక్షాల మధ్య వివాదాలతో ప్రారంభమైంది. ప్రొటెమ్ స్పీకర్ ఎంపికలో ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలు పాటించలేదని విపక్షాలు ఆరోపించడం, డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయిస్తామనే హామీ ప్రభుత్వం నుండి రాకపోవడంతో 50సంవత్సరాల తర్వాత స్పీకర్ పదవి ఏకగ్రీవం కాకుండా ఎన్నిక జరిగిందనే విషయాన్ని గమనించాలి. గత రెండు లోక్‌సభలకు భిన్నంగా ఈ లోక్‌సభ కనిపిస్తుంది. ఈ లోక్‌సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా పెరగడమే కాదు దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షపార్టీ హోదా పొందటం, ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ ఎంపిక కావడంతో సభలో అధికార పక్షాన్ని విపక్షం కూడా దీటుగా ఎదుర్కోబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. భాగస్వామ్య పక్షాల బలం ప్రభుత్వాన్ని నడపాల్సి రావడం, సభలో బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి రావడం మోడీ ప్రభుత్వానికి సంకటస్థితి అనే చెప్పాలి. లోక్‌సభ సాక్షిగా భవిష్యత్తులో పాత ప్రధానికి కొత్త విపక్ష నేతకు మధ్య జరగబోయే రాజకీయ పరిణామాలు ఎంత వేడి పుట్టించబోతున్నాయో ఈ లోక్‌సభ ప్రారంభ సమావేశాలలో స్పష్టంగా కనిపించిందనే చెప్పాలి. లోక్‌సభ సమావేశాలలో ప్రతిపక్ష నేతగా ఎంపికైన రాహుల్ గాంధీ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారనే చెప్పాలి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారనే చెప్పాలి. ఇప్పటికే ఐదు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన రాహుల్ గాంధీ మొదటిసారి ప్రతిపక్ష నేతగా సభలో దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను లేవనెత్తిన తీరు, ప్రభుత్వంపై చేసిన పదునైన విమర్శలతో రాహుల్ గాంధీ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చారనే అభిప్రాయంవ్యక్తం అవుతుంది. అగ్నివీర్ స్కీం వలన సైన్యంలో చేరే యువతకి నష్టం జరుగుతుందని, రైతు రుణమాఫీ చేయాలని, రైతు ఉద్యమాల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు, మణిపూర్ అల్లర్లు, ధరల పెరుగుదల వలన సామాన్యులు పడుతున్న ఇబ్బందులు, ప్రశ్నాపత్రాల లీక్, నీట్ అంశం, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం నోట్ల రద్దు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడి లాంటి అంశాలపై రాహుల్ మాట్లాడిన తీరు ఆలోచింపచేసే విధంగానే ఉంది. మణిపూర్ దేశంలో అంతర్భాగమని, మణిపూర్ అల్లర్లు దేశ ప్రతిష్టను దెబ్బతీశాయని అగ్నివీర్ పథకం సైన్యం రూపొందించింది కాదుఅని, ప్రధానమంత్రి ఆలోచన నుండి పుట్టినదని, వెట్టిచాకిరి చేయించుకొని అవసరం తీరాక వదిలించుకునే పథకమని రాహుల్ గాంధీ సభలో చేసిన విమర్శలు పరీక్షపత్రాల లీక్‌తో విద్యార్థులు పరీక్షల పట్ల నమ్మకాన్ని కోల్పోయారని, నీట్ లాంటి పరీక్ష ధనవంతుల పిల్లల కోసం తీసుకువచ్చారని, రైతులను ఉగ్రవాదులుగా ముద్రవేసిన తీరుని సభలో ప్రభుత్వ వైఖరిని రాహుల్ గాంధీ ఎండగట్టారనే చెప్పాలి.



రాహుల్‌గాంధీతోపాటు సభలో మహువా మొయిత్రా, కళ్యాణ్ బెనర్జీ గౌరవ్ గోగోయ్ తమ విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారనే చెప్పాలి. దేశ ప్రజల తరపున పోరాడటానికి దేశం ఎదుర్కొంటున్న సమస్యలను సభలో లేవనెత్తడానికి తన్ను తాను నిరూపించుకోవడానికి భవిష్యత్తు నేతగా ఎదగడానికి ప్రతిపక్షనేత పదవి రాహుల్ గాంధీకి ఒక సాధనంగా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదు. రాహుల్ గాంధీ కూడా ఒక సాధారణ లోక్‌సభ సభ్యునిగా కాకుండా ఒక బాధ్యతాయుతమైన ప్రతిక్షనేతగా కొన్ని భావోద్వేగ సెంటిమెంటుతో ముడిపడి ఉన్న సున్నితమైన విషయాలపై మాట్లాడే సందర్భంలో ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా, వివాదాలకు తావు ఇవ్వకుండా మాట్లాడాలి. ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన మోడీ లాంటి వాళ్లని ఎదుర్కోవాలంటే రాహుల్ గాంధీ మరింత విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. రాజకీయాలకు తావులేకుండా ప్రజల సమస్యలు అవసరాల ప్రాతిపదికగా మొక్కవోని దీక్షతో ధైర్యంతో పోరాడాలి. లోక్‌సభలో తన ప్రభుత్వంపై ప్రతిపక్షం చేసిన ఆరోపణలకి సమాధానం చెప్పే సమయంలో మోడీలో మునుపటి గాంభీర్యత స్పష్టత కనబడలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభలో విపక్ష నాయకుడు లేవనెత్తిన సమస్యలకి, ఆరోపణలకి ప్రధాని సూటిగా సమాధానం చెప్పలేకనే రాహుల్ గాంధీని హిందూ ద్రోహిగా, వ్యతిరేకిగా చిత్రీకరించడానికి చేసిన ప్రయత్నాలు, ఎత్తుగడులు పెద్దగా సఫలీకృతం కాలేదు. హిందువులది హింసాత్మక వైఖరని రాహుల్‌గాంధీ అన్నారని, రాహుల్ గాంధీ హిందూ వ్యతిరేకిగా అపరిపక్వత కల చిన్న పిల్లవాడి మనస్తత్వం కలిగిననేతగా ముద్రవేయాలని ప్రధాని మాట్లాడిన తీరు కానీ సభ మొత్తంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌నే టార్గెట్ చేసిన తీరుతో రాహుల్ గాంధీ ఇమేజ్‌ని ప్రధాని మరింత పెంచారనే చెప్పాలి. గత దశాబ్దకాలంపాటు ఎదురులేకుండా ప్రభుత్వాన్ని నడిపిన మోడీ భవిష్యత్తులో ఇంటా బయటా అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నారు. గతంలోలాగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ప్రభుత్వానికి కనిపించడం లేదు. మిత్రపక్షాలను సంతృప్తిపరుస్తూ బలమైన ప్రతిపక్షాలను సభలోనూ క్షేత్రస్థాయిలోనూ ఎదుర్కోవటం దేశ సమస్యలను పరిష్కరించడం మోడీకి అంత తేలికైన విషయం కాదు. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల తరువాత జాతీయ రాజకీయ సమీకరణాలలో మార్పువచ్చే అవకాశం లేకపోలేదు. జమిలీ ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి లాంటి అంశాలు దేశవ్యాప్తంగా కులగణన, రిజర్వేషన్లు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ లాంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చు. భాగస్వామ్య పక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పాత ప్రధాని బలమైన ప్రతిపక్షానికి నేతృత్వం వహిస్తున్న కొత్త ప్రతిపక్ష నేతని ఎలా ఎదుర్కో బోతున్నారనేది రాజకీయ ఆసక్తికరమైన అంశం. పాలక ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలు కాపాడగలిగితే ప్రజాస్వామ్యం మరింత పరిఢవిల్లుతుంది. రాజకీయాలు రాజకీయ ఆరోపణలు ఎలాఉన్నా దేశవిశాల ప్రయోజనాలనుకాపాడటంలో పాలకప్రతిపక్షాలు ముందుండాలి. ●

# కాశ్మీర్‌పై వివాదాస్పద వైఖరితో కీర్ స్టార్మర్

## భారత్ వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రత్యేక వ్యూహం




**లండన్,జులై 5:** బ్రిటన్‌లో ఘనవిజయం సాధించిన లేబర్‌పార్టీ అధినేతగా కీర్‌స్టార్మర్ ప్రధాని గా బాధ్యతలుచేపట్టనున్నారు. లేబర్‌పార్టీ విజయం తో ఇపుడు భారత్‌తో బ్రిటన్ సంబంధాలపై చర్చ లు జోరుగా నడుస్తున్నాయి. గడచిన కన్సర్వే టివ్ పాలనలో భారత్‌తో బ్రిటన్ సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగాయి. అయితే లేబర్ పార్టీఅధికారం కాశ్మీర్‌పై పార్టీ అధినేత కీర్‌స్టార్మర్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చకు తావిస్తున్నాయి. కాశ్మీర్ భారత్ పాకిస్తాన్‌మధ్య ద్వైపాక్షిక అం శమని లేబర్‌పార్టీ భావించింది. ఆనాడు 2019లో జెరెమీ కోర్బిన్ ఆధ్వర్యంలో ఒక అత్యవసర తీర్మానం కూడా చేస్తూ కాశ్మీర్‌లోకి అంతర్జాతీయ పరిశీలకులను పంపించాలని, అక్కడి ప్రజల మనోగతాన్ని తీసుకోవాలని భా వించింది. ఇందుకు సంబంధించి కోర్బిన్ భారత్ పాకిస్తాన్ హైకమిషనర్లను కూడా కలిసి అటు వివాదంతోపాటు జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో శాంతి సామరస్యవాతావరణం పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలని భావించారు. అయితే ఆనాడు చేసిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే ఈ తీర్మానం చేసారని విమర్శించింది. అయితే ఆ భావననుంచి భారత్‌ను బయటికి తెచ్చేందుకుగాను స్టార్మర్ తన ఎన్నికల ప్రచా రంలో కాశ్మీర్ భారత్ అంతర్గత వ్యవహారమని భారత్ పాకిస్తాన్‌లే పరిష్కరించుకుంటాయని చెపుతూ వచ్చారు. అంతేకాకుండా హిందూ ఓట ర్లను ఆకర్షించేందుకు స్వామినారాయణ్ దేవా లయ సందర్శన, దీపావళి, హోలీ వంటి పండు గల్లో పాలుపంచుకోవడం ద్వారా వారి దృష్టిని ఆకర్షించారు. ఇపుడు భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, దౌత్యబంధంతోపాటు భద్రత, రక్షణ, విద్య, టెక్నాలజీ, వాతావరణ మార్పుల్లో పర స్పర సహకారం వంటివి పెంపొందించుకునే దిశగా ఇపుడు కీర్ స్టార్మర్ అడుగులు వేయాలి. ఇప్పటికే ప్రధాని మోడి కీర్‌స్టార్మర్ అనూహ్య విజయంపై స్పందిస్తూ లేబర్ పార్టీ అధినేతకు అభినందనలు తెలిపారు.

# భోలే బాబాకు 100 కోట్ల ఆస్తులు, 24 ఆశ్రమాలు,లగ్జరీ కార్లు..

**లక్నో (హత్రాస్), జులై 5 :** భోలే బాబా నిర్వహించిన సత్సంగ్‌కు హాజరై అనంతరం తొక్కిసలాటలో మరణించిన ఘటనలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటకు కేంద్ర బిందువుగా మారిన భోలేబాబా ఆచూకీ ఇప్పటి వరకూ లభించలేదు. 121 మంది మృతికి కార ణమైన ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ దుర్ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హామీ ఇచ్చారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సూరజ్‌పాల్ అలియాస్ నారాయణ్ సాకార్ హరి అలియాస్ భోలే బాబా దొరికితే ప్రశ్నిస్తామని అలీగఢ్ ఐజీ శాలభ్ మాథుర్ తెలిపారు. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చ లేదని వెల్లడించారు. ఈ క్రమంలో భోలే బాబా కు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలు గులోకి వస్తున్నాయి. ఆయన ఆస్తులు, విలాస వంతమైన ఓ జాతీయ మీడియా ఛానెల్ విస్తుపోయే నిజాలు వెల్లడించింది. ఆయన ఆశ్రమంలోని విశ్వసనీయ వర్గాల ద్వారా సమా చారం సేకరించినట్లు వెల్లడించింది. భోలే బాబాకు దేశవ్యాప్తంగా 24 ఆశ్రమాలు ఉన్నా యిని సమాచారం. వీటిలో అత్యధికంగా యూపీ లోనే ఉన్నాయి. ఆయన ఆస్తుల విలువ దాదాపు రూ. 100 కోట్లవరకు ఉంటుందని ఆశ్రమంలో విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. శ్రీ నారాయణ్ హరి సాకార్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నారు. ఆయనకు అత్యంత సన్నిహి తంగా ఉండేవాళ్లే వీటి నిర్వహణ కార్యకలాపాలు చూస్తుంటారు. నిత్యం తెలుపు రంగు దుస్తులు, టై, కళ్లద్దాల్లో కనిపించే ఆయన అనుచరులకు దర్శనమిచ్చే సమయంలో భారీ పరేడ్‌తో వస్తారు. దాదాపు 16 మంది వ్యక్తిగత కమాం డోలు ఆయన కారుకు ముందు 350 మంది సీసీ బైక్‌లపై ప్రయాణిస్తూ దారిని క్లియర్



చేస్తారు. వెనుక 15-30 కార్లతో ఆయన కాన్వాయ్ ఉంటుంది. దీంట్లో తెల్లటి టయోటా ఫార్చునర్ కారులో ఆయన ప్రయాణిస్తారు. కారు సీట్లతో సహా ఇంటీరియల్ సైతం పూర్తిగా తెలుపు రంగుతో ఉంటుందని ఆయన అను చరుల్లో కొంతమంది తెలిపారు. సూరజ్‌పాల్ మెయిన్‌పురిలోని ఆశ్రమంలో నివాసముంటారు. హరి నగర్‌గా పిలిచే ఈ ఆశ్రమం 13 ఎకరాల్లో విస్తరించి ఉంది. భోలే బాబా, ఆయన భార్య కోసం అందులో దాదాపు ఆరు విలాసవంతమైన గదులు ఉంటాయని సమాచారం. ఆశ్రమంలోకి ప్రవేశిస్తుండగానే దానికి విరాళిచ్చిన 200 మంది పేర్లు కనిపిస్తాయని తెలుస్తోంది. వాటిపై రూ. 10 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు ఇచ్చిన దాతల వివరాలు ఉంటాయని సమాచారం. ఇటావాలో మరో కొత్త ఆశ్రమం నిర్మాణంలో ఉంది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకు న్నారు. దీన్ని రాజకీయం చేయడం తన ఉద్దేశం కాదని.. బాధితులకు భరోసా ఇవ్వడం కోసమే వచ్చినట్లు తెలిపారు.అయితే, సత్సంగ్ నిర్వ హణలో అధికార యంత్రాంగంవైపు లోపాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు.



# ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా సంజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, జులై 5:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌ను ఆప్ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా ఆ పార్టీ నియమిం చింది. సంజయ్‌సింగ్ 2018లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయనను ఆప్ రెండో దఫా ఎంపిగా పంపింది. పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన వారు పార్టీ ఎంపిలకు నాయకత్వం వహించాల్సి ఉంటుంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో సంజయ్‌సింగ్ పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన ఎన్డీయే ప్రభుత్వం తమపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. తమను వంద ముక్కలు చేసినా కేంద్రం ముందు తలవంచబోమని పేర్కొన్నారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సంజయ్‌సింగ్ ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు ఏప్రిల్‌లో ఆయన కు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, మాజీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్‌జైన్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ జైల్లో ఉన్నందున పార్టీ కార్యకలాపాలను సంజయ్ సింగ్ పర్యవేక్షిస్తున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

**లక్నో (హత్రాస్),జులై 5 :** యూపీలో హాథ్రస్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన బాధితులను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట యావత్‌దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసు కున్నారు. ఈ ఉదయం ఢిల్లీ నుంచి మార్గంలో బయల్దేరిన రాహుల్ గాంధీ తొలుత అలీగఢ్ చేరుకున్నారు. అక్కడ బాధితుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం హాథ్రస్ చేరుకుని తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. ఆయన వెంటన యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్, పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ తదితరులున్నారు.



జులై 2న హాథ్రస్‌లోని ఫుల్‌రయిలో జరిగిన భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో ఈ పెనువిషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బాబా దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగి 121 మంది మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరు భోలే బాబా సత్సంగ్‌లో సేవకులుగా వ్యవహరించారు. తొక్కిసలాట జరిగిన సమయంలో వేదికలోపల వీరే జనాన్ని నియంత్రించే బాధ్యతలను చేపట్టారు. వారు విఫలం కావడంతో తోపులాట జరిగింది. కాగా ఘటన తర్వాత నుంచి భోలే బాబా పరారీలో ఉన్నాడు.

# నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు..

## 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, జులై 5:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహా రంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫి డవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని, ఈ చర్య నిజా యతీ కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకంగానే పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొంది. నీట్ అక్రమాలపై సిబిఐతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామన్న కేంద్రం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆధా రాల్లేవని తెలిపింది. అలాంటప్పుడు మొత్తం పరీ



క్షను, ఇప్పటికే ఫలితాలు విడుదలైన ఫలితాలను రద్దు చేయడం సహేతుకం కాదని అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్‌ను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని తెలిపింది. దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన నీట్ యుజి 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఒఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది. పలు కోచింగ్ సెంటర్లు, నీట్ అభ్యర్థులు, వారి తల్లి దండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమాధానం కోరుతూ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు నీట్ పరీక్ష రద్దు చేయవద్దని కోరుతూ 56మంది నీట్ ర్యాంకర్లు సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జులై 8 సిజెఐ ధర్మాసనం విచారణ జరపనుంది.

# 12వంతెనలు కూలిపోవడంపై బీహార్‌లో 16 మంది ఇంజినీర్ల సస్పెన్షన్



**పాట్నా,జులై 5:** రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో నిర్మాణపనుల్లో నాణ్యతను శంకించేపరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా అధికారులు చర్యలు షురూచేసారు. గ్రామీణ జలనవరుల శాఖకు సంబంధించి 16 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసారు. బీహార్ డెవలప్‌మెంట్ కార్యదర్శిచైతన్య ప్రసాద్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వంతెనల కూలిపోతున్న సంఘటనలు తీవ్రంగా పరిగణి స్తోందని వంతెనల నిర్మాణంలో లోపాలకు కాంట్రాక్టర్లదే బాధ్యత అని ఆయన అన్నారు. వారిని అందరినీ గుర్తించి ఈ నాణ్యతకు వారే బాధ్యులుగా నమోదు చేస్తామన్నారు. సారన్ జిల్లాలో ముందురోజే మరో బ్రిడ్జి కూలి పోయింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే సారన్‌జిల్లాలో మూడు వంతెనలు కూలిపోవ డంపై బీహార్‌ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సివాన్, సారన్, మధుబని, ఆరారియా, తూర్పు చంపారన్; కిషన్‌గంజ్ జిల్లాలో ఈ మొత్తం వంతెనలు కూలిపోయాయి. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సంఘటనలపై అధికారులతో సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో ఉన్న మొత్తం పాత వంతె నలను సర్వేచేసి తక్షణ మరమ్మతులు నిర్వహిం చాలని ఆదేశించారు. పక్షంరోజుల్లోనే పది వంతెనలు కూలిపోవడంతో ఇక వంతెనలపై నుంచి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సివస్తోందని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తంచేసారు. గతనెల 18వ తేదీనుంచి నేటివ రకూ మొత్తం 12 వంతెనలు కూలిపోయాయి. అటుప్రధాని నరేంద్రమోడీ, ఇటు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇద్దరూ కూడా మౌనంగానే ఉన్నారని సుపరిపాలన సందేశం ఏమయింది? అవినీతి రహిత ప్రభుత్వం ఇదేనా? అంటూ ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈ వంతెనలు కూలిపో తున్న సంఘటనలు చూస్తుంటే బీహార్‌లో అవి నీతి ఏస్థాయిలో కొనసాగుతున్నదో తెలిసిపోతు న్నదన్నారు. బీహార్ రోడ్ల నిర్మాణ శాఖ వంతెనల నిర్వహణ ప్రణాళికను రూపొందించింది. అంతే కాకుండా గ్రామీణ పనులశాఖ ఈ ప్రణాళికను ఖరారుచేస్తే ఇక వంతెనల మరమ్మతులు ప్రారంభిస్తామని చెపుతోంది. గ్రామీణ పనులశాఖ మంత్రి అశోక్‌చౌదరి తేజస్విపై ప్రతి విమర్శలు చేస్తూ 15 నెలలపాటు ఈ పోర్టుఫోలియో నిర్వ హించినసమయంలో ఏంచేసారని విమర్శిం చారు. ఆర్జేడి నేత తేజస్వి 15నెలలపాటు ఈ మంత్రిత్వశాఖ నిర్వహించినట్లు మరిచిపో కూడ దని,మహాఘటబంధన్ ప్రభుత్వంలో ఆయనే ఈశాఖకు మంత్రి అని అప్పుడు ఏంచేసారని, ఆర్జేడి ఆధ్వర్యంలోని బీహార్ ప్రభుత్వం ఈ నిర్మాణ లోపాలకు బాధ్యత వహించాలని చౌదరి తేజస్వి విమర్శలను తిప్పికొట్టారు.

# సరోగసీ తల్లులకు 180 రోజుల ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే: ఒడిశా హైకోర్టు

**భువనేశ్వర్,జులై 5:** కృత్రిమపద్ధతుల్లో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులు కూడా ప్రసూతి శెలవులకు అర్హులేనని ప్రసూతి శెలవులతోపాటు ఇతర అం దరు మహిళలకు ఇస్తున్న ప్రయోజనాలు వీరికి కూడా వర్తిస్తాయని ఒడిశా హైకోర్టు తీర్పు చెప్పింది. జస్టిస్ ఎస్‌కె పాణిగ్రాహి ఆధ్వర్యం లోని సింగిల్‌బెచ్ గతనెల 25వ తేదీ ఈతీర్పు చెప్పింది. సుప్రియా జెనా అనే ఒడిశా ఆర్థికసే వల అధికారి 2020లో ఈ పిటిషన్ దాఖలు చేసారు. కృత్రిమ గర్భంతో జెనా తల్లి అయ్యా రు. అయితే అమెకు 180 రోజులప్రసూతి శెల వును ప్రభుత్వం తిరస్కరించింది.దీనితో ఆమె ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఒడిశా హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రసవించిన బిడ్డ ఒక ఏడాది వయసు వచ్చేంతవరకూ ప్రసూతిశెలవు తోపాటే ఇతర మహిళలకు ఇచ్చే సదుపాయాలు కృత్రిమగర్భంతో పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు కూడా వర్తిస్తాయని చెప్పింది.సహజ గర్భధా రణతో మాతృమూర్తులయిన మహిళలతోపాటే వీరికి సైతం అవే సమాన సదుపాయాలు వర్తిం పచేయాలని ఆదేశించారు. అయితే దత్తత తీసు కున్న పసికందు ఏడాది వయసు వచ్చే వరకూ కూడా తల్లులకు 180 రోజుల ప్రసూ తిశెలవు సదుపాయం ఉంది. కృత్రిమగర్భ ధారణలోనే ఈ సదుపాయం లేకపోవడంతో జెనా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దత్తత తీసు కున్న తల్లులకు ప్రసూతి శెలవులు ఇవ్వగా లేనిది భర్త సెమనుతోనే కృత్రిమ పిండం తయారుచేసి ఆ పిండాన్నే తల్లి గర్భంలోకి ప్రవే శపెట్టే విధా నంతో తల్లి అయిన వారికి ఈశెలవు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అభిప్రాయ పడింది. అందువల్లనే సరోగసీ ద్వారా పిల్లల్ని కన్న తల్లులకు సైతం 180 రోజులప్రసూతి శెలవులు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా పిటి షనర్ సుప్రియా జెనాకు 180 రోజుల ప్రసూతి శెలవును ఉత్తర్వులు వెలువడిన మూడు




నెలల్లోపు శెలవు మంజూరు చే యాలని ఆదే శించింది. అం తేకాకుంబా సం బంధిత శాఖ ఇకపై సరోగసి తల్లులకు కూడా ప్రసూతి శెలవులు మం జూర య్యేవిధంగా తమ నియమనిబంధనలను మార్చాలని సూచించింది. అలాగే శెలవుతో పాటు అన్ని ప్రయోజనాలను సరోగసీ తల్లులకు వర్తిం పచేయాలని ఒడిశా హైకోర్టు ఆదేశించింది.

# క్షమించండి..ఓటమికి బాధ్యత వహిస్తున్నా

## బ్రిటన్ ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో ఆ పార్టీ నేత, భారత సంతతికి చెందిన ప్రధాని రిషి సునాక్ ఓటమిని అంగీకరించారు. ఈ పరాజ యానికి బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీని విజయం వరించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అధికారం శాంతియుతంగా చేతులు మారుతుంది. అది మన దేశ భవిష్యత్తు, స్థిరత్వంపై అందరికీ విశ్వాసం కలిగిస్తుంది' అని సునాక్ తెలిపారు. ఫలితాల అనంతరం తన సొంత నియోజకవర్గం రిచ్‌మండ్ అండ్ నార్తర్న్ అలర్టన్‌లోని పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని క్షమించమని కోరుతూ.. ఓటమికి బాధ్యత వహి స్తున్నట్లు ప్రకటించారు. కాగా, సునాక్ మరో దఫా ఎంపిగా విజయం సాధించారు. ఇం గ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ వ్యాప్తంగా 650 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. అధికారం కోసం 326 సీట్లలో గెలుపొందాల్సి




ఉంటుంది. గత 14 యేళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వే టివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ప్రధానిగా రిషి సునాక్ ఎన్నికై.. ఈ పదవి చేపట్టిన తొలి భారత సంతతి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. వలసల కట్టడి, ఇతర అంశాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల ప్రచారం సమయంలోనూ సునాక్ పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణల్లో సునాక్, ఆయన కన్జ ర్వేటివ్ పార్టీ రేటింగ్‌లు పడిపోతూ వచ్చాయి.

# నిద్ర సరిపోవడం లేదు..రాత్రి 8 తర్వాత ప్రచారానికి రాలేను: జోబైడెన్



**వాషింగ్టన్, జులై 5:** అమెరికా అధ్యక్ష ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు నిర్వి రామంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 81 యేళ్ల వయసున్న అధ్యక్షుడు జో బైడెన్ ఈ ప్రచా రపర్వంతో అలసిపోతున్నారట. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించారు. తాను నిద్ర పోవడానికి మరింత సమయం కావాలని, రాత్రి ఎనిమిది తర్వాత ఎలాంటి ప్రచారంలో పాల్గొ నలేనని, అర్ధరాత్రి కార్యక్రమాలు వద్దని చెప్పారు. డెమోక్రాటిక్ పార్టీకి చెందిన గవర్నర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ విధం గా వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. గత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన ఇంకా రేసులో ఉండటంపై పలువురు గవర్నర్లు అసంతృప్తిగా ఉన్నప్పటికీ.. ఎవరూ ఆ విషయాన్ని నేరుగా మాత్రం ప్రస్తావించలేదని తెలుస్తోంది. మరోవైపు రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని బైడెన్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి డెమోక్రాటిక్ పార్టీ నామినీని నేనే. నన్నెవరూ తప్పుకోమనడం లేదు. నేను పోటీ నుంచి వైదొలగడం లేదు. తుదివరకు పోరాడతా.. మనమే గెలవబో తున్నాం. దానికి మీ మద్దతు కావాలి' అని తన మద్దతుదారులకు రాసిన లేఖలో ఆయన విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. సంవాదంలో తడబాటుకు గల కారణాన్ని బైడెన్ ఇదివరకే వెల్లడించారు. తన సిబ్బంది ఎంత వారించినా చర్చకు ముందు తాను పలు విదేశీ పర్యటనలకు వెళ్లానని తెలిపారు. దాని వల్ల వచ్చిన అలసట కారణంగానే వేదికపై దాదాపు నిద్రపోయినంత పనైందని పేర్కొన్నారు. అందుకే సంవాదంలో సరిగా వాదించలేకపోయినట్లు చెప్పారు.

# ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్, 39 మందికి అస్వస్థత

**కౌలాలంపూర్, జులై 5 :** విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడంతో సుమారు 39 మంది ప్రయా ణికులు అస్వస్థతకు గురైన ఘటన మలేషి యాలోని కౌలాలంపూర్ అంతర్జాతీయ విమా నాశ్రయంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్‌పోర్ట్‌లోని సద రన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజ నీరింగ్ ఫెసిలిటీ వద్ద గ్యాస్‌లీకైంది. సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక విభాగం లీకేజీని నివారించింది. ఈ ఘటనలో దాదాపు 39 మంది ప్రయాణికుల అస్వస్థతకు గుర య్యారు. 14మందిని చికిత్సకోసం ఎయిర్ డిజా స్టర్ యూనిట్ పంపామని, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలి పారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

విడుదలైన గ్యాస్‌ను మిథైల్ మెర్ కాప్టాన్‌గా గుర్తించామన్నారు. విమాన రాకపోకల సమయా ల్లో ఎటువంటి మార్పులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు.

## గంగోత్రికి దగ్గరలో కుప్పకూలిన తాత్కాలిక వంతెన

# నిలిచిపోయిన యాత్రికులు

**డెహ్రాడూన్, జులై 5:** ఉత్తరాఖండ్‌ను ఎడతెరిపి లేని వానలు, పొంగిపొర్లుతున్న నదులు వణికిస్తున్నాయి. గోముఖ్ ఫుట్‌పాత్‌పై గంగోత్రికి 8 నుంచి 9 కిలోమీటర్ల దూరంలో శుక్రవారం విషాదఘటన చోటుచేసుకుంది. ఇక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన కుప్పకూల డంతో 30 నుంచి 40మంది యాత్రికులు చిక్కుకుపో యారు. ఇద్దరు యాత్రికులు దేవగఢ్‌లోని నదీ ప్రవాహం ఉధృతికి కొట్టుకుపోయారు. సమా చారం తెలిసిన వెంటనే ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని యాత్రికులు సురక్షితం గా నది దాటించే ప్రయత్నాలు చేస్తు న్నారు. ఇంతవరకు 16మంది యాత్రికులను కాపాడా మని, సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని ఎస్‌డిఆర్ఎఫ్ అధికారులు తెలిపారు. దీనికి ముందు డెహ్రాడూన్‌లోని రాబర్స్ కేవ్ సమీపం



లోని ఐలాండ్‌లో చిక్కుకుపోయిన 10 మంది యువకులను ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షిం చారు. హరిద్వార్‌లో గత వారంలో భారీ వర్షాలు కురవడంతో గంగానదిలో ప్రవాహం పెరిగింది. వరద నీటిఉధృతికి పలు వాహనాలు కొట్టుకు పోగా, రోడ్డు జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో స్థానికులు, పర్యాటకులు ఎవరూ కూడా నదీస్నానానికి వెళ్ల వద్దని స్థానిక యంత్రాంగం హెచ్చరించింది.

# వరదలతో అసోం అస్తవ్యస్తం..

## 52కు పెరిగిన మృతులు..21 లక్షల మందిపై ప్రభావం



**గౌహతీ, జులై5:** అసోం లో వరద భీభత్సం కొనసాగు తోంది. గత కొన్ని రోజులుగా ఎడతె రిపి లేకుండా వర్షాలు కురుస్తున్న వరద నీరు పోటెత్తుతోంది. కుండపోతతో గ్రామాలకు గ్రామాలే నీట మునిగాయి. ఇక మరిగావ్ జిల్లా లో బ్రహ్మపుత్ర నది ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితి ఆం దోళనకరంగా మారింది. అస్సాం డిజాస్టర్ మేనే జ్‌మెంట్ అథారిటీ ప్రకారం గత 24 గంటల్లో వరదల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పో యారు. దీంతో ఈ ఏడాది వరదలు,కొండ చరి యలు విరిగి పడటం, తుఫానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 52కు పెరిగింది. అదే విధంగా, ఈ వరదలకు 3,208 గ్రామాలు వరదలకు తీవ్ర ప్రభావితమయ్యాయి. 29 జిల్లాలలోని 21లక్షల మంది ప్రజలు ప్రభా వితమయ్యారు.

# యుకె ఎన్నికల్లో తెలుగువారి ఓటమి

**లండన్, జులై 5:** బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించింది. ప్రస్తుత ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని గద్దెదించి 14 ఏళ్ల తర్వాత అధికారం చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల బరిలో నిలిచిన పలువురు భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదు రయ్యాయి. ముఖ్యంగా తెలుగు వ్యక్తులిద్దరూ ఓటమిపాలవడం గమనార్హం. అంతర్జాతీయ వక్తగా, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ తరఫున నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ స్థానం పోటీ చేశారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో ఆయన ఓడిపోయారు. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించగా, నాగరాజు 14,567 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలం గాణలోని సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని శనిగరం. యుకెలోని ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పిజి పూర్తి చేశారు. భారత మాజీ ప్రధాని పివి



నరసింహారావుకు ఈయన బంధువు. తెలుగు సంతతి చెందిన మరో వ్యక్తి చంద్ర కన్నెగంటి కూడా ఓటమిపాలయ్యారు. ఈయన కన్జర్వేటివ్ పార్టీ తరఫున స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేశారు. ఫలితాల్లో చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన చంద్ర చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టీషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయా ల్లోకి అడుగుపెట్టారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగ రంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్ గానూ పనిచేశారు.

# గోల్కొండలో రేపు బోనాల ఉత్సవాలు ప్రారంభం

## ఏర్పాట్లను సమీక్షించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి



గోల్కొండ కోటలో బోనాల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అదనపుసిపి (ట్రాఫిక్) విశ్వప్రసాద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, దక్షిణ, పశ్చిమ మండల డిసిపి ఉదయ్ కుమార్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** జంట నగరాల్లో ఆదివారం నుంచి ప్రారం భం కానున్న బోనాల వేడుకల ఏర్పాట్లను కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి వెంట హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్, పశ్చిమ మండల డిసిపి ఉదయ్ కుమార్‌రెడ్డితోపాటు రెవ్యూ, విద్యుత్, అర్ అండ్ బి, ఆర్కియాలజీ విభాగాల అధికారులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బోనాల ఉత్సవాలు ఆది వారం మొదలవుతున్నాయని నెల రోజులపాటు ఇవి కొనసాగుతాయని, మొదటగా ప్రసిద్ధమైన గోల్కొండ కోటలో గల అమ్మవారి దేవాలయంలో ఈ ఉత్సవాలు మొదలవుతాయని తెలిపారు. ఈ ఉత్సవాల కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గోల్కొండ కోటలో జరిగే బోనాల ఉత్సవాలకు హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే వీలుందని, ఇందుకోసం ఎలాంటి ఇబ్బం దులు లేకుండా రెవెన్యూతో పాటు ఇతర విభాగాల అధికారులు ఏర్పాట్లు చేస్తారని ఆయన అన్నారు. ఉత్సవాల సమయంలో పారిశుద్య సమస్య తలెత్తకుండా వుండేం దుకు ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలు జరిగే ప్రాంతంలో వున్న చెత్త చెదారాన్ని ముందుగానే తొలగించాలని బల్దియా అధికారులను ఆయన కోరారు. ఉత్సవాలకు వ చ్చే వారి కోసం ఆర్టీసీ నడిపే బస్సులు పార్కింగ్ కేంద్రాలలోనే నిలపాలని, ఎక్కడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సులతో పా టు ఇతర వాహనాలు సైతం పోలీసుల సూచనలను పాటించాలని కమిషనర్ కోరారు. వేల మంది వచ్చే బోనాల ఉత్సవాలలో జేబు దొంగలతో పాటు స్నాచర్లు చేతివాటం ప్రదర్శించే వీలున్నందున వీరిపై ప్రత్యేక నిఘా వుంచాలని బందోబస్తులో వున్న పోలీసులను ఆయన ఆదేశించారు. బోనాల వేడుకలు ముగిసే వరకు గోల్కొండ కోటతో పాటు పరిసర ప్రాంతాలలో కొత్తగా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మహిళలను వేధించే వారి భరతం పట్టేందుకు ప్రత్యేకంగా షీ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వేడుకలు సాఫీగా సాగేందుకు అన్ని సర్కారీ విభాగాలు సమన్వయంగా కలిసి పనిచేస్తాయని ఆయన అన్నారు. శాంతి భద్రతల పరంగా ఎలాంటి ఘటనలకు తావులేకుండా చూడాలని పోలీసులను ఆయన ఆదేశించారు. కమిషనర్ వెంట దక్షిణ, పశ్చిమ అదనపు మండల డిసిపి అశ్వాక్ తో పాటు పీస్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ నాయకులు పలువురు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఓ కార్యక్రమంలో గోల్కొండ బోనాల ఉత్సవాల నిర్వహాక కమిటీ కమి షనర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలను సన్మానించి అమ్మవారి ఫోటోలను బహుకరించారు.

# సొంత రాష్ట్రాల్లో ఉద్యోగ బదలీలకు అవకాశం కల్పించండి

### విభజనలో ఆప్షన్‌లేని, బదలీ కోరుకునే ఉద్యోగులు

### తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని స్థానికేతర ఉద్యోగులను వారి స్థానిక రాష్ట్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌ఎల్‌టీఏ), టీఎన్ ఈఎస్ఏ ఉద్యోగులు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకి విజ్ఞప్తి చేశాయి. నేడు(జులై 6) రాష్ట్ర విభజన సమస్యలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి పరిష్కారం చేసుకోవడానికి అడుగులు వేస్తున్న తరుణంలో.. 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో అంతరాష్ట్ర బదలీలకి ఆప్షన్ ఇవ్వని జిల్లా, జోనల్, మల్టీజోనల్ క్యాడర్‌కి చెందిన ఉద్యోగులు తమ సొంత రాష్ట్రాలకి బదలీలు చేయాలని.. మానవతా దృక్పథంతో ఇద్దరు ముఖ్యమంత్రులు వ్యవహారించాలని ఎన్‌ఎల్‌టీఏ అధ్యక్షులు ఎం మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ కోరారు. 2014 రాష్ట్ర విభజన సమయంలో కేవలం రాష్ట్రస్థాయి పోస్టులకి అవకాశం కల్పించారని.. జిల్లా, జోనల్, మల్టీజోనల్‌కి చెందిన స్థానికత ఉద్యోగులకు అవకాశం కల్పించలేదని వారు ఆయా రాష్ట్రాల్లో స్థానికేతరులుగా విధులు నిర్వహించడం వలన వారి పిల్లలు రిజర్వేషన్ కోల్పోవడం, స్థానికత కోల్పోవడం, స్థానికేతర రాష్ట్రాల్లో తల్లితండ్రులు హెల్త్ కార్డులు పనిచేయకపోవడం వంటి పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఎంల దృష్టికి తీసుకొచ్చారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాష్ట్ర ఉద్యోగ బదలీల కొరకు రెండు రాష్ట్రాల్లో సర్క్యులర్లు ఇచ్చినట్టే ఇచ్చి.. బదలీలను కాలరాశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు నేరుగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేరుగా సమావేశం అవుతున్న నేపథ్యంలో స్థానికత కలిగిన రెండు రాష్ట్రాలకి చెందిన జిల్లా, జోనల్, మల్టీజోనల్ ఉద్యోగులను ఏ రాష్ట్రం వారిని.. ఆ రాష్ట్రానికి బదలీకి అవకాశం ఇచ్చేట్లు ముఖ్యమంత్రులు మానవతా దృక్పథంతో ఆలోచన చేసి పరిష్కరించాలని కోరారు.

# నేడు దోస్త్-2024 మూడో విడత సీట్ల కేటాయింపు

### గురువారంతోనే ముగిసిన దరఖాస్తు, వెబ్ఆప్షన్ల గడువు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 మూడోవిడత సీట్ల కేటాయింపు నేడు (శనివారం) చేపట్టనున్నారు. గురువారంతో దరఖాస్తు, వెబ్ఆప్షన్ల గడువు ముగిసింది. దీంతో నేడు సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. జూన్ 26 నుంచి ఈ నెల 4 వరకు మూడో విడతలో దరఖాస్తుకు అవకాశం కల్పించారు. మూడో విడతలో సుమారు 55వేల మంది వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చినట్టు తెలిసింది. కొత్తగా సుమారు 23వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. దోస్త్ రెండోవిడతలో 41,533 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు మూడో విడతలో సీట్లు పొందిన వారు ఈ నెల 7 నుంచి 11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# ఆర్థిక, రాజకీయ దురంధరుడు డా. కొణిజేటి రోశయ్య

### ఐటి, సమాచార, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### వాగ్గేయకార సప్తస్వరాలతో రోశయ్య 91వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 16వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థిక రాజకీయ దురం ధరుడు డా. కొణిజేటి రోశయ్య అని తెలంగాణ రాష్ట్ర ఐటి, సమాచార, పరిశ్రమలశాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. రోశయ్య రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి మచ్చలేని నాయకుడుగా, నిరాడంబరతతో ఎంత ఎదిగినా ఒదుకుతూ పార్టీలోని వారందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. రాజకీయపరంగా వ్యక్తిత్వంగా ఎన్ని ఇబ్బందులుపడ్డా నిబ్బరంగా నిలబడి నేనున్నానని పార్టీకి, పార్టీలోని అందరికీ వెన్నుదన్నుగా ఉన్న మహోన్నతవ్యక్తి రోశయ్య అన్నారు. ఆయన లేనిలోటు పూర్తిస్థాయిలో పూడ్చలేనిదని నేటికీ భావిస్తున్నామన్నారు. ఆయన జీవిత చరిత్ర వ్రాయాలంటే పుంఖాను పుంఖాలుగా పుటలు గడుస్తాయని చెప్పారు. రోశయ్య అనేక సందర్భాల్లో శాసనసభ, మండలిలో చేసిన ప్రసంగాలను పుస్తకరూపంలో తీసుకొచ్చి లైబ్రరిలో పెట్టడానికి, యువ శాసనసభ్యులకు మార్గదర్శకంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సభకుముందు ప్రియా సిస్టర్స్ మంత్రముగ్ధులను చేసిందని కొనియాడుతూ వారిని అభినందించారు. అనంతరం దామోదర్‌గుప్తా, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు, కెవిపి తదితరులు రోశయ్య సేవలను గుర్తు చేశారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ శ్రీవాసవి ఆర్ట్స్ ఆధ్వ ర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కోలేటి దామోదర్‌గుప్తా సభాధ్యక్షతన, సంస్థ అధ్యక్షుడు ముక్కంటేశ్వరరావు నిర్వహణలో వాగ్గేయకార సప్తస్వరాలతో కమనీయంగా వీనులవిందు చేసిన మహోన్నత రాజకీయ నాయకుడు డా. కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు విశిష్ట అతిథులు డా. కె.వి.పి.రామచంద్రరావు, ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి కోటి, అమరవాది లక్ష్మీనారాయణ, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు తదితరులతో కలిసి డా. కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి అనంతరం ప్రముఖ విద్యాంసులు ప్రియా సిస్టర్స్... హరిప్రియ, షణ్ముఖ ప్రియలను ఘనంగా సత్కరించి జీవనసాఫల్య పురస్కారం ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రియా సిస్టర్స్‌ను జీవనసాఫల్య పురస్కారంతో సత్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, దామోదర్, కోటి, బండారు సుబ్బారావు, ముక్కంటేశ్వరరావు, కెవిపి తదితరులు

# 34 మంది జర్నలిస్టుల కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం

### మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** తెలంగాణలో గత ఆరు నెలల కాలంలో మరణించిన 34 మంది జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. చనిపోయిన జర్నలిస్టుల భార్యలకు నెలకు రూ.3 వేల పెన్షన్ ఐదేళ్ల పాటు అందజేస్తామనీ, అంతేకాకుండా వారి పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు నెలకు రూ.వెయ్యి చొప్పున అందజేస్తామన్నారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ ప్రమాదానికి గురైన జర్నలిస్టులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

### సిబ్బంది సేవాస్ఫూర్తి చాటడం అభినందనీయం: ఎండి ప్రశంస

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్ కండక్టర్ మాతృత్వాన్ని చాటుకుంది. పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు ముషీరాబాద్ డిపో కండక్టర్ సరోజ ప్రసవం చేసిన ఘటన హైదరాబాద్ ఆర్టీసీ బస్సులో చోటు చేసుకుంది. దీనిపై టీజీఎస్‌ఆర్టిసి ఎండి విసి సజ్జన్నార్ శుక్రవారం ట్వీట్ చేశారు. ఆరాంఘర్ నుంచి ఆర్టీసీ బస్సు సికింద్రాబాద్ వస్తుండగా ఒక్కసారిగా ఒక మహిళా ప్రయాణికురాలికి పురిటి నొప్పులు రావడం ప్రారంభమయ్యాయి. అందులో ప్రయాణికులు కండక్టర్‌కు ఈ విషయం తెలుపగా లేడీ కండక్టర్, డ్రైవర్‌ను బస్సును పక్కకు ఆపాలని సూచించారు. వెంటనే డ్రైవర్ బస్సును పక్కకు ఆపి పాసింజర్స్‌ను కిందకు దింపేశారు. తోటి ప్రయాణికుల సహాయంతో బస్ కండక్టర్ సరోజ డెలివరీ చేశారు. వెంటనే అదే బస్సులో తల్లిబిడ్డలను క్షేమంగా గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద అడ్మిట్ చేశారు. కాగా, బస్సులోనే కాన్పు చేసి మానవత్వం చాటుకున్న కండక్టర్ సరోజతో పాటు మహిళా ప్రయాణికులను టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ అభినందించారు. సేవా స్ఫూర్తిని ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం అభినందనీయమని ప్రశంసించారు.



ఎసిబికి పట్టుబడిన ఎఇ బలవంత్‌రెడ్డి

# ఎసిబి వలలో ఇంజినీరింగ్ ఎఇ

### లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

**హైదరాబాద్ (అత్తాపూర్) జులై 5, ప్రభాతవార్త:** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఇంజినీరింగ్ ఎఇ లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసిబి డిఎస్పీ మజీద్ అలీ ఖాన్ వివరాలను వెల్లడించారు. సంతోష్‌నగర్‌కు చెందిన కాంట్రాక్టర్ ముజాఫరుద్దీన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 11వ వార్డు ఆదర్శనగర్‌లో 6.5 లక్షలతో చేపట్టారు. ఈ క్రమంలో సిసి రోడ్డు పనుల నిధులు మంజూరు చేయాలని ఏఈ బలవంత్ రెడ్డిని కోరగా అతను 24వే రూపాయల లంచం డిమాండ్ చేశాడని చివరకు రూ 15వేల కు బేరసారాలు కుదరడంతో కాంట్రాక్టర్ ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం రాజేంద్రనగర్ జిహెచ్ ఎంసిలో ఏఈ చాంబర్లో రూ.15వేలను ఇస్తుండగా ఏసిబి అధికారులు దాడులు జరిపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బలవంత్ రెడ్డిని అదుపులోకి తీసుకొని వారి ఇంట్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని పూర్తిస్థాయి విచారిస్తున్నట్లు వెల్లడించారు.

# భవనంపై నుంచి దూకి వైద్యురాలు ఆత్మహత్య

### మానసిక ఆరోగ్యస్థితి బాగాలేక అఘాయిత్యం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 5, ప్రభాతవార్త:** మానసిక ఆరోగ్యస్థితి బాగా లేక వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏఎస్‌రావునగర్‌కు చెందిన కాకర్ల నాగేశ్వరరావు, నిరుపారావు దంప తులు కొంతకాలంగా బండ్లగూడ రాజీవ్ స్వగృహ సహభవన అపార్టుమెంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి ఎంబిబిఎస్ పూర్తిచేసిన నిహారిక రావు(29) కూతురుకు రెండేళ్ల క్రితం డాక్టర్ మనోహర్షతో వివాహం జరిగింది. కాగా భర్త మనోహర్ష ఢిల్లీలో వైద్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కంటి వైద్య నిపుణురాలుగా కావాలనే కోరికతో నిహారికరావు తల్లిదండ్రుల వద్ద ఉంటూ పీజీ కోసం ప్రిపేర్ అవుతోంది. అయితే నిహారిక రావు మానసిక ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో బంజారాహిల్స్‌లోని ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనా నిహారికరావు రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్లోని ఎనిమిదవ అంతస్తు పైనుంచి కిందికి దూకడంతో పార్కింగ్‌లో ఉన్న ఓ కారుపై పడింది. సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు వెంటనే ఎల్బీనగర్లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మానసిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# యువహీరో రాజ్‌తరుణ్‌పై పోలీసులకు ప్రేయసి ఫిర్యాదు

### పెళ్లి చేసుకుంటానని మోసం చేస్తున్నాడంటూ ఆరోపణ

**హైదరాబాద్ (నార్సింగి), జులై 5, ప్రభాతవార్త :** యువ హీరో రాజ్‌తరుణ్‌పై ఆయన ప్రేయసి లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శారీరకంగా వాడుకొని ఇప్పుడు దూరం పెడుతున్నాడని, మరో అమ్మాయితో తిరుగుతు న్నాడని, ఆయనపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 11 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఇప్పుడు మొహం చాటేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనను దూరం పెట్టాలనే కుట్రతోనే డ్రగ్స్ కేసులో ఇరికించాడని ఆరోపించారు. అమ్మాయిలను నమ్మించి మోసం చేస్తున్న రాజ్‌తరుణ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ లావణ్య అనే యువతి హీరో రాజ్‌తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని, మరో యువతితో తిరుగుతూ నన్ను మోసం చేస్తున్నాడని, ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిందని వివరించారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేసి అసలు విషయాలు వెల్లడిస్తామని తెలిపారు.

**మస్తాన్‌సాయి అత్యాచారం చేశాడని**

**గుంటూరులో లావణ్య కేసు పెట్టింది : రాజ్‌తరుణ్**

మస్తాన్ సాయి తనను రేప్ చేశాడని, పెళ్లి చేసుకోవడం లేదని, న్యాయం చేయాలని లావణ్య అనే యువతి గుంటూరులో కేసు పెట్టిందని, ఆమె ఫిర్యాదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ నా దగ్గర ఉందని రాజ్ తరుణ్ వివరించారు. లీగల్ అడ్వైజర్ ఉన్నప్పుడే ఆమెతో తాను మాట్లాడుతానని అన్నారు. త్వరలోనే పూర్తి వివరాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని, అప్పుడు మీడియా ముందుకు వస్తానని రాజ్‌తరుణ్ తెలిపారు. ఆమెతో ఏడేళ్లుగా నాకు పరిచయం మాత్రమే ఉందని, ఎలాంటి రిలేషన్‌షిప్‌లు లేదని పేర్కొన్నాడు. 2014 నుంచి మూడేళ్లపాటు లావణ్యతో రిలేషన్‌షిప్‌లో ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించాడు. ఆమె డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసిందని, ఇంట్లో డ్రగ్స్ వాడినప్పుడు అనేక మార్లు నేను చూశానని రాజ్‌తరుణ్ వివరించారు.

# రోడ్డుప్రమాద బాధితులకు ఉచితంగా సత్వర చికిత్స

### తమిళనాడుకు తెలంగాణ అధికారుల అధ్యయనం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందించడానికి ట్రామాకేర్ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు తమిళనాడులో అమలులో ఉన్న ఈ తరహా వ్యవస్థను అధ్యయనం చేయడానికి పలువురు అధికారులను ఆ రాష్ట్రానికి పంపింది. వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండి సహదేవ్ తదితరులతో కూడిన బృందం తమిళనాడులో పర్యటిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ దవాఖానాలతో పాటు ప్రైవేట్ హాస్పిటల్స్‌లోనూ బాధితులకు చికిత్స అందే విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తోంది. యాక్సిడెంట్లు, గుండెపోటు, సూసైడ్స్ తదితర ఎమర్జెన్సీ కండీషన్‌లో ఉన్న వారికి ప్రైవేట్ హాస్పిటల్స్‌లోనూ ఉచితంగా చికిత్స అందేలా ట్రామాకేర్ ప్యాకేజీని అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ ప్యాకేజీలో భాగంగా ట్రామాకేర్‌లో అడ్మిట్ అయ్యే పేషెంట్‌కు రూ.లక్ష వరకూ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది.

# షేక్‌స్పియర్ స్థాయిలో ఆచార్య కొలకలూరి నాటక రచనలు

### 'సాహితీ సప్తాహం'లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 5, ప్రభాతవార్త:** విఖ్యాత ఆంగ్ల నాటకకర్త షేక్స్‌స్పియర్ ఆంగ్ల నాటకస్థాయిలో ఆచార్య కొలకలూరి ఇనాక్ తెలుగు నాట కాలు ఉంటాయని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన నాల్గవ రోజు ఆచార్య ఇనాక్ నాటకరచనపై నాటకప్రయోక్త పాటిబండ్ల ఆనందరావు కీలక ప్రసంగం చేశారు. సిరికొండమధుసూదనాచారి మాట్లాడుతూ ఎండకు ఎండి వానకు తడిచి, చలిని వణికి తనకు తాను శిల్పిగా చెక్కుకున్న అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించిన మహానుభావుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ప్రతికూల వాతావరణంలో తనను తాను తీర్చిదిద్దుకున్న ధిల్చి ఇనాక్ అని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ సంస్కృత నాటకకర్త భానుడు నుంచి కన్యాశుల్కం నాటక రచయిత గురజాడ, ఎన్‌జీఓ నాటక రచయిత ఆత్రేయ వరకు కలగలిసిన ఇనాక్ విశ్వరూపం మునివాహనుడు నాటకంలో ఉంటాయన్నారు. పాటిబండ్ల ఆనందరావు మాట్లాడుతూ వర్ధమాన సమాజానికి దారిదీపం కాని రచనలు వ్యర్థం అన్న ఆలోచనల ఇనాక్ తన ప్రతినాటకం జైహింద్, నోట్లాట, మన లాంటి మనిషి, దిక్కు లేనోడు, మునివాహనుడులలో సమాజంలో జరిగే ప్రతి దుశ్చర్య, ప్రజాస్వామ్య వ్యవస్థ పతనం వంటి అంశాలను నిర్భయంగా తెలిపారని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాయ గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి చక్రపాణి, కమిటీ సభ్యుడు సిహెచ్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగీత గురువు మల్లాది ఉషా బృందం నిర్వహించిన త్యాగరాయ సంకీర్తనలు, సంగీత కార్యక్రమం అందరిని అలరించింది.



ప్రసంగిస్తున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

# టి.నాబ్‌కు చిక్కిన బడా గంజాయి స్మగ్లర్

### వ్యసనపరులుగా మారిన జూనియర్ డాక్టర్లు పట్టివేత

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** జంట నగరాలలో మాదకద్రవ్యాల స్మగ్లర్లతో పాటు వారి బారిన పడి వ్యసపరులుగా మారుతున్న యువకులను వరుసగా పట్టుకు ంటున్న తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) తాజాగా ఓ గంజాయి స్మగ్లర్‌తో పాటు ఇతగాడి నుంచి గంజాయిని కొంటున్న ఇద్దరు వైద్య విద్యార్థులను పట్టుకుంది. పట్టుబడ్డ వైద్య విద్యార్థులు ఉస్మానియా మెడికల్ కాలేలో జూనియర్ డాక్టర్లు కావడం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని ధూల్‌పేట్‌కు చెందిన సురేష్ సింగ్ అలియాస్ టింకు సింగ్ (38) చాలా కాలంగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడు. కొంత కాలంగా గచ్చిబౌలిలో వుంటూ పాల వ్యాపారం చేస్తున్న ఇతను విద్యార్థులు, వ్యాపారులను టార్గెట్ చేసుకుని వారిని గంజాయి వ్యసనపరులుగా మారు స్తున్నాడు. ఇతని బారిన పడ్డ అనేక మంది యువకులు, విద్యార్థులు గంజాయి వ్యసనసరులుగా మారారు. ఇంతకు ముందు ఇతన్ని ధూల్‌పేట్ అబ్కారీ పోలీసులు మూడుసార్లు మంగల్‌హాట్, టప్పచబుత్రా పోలీసులు ఒకసారి అరెస్టు చేశారు. మంగల్‌హాట్‌లోని దినేష్ సింగ్ అనే బడా స్మగ్లర్ నుంచి ఇతను టోకుగా గంజాయి కొని దానిని చిన్న ప్యాకెట్లుగా మార్చి అమ్ముతుండేవాడు. టింకు సింగ్ కస్టమర్లలో ఉస్మానియా వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులు (జూనియర్ డాక్టర్లు) డాక్టర్ కె. మణికందన్, డాక్టర్ వి. అరవింద్‌తోపాటు మరో పదిమంది జూనియర్ డాక్టర్లకు రెండేళ్లుగా అమ్ముతున్నాడు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టి.నాబ్ పోలీసులు, సుల్తాన్ బజార్ పోలీసులతో కలిసి శుక్రవారం ఉదయం కోఠిలోని ఉస్మానియా కాలేజి వద్ద కాపుకాశారు. టింకుసింగ్ గంజాయి ప్యాకెట్లను డాక్టర్ కె. మణికందన్, డాక్టర్ వి. అరవింద్‌లకు ఇస్తుండగా పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 80 గ్రాముల బరువున్న పది గంజాయి ప్యాకెట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ కేసులో టింకు సింగ్ నుంచి నలుగురు వైద్య విద్యార్థులు గంజాయి కొన్నట్లు తేలింది. వీరి ఆచూకీ తెలియాల్సి వుంది. వీరి కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ స్మగ్లర్ టింకు సింగ్‌తోపాటు గంజాయి వ్యసనపరులుగా మారిన వైద్య విద్యార్థులను సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు.

# సురభి మెడికల్ కాలేజీలో ఫుడ్‌పాయిజన్

### పలువురు విద్యార్థులకు అస్వస్థత

**సిద్దిపేట అర్బన్, జులై 5, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లిలోని సురభి మెడికల్ కాలేజీలో పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస ్థతకు గురైన సంఘ టన కాస్త అలస్యంగా వెలుగులోకి వచ్చింది. సురభి మెడికల్ కాలేజీలో చదువుతున్న పలువురు విద్యార్థులు గత రెండు రోజుల క్రితం భోజనం చేసిన అనంతరం ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. అస్వస్థతకు గురైన విద్యార్థులకు చికిత్స అందించడంతో కోలుకున్నట్లు సమాచారం.

**ఎటువంటి ఫుడ్ పాయిజన్ కాలేదు**

సురభి మెడికల్ కాలేజీలో ఎటువంటి ఫుడ్ పాయిజన్ కాలేదని అందులో ఏమాత్రం నిజం లేదని కళాశాల చైర్మన్ హరిందర్‌రావు తెలి పారు. కళాశాలలో నర్సింగ్ విభాగానికి చెందిన 15 మంది విద్యార్థులు గురువారం సాయంత్రం బయట నుంచి అహారం తీసుకుని తీనడం వలన అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. కళాశాలలో తీసుకున్న ఫుడ్ పాయిజన్ అయినట్లు వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు.

# సెంటిమెంట్ రాజకీయాలు తాత్కాలికమే

### విభజన చట్టంలోని కేంద్ర హామీల అమలుకు ప్రయత్నం చేయాలి

### రెండు రాష్ట్రాల సమావేశంపై సిపిఐ జాతీయ కార్యదర్శి, నారాయణ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** సెంటిమెంట్ రాజకీయాలు తాత్కాలికంగానే ఉంటాయి తప్ప.. శాశ్వతంగా పనిచేయవని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. మొదటిసారి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తెలుగు మాట్లాడే ప్రజల క్షేమం కోరాలని, వైషమ్యాలు అవసరం లేదన్నారు.

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కలిసి మాట్లాడుకోవడం శుభపరిణామం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత తెలుగు మాట్లాడే ప్రజలు భౌతికంగా మాత్రమే రెండు రాష్ట్రాలుగా విడిపోయారని.. వారి మధ్య వైషమ్యాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు నారాయణ. ఒకప్పుడు సెంటిమెంట్ పనిచేసిందని.. అది యాంటీ ఆంధ్రగా వాడుకోవడానికి ప్రయత్నించి.. తద్వారా వచ్చిన ఫలితంగా రాష్ట్రం విడిపోయిందని నారాయణ గుర్తు చేశారు. సెంటిమెంట్ తాత్కాలికమేనని .. ఎప్పటికీ ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ సెంటిమెంట్‌ను కేసీఆర్ ఉపయోగించుకున్నా.. ఎప్పటికీ పనిచేయలేదని.. అలాగే జగన్మోహన్ రెడ్డి కూడా వారి నాన్న సెంటిమెంట్ ఉపయోగించుకున్నా రెండోసారి జరిగిన ఎన్నికల్లో గెలవలేకపోయాడని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో వారి రాష్ట్రాలకి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తూనే.. విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కేంద్రం నుంచి అమలు చేసుకునేందుకు కృషి చేయాలని నారాయణ గురున చేశారు. రాజకీయాలలో సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే వారు వారుంటారని.. వాటిని పట్టించుకోకుండా ఉభయ రాష్ట్రాల్లో సెంటిమెంట్‌తో రెచ్చగొట్టేవారు ఉంటారని.. వారిని పట్టించుకోకుండా ఉభయ రాష్ట్రాల ప్రజల క్షేమం కొరకు ఈ ముఖ్యమంత్రుల సమావేశం ఉపయోగపడాలని సిపిఐ కె నారాయణ ఆశాభావం వ్యక్తమైంది.

# జోరందుకున్న వానాకాలం సాగు

## ఇప్పటి వరకూ 47 లక్షల ఎకరాల్లో సాగు

## వరిలో వెనుకబడిన రాష్ట్రం..15 జిల్లాల్లో బోణీ కాని నాట్లు

## అత్యధికంగా 33.81 లక్షల ఎకరాల్లో పత్తి

## అన్ని జిల్లాల్లో కెల్లా ఆదిలాబాద్‌లో 100 శాతం పంటలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** ప్రస్తుత వానాకాలం సీజనులో సాగు జోరందుకుంది. పత్తి, కంది తదితర పంటల సాగు స్పీడందు కోగా, వరి మాత్రం ఇంకా వేగం పుంజుకోలేదు. దీంతో రాష్ట్రంలో వానాకాలం సాగు ప్రారంభమై నెల రోజులు దాటినా వరి సాగు ఇప్పటి వరకూ కేవలం 3 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. కాగా ఇప్పటి వరకూ తెలంగాణ వ్యాప్తంగా 35.76 శాతం మేర వివిధ పంటలు వేశారు. రాష్ట్రం మొత్తం మీద వానాకాలం సాగు సాధారణ విస్తీర్ణం కోటి 1,31,02,372 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 46,85,298 ఎకరాల్లో పంటలు వేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈమేరకు గురువారం దీనికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ఈ పంటల్లో వరి నాట్లు మాత్రం ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో 57,18,527 ఎకరాల సాధారణ విస్తీర్ణానికిగాను, ఇప్పటి వరకూ కేవలం 3 శాతం మాత్రమే 1,71,435 ఎకరాల్లో నాట్లు వేశారు. అన్ని పంటల్లో కెల్లా అత్యధికంగా పత్తి 66.97 శాతం చొప్పున 33,81,383 ఎకరాల్లో విత్తారు. ఇక రెండో అత్యధిక పంటగా 59.48 శాతం మేర 2,55,455 ఎకరాల్లో సోయాబీన్, మూడో పంగా కంది 33.44 శాతం మేర 2,37,768 ఎకరాల్లో వేశారు. మొత్తంగా వరి, జొన్న, మొక్కజొన్న, రాగి, కంది, పెసర, మినుము, ఉలవలు, సెనగ తదితర ఆహార ధాన్యాల సాగు 9.19 శాతంగా 6,66,924 ఎకరాల్లో, వేరుశెనగ, సోయాబీన్, సన్‌ఫ్లవర్ తదతర ఆయిల్ పంటల సాగు 2,59,373 ఎకరాల్లో వేయడం జరిగినట్లు నివేదికలో పేర్కొంది. ఇక జిల్లాల్లో సాగు విషయానికి వస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 100 శాతం మేర 5,62,386 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. రెండో జిల్లాగా సంగారెడ్డిలో 3,65,726 ఎకరాల్లో మూడో జిల్లాగా ఆసిఫాబాద్‌లో 3,25,961 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. రాష్ట్రంలోని మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, హన్మకొండ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వేల్, సూర్యాపేట్ జిల్లాల్లో వరి నాట్లు ఇంత వరకూ వేయకపోవడం విశేషం.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అబిడ్స్ ఇస్కాన్ నిర్వాహకులు

## రేపు జగన్నాథ రథయాత్రను ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (గోషామహల్), జులై 5, ప్రభాతవార్త:** ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ఆద్వర్యంలో ఈనెల 7న నిర్వహించనున్న జగన్నాథయాత్రను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభంచనున్నట్లు ఇస్కాన్ అబిడ్స్, హైదరాబాద్ టెంపుల్ మ్యానజ్‌మెంట్ కౌన్సిల్ మెంబర్ వేదాంత చైతన్యదాస్ తెలిపారు. శుక్రవారం అబిడ్స్ ఇస్కాన్‌టెంపుల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్.టి.ఎం.సి కన్వీనర్ వరదకృష్ణదాస్, కార్యదర్శి శుంబువైష్ణవ్‌దాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూఈనెల7వ తేదిన ఎన్‌టిఆర్‌స్టేడియం నుండి ఉదయం 11గంటల 30నిమిషాలకు రథయాత్రను ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. అక్కడ నుంచి బయలు దేరి, ఆర్‌టిసి ఎక్స్ రోడ్డు, చిక్కడపల్లి, నారాయణగూడ, క్రాస్‌రోడ్డు, వైఎంసిఎల మీదుగా హిమాయత్‌నగర్, టిటిడి టెంపుల్, లిబర్టీ క్రాస్‌రోడ్డు, బషీర్‌బాగ్, అబిడ్స్ చర్మాస్, ఎంజెమార్కెట్‌ల మీదుగా ఎగ్జిబిషన గ్రౌండ్స్‌కు చేరుకుంటుందన్నారు. కచేరీ, మహాఅరతి ఉంటుందన్నారు. దక్షిణభారత దేశంలోనే అతిపెద్ద రథయాత్రలో అంతర్జాతీయగా గుర్తింపు పొందిన ఇస్కాన్ టెంపుల్ భక్తుల కీర్తనలు ఉంటాయన్నారు. వేలాదిమంది ఇస్కాన్ భక్తులు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్

### ఘనస్వాగతం పలికిన క్రికెట్ అభిమానులు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** టీ20 వరల్డ్‌కప్ విజయానంతరం శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్న భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. ఫ్లవర్ బొకేలతో సిరాజ్‌ను ముంచెత్తిన క్రికెట్ అభిమానులు భారీ ర్యాలీతో ఆయనను ఇంటికి తీసుకు వెళ్ళేందుకు సమాయత్తమయ్యారు. ఈ క్రమంలో విలేఖరులతో సిరాజ్ మాట్లాడుతూ, టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవడం హైదరాబాద్‌కు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. 11 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న క్రికెట్ అభిమానులకు ఇది మరచిపోని రోజని గుర్తు చేశారు. తాను మరింత కష్టపడి భవిష్యత్తులో భారత్‌కు మరిన్ని పథకాలు సాధిస్తానని పేర్కొన్నారు.

# ఒఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్యలో ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు

## 73వ ఇండియన్ ఫార్మాసిటికల్ కాంగ్రెస్‌లో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం చుట్టు ఉన్న మణిహారం ఔటర్ రింగురోడ్డు, భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న రీజనల్ రింగురోడ్డు మధ్యలో ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేసి ఫార్మా రంగాన్ని మరింత ప్రోత్సహిస్తామని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 73వ ఇండియన్ ఫార్మాసిటికల్ కాంగ్రెస్‌కు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్‌లో 35శాతం ఫార్మా ఉత్పత్తులు ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే ఉన్నాయని, ఇది రాష్ట్రానికి ఎంతో గర్వకారణమన్నారు.

ప్రతి సంవత్సరం 50వేల కోట్ల విలువైన మందుల ఎగుమతి చేపడుతున్నామని తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు ఫార్మా పరిశ్రమ వెన్నముక వంటిదని అన్నారు. రోగుల భద్రత, ఆరోగ్యాన్ని రక్షించడంలో ఫార్మా రంగానిది కీలక పాత్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక ఫ్రెండ్లీ ప్రభుత్వమని, రాష్ట్రంలో ఏ పరిశ్రమకు ఏ చిన్న సమస్య రాకుండా చూసుకుంటామని, 24 గంటలు తమ క్యాబినేట్ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమలకు విద్యుత్తు, నీటి సమస్య లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ, మిగులు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అత్యధిక నాణ్యతతో జనరిక్ మందులను ఉత్పత్తి చేసి, ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తూ తెలంగాణ రాష్ట్రం గుర్తింపు తెచ్చుకుందన్నారు. కరోనా కష్టకాలంలో ఫార్మసిస్టులు అసమాన సేవలు అందించారని, అవిశ్రాంతంగా శ్రమించారని అన్నారు. హైదరాబాద్ పేరుచెబితే బిర్యానితో పాటు బయో ఫార్మాకు ప్రసిద్ది అని చాటుతున్నామని అన్నారు. సుగంధ ద్రవ్యాలు ఎగుమతి చేసే స్థాయి నుంచి జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తే ద ృఢమైన ప్రపంచాన్ని నిర్మించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవణాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఐపిసిఏ అధ్యక్షుడు బండి పార్థసారధి రెడ్డిలతో పాటు పలు ఫార్మా సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో పాత టైంటేబుల్‌నే అమలుచేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాల్లో నూతనంగా ప్రవేశ పెట్టిన టైం టేబుల్‌ను మార్చాలని పీఆర్‌జీటీఏ డిమాండ్ చేసింది. ఉత్తమ ఫలితాలను ఇచ్చిన పాత టైం టేబుల్‌నే అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొత్త టైం టేబుల్‌ను మార్చి.. పాత టైం టేబుల్‌ను కొనసాగించేలా చూడాలని నప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేయడం కోసం శుక్రవారం సచివాలయానికి వెళ్లగా సీఎస్ అందుబాటులో లేకపోవడంతో.. ఓఎస్‌డీకి వినతిపత్రం అందజేసినట్టు పీఆర్‌జీటీఏ నాయకులు తెలిపారు. ఇటీవల అన్ని గురుకులాలకి ప్రకటించిన కామన్ టైం టేబుల్‌లో శాస్త్రీయత లోపించిందని నాయకులు అన్నారు. కొత్త టైం టేబుల్ కారణంగా విద్యార్థులు మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. గురుకులాల్లో విద్యార్థులకి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన పాత టైం టేబుల్‌ను మార్చి.. నూతన టైం టేబుల్ ద్వారా ప్రయోజనం ఏమీ లేదని తెలిపారు. పాత టైం టేబుల్‌నే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టైం టేబుల్‌ను మార్పు చేయకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని సంఘం నాయకులు తెలిపారు.

## సిఐపై అట్రాసిటీ కేసు

### నలుగురు కానిస్టేబుళ్లనూ వేటాడుతున్న దురదృష్టం

### శ్రీనివాస్ ఆరోగ్యంపై క్షణక్షణం ఉత్కంఠ

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్న ఎపిసోడ్ లో ఈరోజు మరో ఆసక్తికర మలుపు. ఆయన సతీమణి కృష్ణవేణి.., సిఐ జితేంద్రరెడ్డి, కానిస్టేబుళ్ళు శేఖర్, శివనాగరాజు, సుబానీ, సన్యాసినాయుడు, లపై హైద్రాబాద్‌లో జీరో ఎఫ్ఐఆర్ కింద ఫిర్యాదు చేశారు. తన భర్త ఈ దుస్థితికి రావడానికి పై వాళ్ళే కారకులని, దళిత జాతుల్లో పుట్టిన పాపానికి, అడుగడుగునా వీళ్ళ అగ్రకుల అహంకారం మా కుటుంబాన్ని కాటేసిందని, శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డానికి కేవలం వీళ్ళ వేధింపులేనని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. ఈ నేపథ్యంలో జీరో ఎఫ్ఐఆర్ నెంబర్: 06/2024 అండర్ సెక్షన్ 3(1) (ఎ)(ఎస్), 3(2)(ఆర్ఎ) ఆఫ్ ఎస్‌సి/ఎస్‌టి (పిఓఎ) ఎమెండ్‌మెంట్ ఎక్ట్-2015, 306, 511 రెడ్‌విత్ 34ఐపిసి ప్రకారం హైద్రాబాద్ మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో మునుముందు ఈ దుర్ఘటన ఇంకెన్ని అనర్థాలు చూపిస్తుందోనని పోలీస్ శాఖతో సహా అందరూ ఆందోళన పడుతున్నారు. తాజా పర్యవసానంతో గడచిన నాల్గురోజులుగా అశ్వారావుపేట పిఎస్‌లో నిశ్శబ్దం ఆవరించి ఉన్నది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఎవ్వరిలోనూ సంతోషం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే యంత్రాంగం షాక్‌లో ఉన్నది. దానికితోడు చికిత్స పొందుతున్న ఎస్ఐ ఆరోగ్య పరిస్థితి క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నది. ఏ మెసేజ్ వచ్చినా అందరూ ఉలిక్కిపడి చూస్తున్నారు. ఎంత విషయంగా ఉందని వార్తలు వస్తున్నా ఏదో అద్భుతం జరిగి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలనే సమాజమంతా కోరుతున్నది.

# 'ధరణి'పై త్వరలో నివేదిక

## రెవెన్యూశాఖకు కమిటీ ఇప్పటికే పలు సూచనలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భూ సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారానికి సూచ నలు ఇచ్చేందుకు ఐదుగురు సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ త్వరలో సిఎం రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే భూ సమస్యలపై రెవెన్యూ శాఖకు కమిటీ పలు సూచనలు చేసింది. ఇక శాశ్వత పరిష్కారాల్లో భాగంగా పోర్టల్‌లో సమూల మార్పులు చేయడం ఒక్కటే మిగిలిఉందని రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ధరణి కమిటి భూ సమస్యల పరిష్కారంపై పలు మార్లు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి అధ్య యనం చేసింది. కమిటీ గుర్తించిన అంశాలతో కూడిన నివేదికను కొద్ది రోజుల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమోదంతో సిఎం రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు తెలిసింది.

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్‌తో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వీటిని పరిష్కరించేందుకు ఐఎఎస్ అధికారుల కమిటీలతో పాటు మంత్రివర్గ ఉప సంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. అవి చేసిన సూచనలను అమలు చేయడంలో క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తాయి. దీంతో పాత సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ధరణి పోర్టల్‌కు సంబంధించిన చట్టం, సాంకేతిక అంశాలకు సంబంధించిన మూలాల్లోనే అసలు సమస్య ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ధరణి కమిటీని ఏర్పాటు చేసింది. వక్ఫ్, దేవాదాయ, అటవీ శాఖకు సంబంధించిన భూములు, ప్రభుత్వ భూముల వివరాలతో ధరణిలోని డేటాను స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ వద్ద ఉన్న నిషేధిత భూముల జాబితాలోని సమాచా రంతో పోల్చి చూడగా భూముల సమాచారంలో భారీగా వ్యత్యాసం ఉందని గుర్తించారు. దీంతో పాటు ధరణి డేటాలో మార్పులకు వీలు కల్పించే చట్టం నిబంధనలపై సైతం అధ్యయనం చేశారు.

ధరణి పోర్టల్ సాఫ్ట్‌వేర్ నుంచి నిర్వహణ వరకు సరైన విధానాలు లేవని గుర్తించారు. తాజాగా, కొత్త రెవెన్యూ చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా, ధరణి పోర్టల్‌లోనూ మార్పులు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. పోర్టల్ నిర్వహణను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలన్న ఆలోచన కూడా ఉంది. త్వరలో జరుగనున్న శాసనసభ సమావేశాలలో దీనిపై బిల్లు పెట్టేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిసింది.

## చౌటుప్పల్‌లో కొత్త ఎస్‌బిఐ లైఫ్ శాఖ

### ప్రారంభించిన రీజినల్ డైరెక్టర్ అభిషేక్

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** అత్యంత విశ్వసనీయ సంస్థ ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్యకలాపాలను మరింత విస్తృత పరుస్తోంది. వినియోదారులకు ఈ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి పెట్టిన సంస్థ అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో కొత్త శాఖను ప్రారంభించింది. ఆ సంస్థ హైదరాబాద్ రీజనల్ డైరక్టర్ అభిషేక్ మంజుదార్ శుక్రవారం ఈ శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని శాఖల ఏర్పాటుతో బీమా ఉత్పత్తులు, సేవలు సులభతరం చేయడం జరిగిందన్నారు. ఖాతాదారులలో సత్‌సంబంధాలను ఏర్పరచుకోవడానికే కాకుండా సమగ్రమైన ఆర్థిక ప్రణాళికను రూపొందించుకునేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. రక్షణ పాలసీల అవసరం, ప్రాధాన్యతను మరింత మంది వినియోగదారులు గుర్తిస్తున్న నేపథ్యంలో వారి అవసరాలను తీర్చే విధంగా అందుబాటులో ఉండటం కీలకంగా మారుతోందని చెప్పారు. 2047 నాటికి అందరికీ బీమా అనే ఐఆర్‌డీఏఐ లక్ష్య సాధనకు తోడ్పడగలవని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానికులు బీమాను సులభతరంగా పొందేందుకు పటిష్టమైన సాంకేతికత, సర్వీస్ మౌలికసదుపాయల దన్నుతో వివిధ ఉత్పత్తులు, సర్వీసులతో పాటు, పాలసీ సర్వీసింగ్, రెన్యువల్స్, క్లైమ్‌లకు సంబంధించిన సమస్యల పరిష్కారం వంటి సేవలు ఈ కొత్త శాఖల ద్వారా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వంశీధర్‌రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులు, శైవక్షేత్రాలు, జలపాతాలకు నిలయం

## నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటక కేంద్రంగా మారుస్తాం

## టూరిజంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి

## మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి



ఫరహాబాద్ వ్యూ పాయింట్‌ను వీక్షిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 5, ప్రభాతవార్త:** నల్లమల్ల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు, శైవక్షేత్రాలకు, జలపాతలకు నిలయమై భక్తుల,ప్రయాణీకులకు కనువిందు చేసేలా దట్టమైన అటవీ ప్రాంతం ప్రతినిత్యం ఆహ్లాదకరంగా మారుతుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల ప్రాంతంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల బృందంతో కలిసి ఉమా మహేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రులు, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. రంగాపూర్ నిరంజన్‌షా వలీ దర్గాలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గాపై చద్దర్ ఘటించారు. అనంతరం నల్లమల్ల ప్రాంతంలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నల్లమల్ల అటవీప్రాంతాన్ని దేశ, విదేశీయుల పర్యాటకులను మెప్పించే దిశగా నల్లమల్లలో హెకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పర్యటించారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామ శివారులో ఉన్న చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి 350 మొక్కలను నాటారు. భౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు, ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి నల్లమల్ల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్‌ను సందర్శించారు. నల్లమల్ల అటవీప్రాంతంలో అంత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశ పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణాను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధితో పాటు తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వారు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

కొన్ని దేశల్లో వనరులు లేనప్పటికి పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యాధునిక వనరులు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు నల్లమల్ల స్టడీ టూర్‌ను నిర్వహిస్తున్నామని మంత్రులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంపద కళలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని వారు అన్నారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతన కట్టడాలు, కొండలు, గుట్టలు, దేవాలయాలు, కళ సంపద ఉన్నాయని, పర్యాటకులను రప్పించే ప్రదేశాలు ఎన్నో ఉనా న్నయని, పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, దీంతో రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందన్నారు. టూరిజం, ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ అడవుల్లోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగ ఆయా ప్రదేశాలను అభివృద్ధి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

## సామాజిక ఆర్థిక కులగణన కార్యాచరణ ప్రణాళిక అందజేయాలి

### జాతీయ బిసిదళ్ అధ్యక్షుడు డి.కుమారస్వామి

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 2, ప్రభాతవార్త :** త్వరలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే సామాజిక ఆర్థిక కులగణనకు సంబంధించి



డా. వకుళాభరణానికి వినతిపత్రం సమర్పిస్తున్న కుమారస్వామి, సుధాకర్‌గౌడ్, బాలయ్య, నరహరి, ఉమేష్, వెంకటరమణ తదితరులు

కార్యాచరణ ప్రణాళికను వెంటనే పూర్తిచేసి ప్రభుత్వానికి అందజేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావును జాతీయ బిసిదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం ఆయన కార్యాలయంలో శుక్రవారం ఒక వినతిపత్రం సమర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ కులగణన చేపట్టాలని చాలాకాలంగా బలహీనవర్గాలు కోరుతున్నాయన్నారు. కులగణనకు కావాల్సిన మెథడాలజీ, ప్రశ్నావళి రూపకల్పన చేసి తమకు అందజేయాలని బిసి కమిషన్‌ను ప్రభుత్వ కోరినందున బిసి కమిషన్ త్వరితగతిన యాక్షన్ ప్లాన్‌ను పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదించాలని తమ ప్రతినిధుల బృందం కమిషన్ ఛైర్మన్ వకుళాభరణంను కోరినట్లు, ఆయన సానుకూలం స్పందించినట్లు వివరించారు. ఈ భేటీలో కమిషన్ సభ్యుడు సిహెచ్.ఉపేంద్ర, పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్, ప్రొఫెసర్ బాలయ్య, నరహరి, ఉమేష్, వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో బాలికపై అత్యాచార యత్నం

### నిందితుడిపై అత్యాచారం, ఫోక్సో కింద కేసు నమోదు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మైనర్ బాలికలపై అత్యాచార యత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి...ఇటీవల మైనర్ బాలికపై రాష్ట్రంలో జరిగిన అత్యాచార యత్నం ఘటనలను ప్రజలు మరువకముందే రాష్ట్రంలో ఏదో ఓ చోట పునరావృతం అవుతుండటం శోచనీయం. కామాంధుల దాహానికి అభం శుభం తెలియని చిన్నారులు బలిపశువులవుతున్నారు.. ఓ ఐదేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెంల్లా ఇల్లెందు మండలం రాఘబోయన గూడెం పంచాయతీ పరిధిలోని ఓ తండాలో జరిగింది. ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండలంలోని రాఘబోయిన గూడెం పంచాయతీ పరిధిలోని ఓ తండాకు చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడినట్లు కేసునమోదైనట్లు తెలిపారు. ఇంట్లో ఆడుకుంటున్న మైనర్ బాలికను తల్లిదండ్రులు లేని విషయాన్ని గమనించి యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడినట్లు తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో, అత్యాచార యత్నం కింద కేసు నమోదు యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్ (గోషామహల్), జులై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2,3 పోస్టులను పెంచి డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని కోరుతూ బిఆర్‌ఎస్‌వి నేత గెల్లు శ్రీనివాస్ ఆద్వర్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కార్యాలయాన్ని ముట్టడించేందుకుగా ప్రయత్నించారు. ప్రక్కనే అధికారపార్టీ కార్యాలయం ఉండటంతో పోలీసులుముందుజాగ్రత్త చర్యగా పోలీసు బలగాలను మోహరింప చేశారు. నిరుద్యోగ ఐకాస ఆద్వర్యంలో ఆందోళన చేపట్టింది. డిఎస్సీని మూడునెలల పాటు వాయిదా వేయాలని కోరుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు నిరుద్యోగులు గ్రూపులుగా విడిపోయారు. అక్టోబర్‌మాసంలో 25వేల పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించాలని నినాదాలు చేశారు. పోలీసులు అటు తాజ్‌ఐలాండ్, ఇటు ఎంజెమార్కెట్, జనసమితి కార్యాలయం, బిజెపి కార్యాలయ వరకు పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. నిరుద్యోగులు ఎక్కడి నుంచి వచ్చిన టిఎస్‌పిసి కార్యాలయాన్ని ముట్టడిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులకు నిరుద్యోగులు చెమ్మటలు పట్టించారు. ఎంజెమార్కెట్‌లోకి నిరుద్యోగులు ఉన్నారని తెలుసుకుని పోలీసులు అందులోకి చొరబడి నిరుద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను ఉరుకులు, పరుగులు పెట్టడం కనిపించింది. అడుగడుగునా సాయుధ పోలీసుబలగాలు, టాస్క్‌ఫోర్సు, సెంట్రల్‌జోన్ పోలీసులు రంగంలోకి దిగారు. ఏ వైపునుంచి నిరుద్యోగులు తరలివస్తారో అర్థం కాని పరిస్థితి పోలీసులకు కనిపించింది. కార్యాలయం వద్దకు వచ్చిన వారిని అదుపులోకి తీసుకుని పోలీసు వ్యాన్‌లో తరలించడం కనిపించింది. అంతకు ముందు బిఆర్‌ఎస్‌వి నేత గెల్లు శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం 5గంటల వరకు ఎంజెమార్కెట్ నుంచి మొదలుకుని, నాంపల్లి తాజ్‌ఐలాండ్, బిజెపి కార్యాలయం, కాంగ్రెస్ అధికార పార్టీ కార్యాలయం వరకు పోలీసులు బందోబస్తు చేశారు.

# 'జనక అయితే గనక' టీజర్

దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న సినిమాలు కంటెంట్ పరంగా కొత్తగా ఉండటం, ఆడియెన్స్ ఆకట్టుకుంటూ ఉండటం గమనిస్తూనే ఉన్నాం. ఈబ్యానర్ పై వచ్చిన బలగం ఎంత సెన్సేషనల్ సక్సెస్‌ను సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. లవ్ మీ వంటి డిఫరెంట్ లవ్ స్టోరీ తర్వాత ఈ బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. అల్రెడీ ఇప్పటి వరకు వదిలిన ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా టీజర్ చిత్ర యూనిట్ వదిలింది. డార్లింగ్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ టీజర్‌ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. 'ఆ ఒక్క నిర్ణయం నా లైఫ్‌ను మార్చేసింది'.. నేను ఒకవేళ తండ్రినైతే.. నా పెళ్లాన్ని సిటీలో ఉన్న బెస్ట్ హాస్పిటల్స్‌లో చూపించాలి.. నా పిల్లల్ని బెస్ట్ స్కూల్‌లో చేర్పించాలి.. మంచి ఎడ్యుకేషన్ ఇప్పించాలి.. బెస్ట్ జీవితాన్ని ఇవ్వాలి.. బెస్ట్ ఇవ్వలేనప్పుడు పిల్లల్ని కనకూడదు.. అలాగే డైలాగ్స్.. హీరో ఫ్రస్టేషన్, మిడిల్ క్లాస్ లైఫ్ కష్టాలను ఎంతో ఫన్నీగా చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ ఇలా అన్ని అంశాలు సరైన పాళ్లలో ఉన్నాయని ఈ టీజర్ చూస్తే తెలుస్తోంది. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ, విజయ్ బుల్గానిన్ సంగీతం టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ మూవీని త్వరలోనే రిలీజ్ చేయబోతున్నారు.



నటీనటులు: సుహాస్, సంగీత్, రాజేంద్రప్రసాద్, గోపరాజు రమణ తదితరులు.
సాంకేతిక బృందం: బ్యానర్: దిల్‌రాజు ప్రొడక్షన్స్, సమర్పణ: శిరీష్, నిర్మాతలు: హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి
రచన అండ్ దర్శకత్వం: సందీప్ బండ్ల, సంగీతం: విజయ్ బుల్గానిన్, డీఓపీ: సాయి శ్రీరామ్, ఎడిటర్: కోదాటి పవన్‌కళ్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: అరసవిల్లి రామ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్: భరత్‌గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అకుల్ పిఆర్ఓ: వంశీ కాకా.

# 'తిరగబడరసామీ'తో తెలుగులో పరిచయం

**హీరోయిన్ మాల్వి మల్హోత్రా**

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వీమల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్ ట్రైలర్ పాటలకు రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మాల్వీమల్హోత్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ముందుగా మీ గురించి చెప్పండి?**
మాది హిమాచల్ ప్రదేశ్. చదువుకోవడానికి ముంబై వెళ్లాను. అక్కడే థియేటర్ ఆర్ట్స్‌లో చేరాను. టీవీ ఇండస్ట్రీ నుంచి నా కెరీర్ మొదలైయింది. తర్వాత ఓ హిందీ ఫిల్మ్ చేసే ఛాన్స్ వచ్చింది. అలాగే ఒక మలయాళం, తమిళ్ సినిమా చేశాను. ఇది తెలుగులో నా మొదటి సినిమా.

**ఈ సినిమాలో మీరు బాలకృష్ణ అభిమానిగా కనిపిస్తారు కదా.. మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**
చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్. చాలా ఎనర్జిటిక్ హైపర్ యాక్టివ్ అమ్మాయిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ కారణంగానే కథ అంతా జరుగుతుంది. ఇందులో ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా వుంటాయి, అలాగే నాకో యాక్షన్ సీక్వెన్స్ కూడా వుంది. అది బాలకృష్ణకి రిలేట్ అయ్యేలా వుంటుంది. బాలకృష్ణ మాట్లాడినప్పుడు ఫిల్టర్ వుండదు. ఆయన మనసులో వున్నది వున్నట్లుగా మాట్లాడేస్తారు. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలాగే వుంటుంది. నా క్యారెక్టర్ విమన్స్‌కి సెల్ఫ్ డిఫెన్స్ ప్రాముఖ్యతని నేర్పించేలా వుంటుంది. తొలి సినిమాలోనే యాక్షన్ సీక్వెన్స్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. బాలకృష్ణ సినిమాలు చూస్తుంటాను. అన్ని ఇండస్ట్రీలలో ఆయనకి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వుంది. ఆయన చాలా సరదాగా వుంటారు. ఆయన గత చిత్రం భగవంత్ కేసరిని చాలా ఎంజాయ్ చేశాను.



**డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి గురించి?**
రవికుమార్ చాలా మంచి విజన్ వున్న డైరెక్టర్. తను ఏదైతే చెప్పారో సరిగ్గా అదే ఎగ్జిక్యూట్ చేశారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**'తిరగబడరసామీ' లో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**
ఇందులో చాలా ఎమోషన్స్, యాక్షన్, డ్రామా, రోమాన్స్, ఫన్ ఇలా ఎలిమెంట్స్ వున్నాయి. ముఖ్యంగా రాజ్ తరుణ్‌కి క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంటుంది. సైలెంట్‌గా మొదలై వైలెంట్‌గా మారే క్యారెక్టర్. ఆడియన్స్ ఎంజాయ్ చేసే అన్నీ ఎలిమెంట్స్ ఇందులో వున్నాయి.

**నిర్మాత మల్కాపురం శివకుమార్ గురించి?** శివ వెరీ నైస్ పర్సన్. ఫ్యామిలీ పర్సన్‌లా వుంటారు. వాళ్ల అమ్మాయి నేను మంచి ఫ్రెండ్స్ అయి పోయాం. నన్ను తెలుగు సినిమాకి పరిచయం చేసినందుకు ఆయని రుణపడి వుంటాను.

**హీరో రాజ్ తరుణ్ గురించి?**
రాజ్ తరుణ్ చాలా నైస్ పర్సన్. సెట్స్‌లో చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం నైస్ ఎక్స్‌పీరియన్స్.

**జెబి మ్యూజిక్ గురించి?** చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. నేపథ్య సంగీతం కూడా సీన్స్ ఎలివేట్ చేస్తోంది.

**మకరంద దేశ్‌పాండేతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** ఆయన గ్రేట్ యాక్టర్. చాలా వినయంగా వుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**తెలుగు సినిమాలు చూస్తుంటారా? ఎవరి సినిమాలో పార్ట్ అవ్వాలని కోరుకుంటారు?**
చూస్తాను. బొమ్మరిల్లు, ఏం మాయ చేశావా నా ఫేవరేట్ ఫిలిమ్స్. రీసెంట్‌గా బేబీ సినిమా చూశాను. రాజమౌళి సినిమాలంటే చాలా ఇష్టం. ఆయన సినిమాలో పార్ట్ కావడం నా కల. అలాగే మణిరత్నం సార్‌తో కూడా కలిసి పనిచేయాలని వుంది.

**టాలీవుడ్‌లో మీ ఫేవరేట్ హీరో?** అందరు హీరోలుఇష్టమే. అయితే ఒక థియేటర్ ఆర్టిస్ట్‌గా యాక్టర్ కళ్లలో డెప్త్ గురించి మాట్లాడుకుంటే నాని పేరు చెప్తాను. తన కళ్లతో అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్, ఎమోషన్స్ పలికించే యాక్టర్ తను. తనతో వర్క్ చేయడానికి ఇష్టపడతాను. అలాగే మహేష్ బాబు, అడివిశేష్ అంటే ఇష్టం.

**ఎలాంటి సినిమాలు చేయడాని కోరుకుంటారు?**
అన్ని జోనర్స్ ఇష్టమే. అయితే కథలో ప్రాధాన్యత వున్న పాత్రలు చేయడానికి ఇష్టపడతాను.

# స్ట్రీమింగ్‌కు 'బహిష్కరణ'

యాబైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ5, పిక్చల్ పిక్చల్ ఇండియా బ్యానర్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జులై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ క్రమంలో మీడియాతో 'బహిష్కరణ' యూనిట్ ముచ్చటించింది. హీరోయిన్ అంజలి, దర్శక, నిర్మాతలు చెప్పిన విశేషాలివే..
పిక్సెల్ పిక్చర్స్‌పై. లి. అధినేత, నిర్మాత ప్రశాంతి మలిశెట్టి..'జీ5తో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. జీ5తో మాకు లోకల్ కథలను గ్లోబల్ వైడ్‌గా చెప్పగలమనే నమ్మకం ఏర్పడింది. అంజలి ఇది వరకెన్నడూ చేయనటువంటి, పోషించనటువంటి పాత్రలో కనిపిస్తారు. మా దర్శకుడు ముఖేష్ ప్రజాపతి, అసాధారణమైన కథతో, ఎంతో లోతైన ఎమోషన్స్‌తో మరెంతో ఉద్వేగభరితమైన వెబ్ సిరీస్‌నుతెరకెక్కించారు. పిక్సెల్ పిక్చర్స్‌లో కంటెంట్ కింగ్.. కాంటెక్స్ట్ గాడ్ అని నమ్ముతాం. మన సమాజంలోని వాస్తవికతలను, పరిస్థితులను ప్రతిబింబేలా ఈ సిరీస్ ఉండనుంది. జీ5 వంటి జాతీయ ప్లాట్‌ఫాంలలో ప్రాంతీయ కంటెంట్‌లకు ప్రాధ్యాన్యత పెరిగింది. మా సిరీస్ దేశ వ్యాప్తంగా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నామని అన్నారు. అంజలి మాట్లాడుతూ, పుష్ప పాత్ర పోషించడం నాకు ఎంతో ఆనందంగాఉంది. ఇప్పటికీ నేను నమ్మలేకపోతున్నాను. కానీ ఈ పాత్రను చేయడంతో నాకు సంతృప్తి కలిగింది. ఒక అమాయకపు వేశ్య నుంచి అన్ని అసమానతలను ఎదుర్కొనేందుకు శక్తి, ధైర్యాన్ని కూడగట్టుకునే స్త్రీ ప్రయాణం ఇందులో అద్భుతంగా ఉంటుంది. పుష్ప అంటే ఓ మిస్టరీ. జీ5 ప్రేక్షకులు ఆమె చేసిన ప్రయాణం, ఆమెలో వచ్చిన మార్పుని చూడాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



దర్శకుడు ముఖేష్ ప్రజాపతి మాట్లాడుతూ, 'బహిష్కరణలో అద్భుతమైన, శక్తివంతమైన కథ, కథనాలున్నాయి. అందులోని ప్రతీపాత్ర, ఆ ఎమోషన్స్ ఎంతో సంక్లిష్టంగా, లోతుగా ఉంటాయి. పుష్పపాత్ర.. కోల్పోవడానికి ఏమీ లేని, జీవితమంటేనే ఇంత అన్యాయంగా ఉంటుందని భావిస్తుంటుంది. అయితే అలా సముద్రంలా ప్రశాంతంగా ఉండే వ్యక్తి జోలికి పోతే వినాశం ఎలా ఎదురవుతుందో చూపించాం. పుష్ప పాత్రలో అనేక లేయర్స్ ఉంటాయి. ఎన్నికష్టాలు వచ్చినా, ఏం జరిగినా కూడా ధైర్యంగా అడుగు ముందుకు వేసి ప్రతీకారాన్ని తీర్చుకుంటుంది. అంజలి తన అసాధారణమైన నటనతో పుష్ప పాత్రకు ప్రాణం పోశారు అన్నారు.

# అక్టోబర్ 10న 'కంగువ' రిలీజ్

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెసీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమాను నైజా ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. ఇటీవల పలు సూపర్ హిట్ చిత్రాలను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'ను నైజా ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ పంపిణీ చేస్తుండటంతో మరింత ఎగ్జైట్‌మెంట్ ఏర్పడుతుంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశపటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న బిగ్గెస్ట్ మూవీగా 'కంగువ' సినిమాపై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



నటీనటులు: సూర్య, దిశాపటాని, యోగి బాబు, బాబీడియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: నిశాద్ యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, యాక్షన్: సుప్రీమ్ సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కథ: శివ, ఆది నారాయణ, పాటలు: వివేక్, మదన్‌కార్కె, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టపిల్లై, కాస్టూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏజే రాజా.

# బ్లాక్ బస్టర్ సక్సెస్ 'అరి'

మైథాలజీ ఇప్పుడుసక్సెస్ ఫుల్ ట్రెండ్‌గా మారింది. పురాణాలు, ఇతిహాసాలు, దైవిక అంశాలతో కూడిన సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ అవుతున్నాయి. ఈ ట్రెండ్ పాన్ ఇండియా స్థాయిలో ప్రతి చిత్ర పరి శ్రమలోనూ కనిపిస్తోంది. కార్తికేయ 2, హనుమాన్, కాంతార, ఓ మైగాడ్ సినిమాలు మైథాలజీ, దేవుడి నేపథ్యంతో ఘనవిజయాలు అందుకున్నాయి. రీసెంట్‌గా మహాభారత ఇతిహాసాన్ని, అందులోని పాత్రలను బ్యాక్ డ్రాప్‌గా తీసుకున్న ప్రభాస్ కల్కి 2898 ఎడి సినిమా కూడా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదే క్రమంలో అరిషడ్వర్గాలు, శ్రీకృష్ణుడి గొప్పతనం వంటి అంశాలతో తెరకెక్కిన 'అరి'సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అరిషడ్వార్గాలను కాన్సెప్ట్‌గా తీసుకుని ఇప్పటి దాకా ఇండియన్ స్క్రీన్ మీద సినిమా రాలేదు. దీంతో 'అరి' సినిమాపై అందరిలో ఆసక్తి ఏర్పడుతోంది. మైథాలజీ బ్యాక్ డ్రాప్ సూపర్ హిట్ సినిమాల్లాగా 'అరి' మూవీ మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రాన్ని ఆర్‌వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్నారు. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్‌అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. 'పేపర్ బాయ్' చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. 'అరి' మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.



# ఐడల్ సీజన్ 3 చీఫ్ గెస్ట్‌గా విజయ్ దేవరకొండ

గ్రాండ్ గాలా ఎపిసోడ్స్‌తో తెలుగు రియాల్టీ షోలలో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసిన తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3 ఇప్పుడు ఎంటర్‌టైన్మెంట్‌ని రెట్టింపు చేస్తూ ఆడియన్స్ అలరించడానికి సిద్ధమైయింది. ఈ వారం ఎపిసోడ్స్‌కి స్పెషల్ గెస్ట్‌గా 'కల్కి 2998ఏ.డీ'లో అర్జునుడిగా కనిపించి సరికొత్త చరిత్ర సృష్టించిన యూత్ సెన్సేషన్, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ వస్తున్నారు. విజయ్ ఎలక్ట్రిఫైయింగ్ ప్రజెన్స్‌తో కూడిన ప్రోమో ఇప్పుడు సోషల్ మీడియాలో తుఫాన్‌గా మారింది. 'ఈ షోకి రావడం చాలా ఆనందంగా వుంది ఆహా మన ప్లాట్ఫామ్. మన తెలుగు కంటెస్టెంట్స్‌కి సపోర్ట్ ఇవ్వాలి, మీ జర్నీలో వుండాలని వచ్చాను' అని ప్రమోలో చెప్పారు విజయ్. విజయ్ షోకి రావడంతో ఈ వారం ఎపిసోడ్స్ డబుల్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉండబోతున్నాయని అర్ధమౌతోంది. టీజర్‌లో చూపించిన గ్లింప్స్ ఎపిసోడ్‌పై చాలా క్యురియాసిటిని పెంచాయి. ఈ వారం నుంచి ఓటింగ్ కూడా స్టార్ట్ కాబోతోంది.
హైలీ యాంటిసిపేటేడ్ తెలుగు ఇండియన్ ఐడల్ 3 ఆహాలో ప్రతి శుక్రవారం, శనివారం రాత్రి 7 గంటలకు ప్రసారం అవుతుంది.




# 'సరిపోదా శనివారం' సెకండ్ లుక్ రిలీజ్


'సరిపోదా శనివారం' మేకర్స్ ఇప్పటి వరకు రిలీజ్ చేసి న ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ సూర్య అకా నేచురల్ స్టార్ నానిని ఎగ్రెసివ్ కుర్రాడిగా ప్రజెంట్ చేసింది. అయితే తను శనివారాల్లో మాత్రం వైలెంట్‌గా ఉంటాడు మిగతా రోజులలో సూర్య కొత్త డైమన్షన్‌ని ప్రెజెంట్ చేస్తూ సెకండ్ లుక్‌ను రిలీజ్ చేశారు.
నాని ఈ పోస్టర్‌లో బాయ్ - నెక్స్ట్- డోర్ అవతార్‌లో బైక్ నడుపుతూ చిరునవ్వుతో కనిపిం చారు. ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్‌లో సూర్య కనిపిం చిన తీరుకు ఇది కంప్లీట్ డిఫరెం ట్‌గా వుంది. ఈ యూనిక్ అడ్రినలిన్‌తో నిండిన అడ్వం చర్‌లో క్యారెక్టర్‌కి డిఫరెంట్ షెడ్స్ వున్నాయి. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు వస్తారు.
డివివి ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ నటిస్తుండగా, ఎస్‌జె సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డీవోపీ కాగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.



ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.
నటీనటులు: నాని, ప్రియంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయికుమార్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వివేక్ ఆత్రేయ, నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ : మురళి జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్.



# చర్మ సంరక్షణ జాగ్రత్తలు !



చర్మ సంరక్షణ విషయంలో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్యనికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్ల తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే - బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయులు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.



- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. □

# పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దుతూ..

ఇంట్లో పాతబడిపోయిన ప్రతిదీ వృథాగానే పరిగణిస్తాంజ ఫర్నిచర్‌తో సహా! కొంతమంది వీటిని తక్కువ ధరకు అమ్మేసి కొత్తవి కొనుగోలు చేస్తే.. మరికొందరు పాతవి మాకెందుకులే అన్నట్లుగా బయటపడేస్తుంటారు. ఇలాంటి ఫర్నిచర్ పీసెస్ కొన్నిసార్లు రోడ్డు పక్కన కూడా దర్శనమిస్తుంటాయి. దీనివల్ల చెత్త పేరుకుపోవడంతో పాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందని నగ్రహించిన ఓ అమెరికన్ మహిళ ఓ అద్భుతమైన ఆలోచన చేసింది. పాత ఫర్నిచర్‌ని సేకరించి.. వాటిని రీసైక్లింగ్ చేసి కొత్త హంగులద్దుతోంది. వీటిని విక్రయిస్తూ నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. అటు వృథాను అరికడుతూనే ఇటు ఎకో-ఫ్రెండ్లీగా ఉండడం మంచి ఆలోచన అందరికీ నచ్చేస్తోంది. సోషల్ మీడియాలోనూ నెటిజన్ల ప్రశంసలందుకుంటోంది.

32 ఏళ్ల మోలీ హ్యారిన్ ప్రస్తుతం ఇద్దరు పిల్లలు తల్లి. అమెరికాలోని 'ఐవా' రాష్ట్రంలో నివసించేదామె. ఇల్లాలిగా, అమ్మగా తన బాధ్యతలు నిర్వర్తించేది. అయితే కొన్ని నెలల క్రితం ఆమె భర్తకు ఫ్లోరిడాలో ఉద్యోగం రావడంతో.. మోలీ కుటుంబం అక్కడికి మకాం మార్చింది. అక్కడ ఫెర్నాండినా బీచ్‌ను అనుకొని ఉన్న ఓ ఇంటిని కొనుగోలు చేసింది. ప్రస్తుతం మోలీ కుటుంబం ఈ ఇంట్లోనే నివసిస్తోంది.

**ఆ ఆలోచనతోనే!......** అయితే మోలీకి ఏదైనా కొత్తగా చేయాలన్న ఆసక్తి ఎక్కువ. కానీ ఇన్నేళ్లూ పిల్లల బాధ్యతల్లోనే నిమగ్నమైన ఆమె.. వారికి స్కూలుకెళ్లే వయసు రావడంతో తన అభిరుచిపై దృష్టి పెట్టాలనుకుంది. అంతేకాదు.. తాను చేసే పని వృథాను అరికట్టేలా, పర్యావరణహితంగా ఉండాలనుకుందామె. ఇదే తనతో ఫర్నిచర్ రీసైక్లింగ్ వ్యాపారం ప్రారంభించేలా చేసిందంటోంది మోలీ. ఫ్లోరిడాకొచ్చాకా.. నేను గుర్తించిన అంశాల్లో ఫర్నిచర్ వృథా ఒకటి. చాలామంది తమ ఇంట్లో పాతబడిపోయిన ఫర్నిచర్‌ను వీధుల్లో పడేయడం చూశా. వాటిలో విరిగిపోయిన బుక్‌షెల్ప్, డ్రస్సింగ్ టేబుల్..వంటి పెద్ద వస్తువులు కూడా ఉన్నాయి. కొంతమంది చిన్న డ్యామేజ్ ఉన్నా వాటిని పక్కన పడేసేవారు. దీనివల్ల వృథా పెరిగిపోవడంతోపాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందన్న విషయం నాకు అర్థమైంది. అందుకే వీటిని రీసైక్లింగ్ చేసి.. కొన్ని మరమ్మతులు చేసికొత్తవాటిలా మార్చాలన్న నిర్ణయానికొచ్చా. అయితే నా పిల్లల పసి వయసులో ఉన్నప్పుడు.. ఖాళీ సమయాల్లో పిల్లలకు సంబంధించిన కొన్ని అలంకరణ వస్తువుల్ని ఇలాగే కొత్త వాటిలా మార్చి విక్రయించేదాన్ని. ఆ ఆలోచనతోనే పెద్ద పెద్ద ఫర్నిచర్ పీసెస్‌కూ హంగులద్దాలన్న ఆలోచన వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాపారం ప్రారంభించింది.



మొదట్లో ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురైనా.. ఆ తర్వాత నిలదొక్కుకోగలిగాను. ప్రస్తుతం నా వ్యాపారం నాకు సంతృప్తినిస్తోంది. కుటుంబానికి అదనపు ఆదాయంగానూ ఉపయోగపడుతోంది. ఇక మరోవైపు నా పిల్లలకూ తగిన సమయం కేటాయించగలుగుతున్నా. అంటోన్న మోలీ.. తాను రీవ్యాంప్ చేసిన ఫర్నిచర్‌ను తన వెబ్‌సైట్ వేదికగా, సోషల్ మీడియాలో విక్రయిస్తూ నెల తిరిగే సరికి రూ. లక్షన్నర వరకు సంపాదిస్తోందట!

**ఏదీ అసాధ్యం కాదు !.....** పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దుతూ లక్షలు సంపాదిస్తోన్న మోలీ.. ఈ వ్యాపారం అంత కష్టమైంది కాదని, అలాగని సులభమూ కాదంటోంది. కొన్ని పనులు సులభంగా పూర్తవ్వచ్చు. మరికొన్ని కఠినంగా ఉండచ్చు. కానీ అసాధ్యమైతే కాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్ కూడా అంతే! కొన్ని పీసెస్‌కు కొత్త హంగులద్దడం సులభంగా పూర్తవుతుంది. మరికొన్ని కష్టంగా అనిపిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి పాత ఫర్నిచర్‌కే ఆధునిక హంగులద్దుతూ మరింత కొత్తగా మార్కెట్లోకి తీసుకురావాలనుకుంటున్నా. అలాగే ప్రస్తుతం మేము ఉంటోన్న ఇంట్లోనూ కొన్ని మార్పులు చేర్పులు చేయాలి. వాటి పైన నా దృష్టి సారిస్తా. అంటోంది మోలీ. ఇలా ఆమె రీసైక్లింగ్ చేసిన ఫర్నిచర్ వస్తువులు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తన సృజనాత్మకతను చూసి చాలామంది నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తద్వారా అమెరికా వ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగానూ మోలీ గుర్తింపు సంపాదించుకుంది.

**సొంతంగా నేర్చుకున్నా......** ఏ పని మొదలుపెట్టినా అందులో నైపుణ్యాలు గడిస్తేనే రాణించగలం. కానీ ఫర్నిచర్‌ను కొత్తవాటిలా మార్చే విషయంలో ఎలాంటి నైపుణ్యాలు, మెలకువలు తెలియకపోయినా.. తనదైన సృజనాత్మకతతో వాటికి హంగులద్దుతోంది మోలీ. 'పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దాలన్న ఆలోచన వచ్చిందే తడవు. దీనిపై చిన్న పాటి అధ్యయనం చేశా. యూట్యూబ్‌లో వీటికి సంబంధించిన కొన్ని ట్యుటోరియల్ వీడియోలు చూసి.. రీవ్యాంప్‌కు సంబంధించిన ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. 200 డాలర్లు (సుమారు రూ.16 వేలు) ఖర్చు చేసి శాండర్, స్ప్రేయర్, డ్రిల్ మెషీన్.. వంటివి కొనుగోలు చేశా. వీటి సహాయంతో డ్యామేజ్ అయిన ఫర్నిచర్ ఉత్పత్తుల్ని రిపేర్ చేస్తూనే.. పాత వాటికి కొత్త హంగులద్దుతున్నా.. వీటికి ఆధునికత తీసుకొచ్చేందుకు సొంత సక్రియేటివిటీతో పలు యాక్సెసరీస్‌నీ జోడిస్తున్నా. ఇలా నేను సేకరించిన పాత ఫర్నిచర్ వస్తువుల్లో సెకండ్ హ్యాండ్ ధరకు కొన్నవి కొన్నైతే.. రోడ్డు పక్కన పడేసినవి మరికొన్ని! వీటికి అవసరమైన మరమ్మతుల్ని బట్టి.. ఒక్కో ఫర్నిచర్ పీస్‌కు కొత్తదనం తీసుకురావడానికి కనీసం ఒక రోజు నుంచి గరిష్టంగా వారం రోజుల సమయం పడుతుంది.

**ఆన్‌లైన్‌లో పాఠాలు..** పాత ఫర్నిచర్‌ను కొత్త వాటిలా మార్చే క్రమంలో తాను తీసిన వీడియోల్ని సోషల్ మీడియా, యూట్యూబ్‌లలో పోస్ట్ చేస్తూ.. నెటిజన్లనూ ఈ దిశగా ప్రోత్సహిస్తోందామె. అంతేకాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్, ఇంటి అలంకరణ.. తదితర అంశాలో చిట్కాల్నీ అందిస్తోంది మోలీ. ఇలా ఆమె వద్ద మెలకువలు నేర్చుకున్న కొందరు మహిళలు. తమ ఇంట్లోని పాత ఫర్నిచర్‌ని తామే స్వయంగా కొత్తవాటిలా మార్చుకోవడం మొదలుపెట్టారు. మరికొందరు ఇలాంటి వ్యాపారం కూడా ప్రారంభించారు. ఇలా పరోక్షంగా తోటి మహిళల్లో వ్యాపార మెలకువలూ నేర్పుతోన్న మోలీ.. గతంలో తన భర్త ప్రారంభించిన ఇంటి పునర్నిర్మాణానికి సంబంధించిన వ్యాపారంలోనూ తన వంతుగా సహాయం చేసింది. □

# శారీనే స్టయిల్ మారింది !



ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.










# అనుకోని ఆవిష్కరణ



పుల్ల ఐస్‌ని ఎంతో ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదొకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటలో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచి వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్ని తీయ బోతే..కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టారు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్ పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు. □

## ఆరోగ్య భాగ్యం

# ఆకలి



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆకలి మనుష్యుల జీవధర్మం.** ఆకలి అంటే ఏదైనా తినాలి అనిపించే భావన. ఆకలి అనేది మనిషి ఆరోగ్యానికి ఒక సంకేతం. ఆకలి మరియు కడుపు నిండినట్లు సంతృప్తిని, తిన్న ఆహారం యొక్క శక్తి వినియోగాన్ని ఆహారం తీసుకోవడాన్ని మెదడులోని హైపోథాలమస్ గ్రంథితోపాటు జీర్ణకోశంలోని ఎంజైమ్స్, హార్మోన్స్ కాలేయంలోని సైకోజిన్‌స్థాయి, సెన్సరీ నర్వ్ రిసెప్టార్స్‌తో సమన్వయనంగా పనిచేస్తాయి. ఇదంతా ఒక మెకానిజమ్ లాంటిది ఇది వయస్సు,ఎత్తుకి తగ్గట్లు ఆకలి ఉండి, ఆహారం తీసుకోవడం, శరీర బరువు పెరగడం అంతా ఒక నిర్ధిష్ట ప్రాణాళిక ప్రకారం జరుగుతుంది. హైపోథాలయస్‌లో రెండు ప్రక్కలా ఫీడింగ్ సెంటర్ ఆక్టివ్‌గా ఉండి ఆకలిని కల్గిస్తాయి. దీని పై మధ్య భాగంలో కడుపునిండినట్లుండే సంతృప్తి సెంటర్ ఉండి ఫీడింగ్ సెంటర్‌పై ప్రభావం చూపి కంట్రోల్ చేస్తుంది. కణాల్లో గ్లూకోజ్ చేరగానే సంతృప్తి చెందుతుంది. లివర్‌లోని హెపాటిక్ గ్లూకో రెసిప్టర్ న్యూరాన్స్ రక్తంలో గ్లూకోజ్‌ని నియంత్రణ చేయడం వల్ల ఆకలి అవుతుంది. ఆహారంలో క్రొవ్వు పదార్థాల్ని నియంత్రించినపుడు క్రొవ్వు డిపాజిట్స్ తగ్గి బాడీ వెయిట్ ఒకేలాగా ఉంటుంది. అలాగే ఈ స్ట్రోజెన్ హార్మోన్ ఆకలిని తగ్గిస్తుంది. అందుకే గర్భిణీలు, బాలింతలు, మెనోపాజ్ తర్వాత బరువు పెరుగుతారు. టెస్టోస్టిరాన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. హైపోథాలమస్‌లోని గ్రెలీన్ హార్మోన్ ఆకలిని కల్గిస్తుంది. ఆకలికి తిన్న తర్వాత కోలిసిస్టోకినిన్ (సిసికె) హార్మోన్ వల్ల కడుపు నిండినట్లు ఉంటుంది. లెప్టిన్ హార్మోన్ శక్తికి, జీర్ణక్రియకి , అవయావాల పనికి అవసరం. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, క్రొవ్వులు, ఫైబర్, తగిన నీరు, సంతృప్తిగా, నెమ్మదిగా తినడం, రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. ప్రోటీన్, ఫైబర్ తగ్గడం, లైఫ్ స్టయిల్ అలవాట్లు, బిహేవియర్ ప్రాబ్లమ్స్ వల్ల, లెప్టిన్ హార్మన్ వల్ల, పాంక్రియాజ్‌లోని ఇన్సులిన్ హార్మోన్ వల్ల, హార్మోన్ల ఇంబాలెన్స్, పోషకాహార లోపం, అనారోగ్యాలు, నిద్రలేకపోయినా ఆకలిలో హెచ్చు తగ్గులుంటాయి. ఆకలి బాగా పెరిగినా తగ్గినా అనారోగ్యానికి సంకేతం. ఆకలి నియంత్రణ అనేది కాంప్లెక్స్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. ఆకలిలో మార్పులు అనారోగ్యం ప్రారంభ లక్షణాలు కావచ్చు. ఇవి తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. వయస్సు, ఎత్తు, బరువుకి తాకినట్లు తీసుకునే ఆహారం శక్తి వినియోగాన్ని బట్టి ఉంటుంది. దీన్నే బ్యాలన్స్ ఆకలి అంటారు. ఇది ఆరోగ్యవంతుల్లో కన్పిస్తుంది. ఇది టైమ్ ప్రకారం పోషకాహాన్ని సమపాళ్ళలో మితంగా తీసుకోవడం వల్ల జరుగుతుంది. ఆకలి లేకపోవడాన్ని అనాఫేసియా అని, ఆకలి ఎక్కువగా ఉండడాన్ని హైపర్ ఫేసియా అని అంటారు.



**ఆకలి పోటు:** గ్రెలీన్ హార్మోన్ కడుపు ఖాళీ కాగానే సిగ్నల్స్ పంపగానే కడుపులో ఆసిడ్స్ రిలీజ్ అయి జీర్ణాశయ పొరలపై ప్రభావం చూపడం వల్ల, కండరాల సంకోచం వల్ల నొప్పి వస్తుంది. దీన్నే హంగర్ పెయిన్ లేదా ఆకలిపోట్లు అంటారు. ఇది ఉపవాసం ఉన్నవారిలో, తిన్నా 12-24 గంటలకి వస్తాయి. ఆకలి సంకోచాలు 30 సెకన్లుండి 30-45 నిమిషాల వరకు ఉండి క్రమేణా తగ్గుతాయి. ఇవి కడుపు పైభాగంలో ఎడమ ప్రక్క ఉంటాయి. సహజంగా యుక్త వయస్కులో ఎక్కువగా ఉంటాయి. □

# నెయ్యితో ప్రయోజనాలు

వేడివేడి అన్నంలో కాస్త పప్పు, నెయ్యి వేసుకుని తింటే ఎంత రుచిగా ఉంటుంది? కానీ, ఇప్పుడంతా కెలోరీల లెక్కే. అందుకే, కాస్త ఘాటెక్కువగా ఉన్న కూరలో రెండు చుక్కల నెయ్యి వేస్తానన్నా.. వద్దనేస్తున్నాం, కానీ, రోజూ రెండు చెంచాల ఆవునెయ్యి తింటే మేలంటున్నాయి పలు అధ్యయనాలు. ఎందుకో తెలుసుకుందామా! తినేటప్పుడు మొదటి ముద్దలో రెండు చుక్కలు నెయ్యి కలుపుకొని తింటే సరి. తిన్నది త్వరగా జీర్ణమయ్యేలా చేయడమే కాదు. గ్యాస్ సంబంధిత సమస్యలనూ దరి చేరనివ్వదు.



- నెయ్యిలో పోషకాల మోతాదూ ఎక్కవేనట, ముఖ్యంగా కంటిచూపుని మెరుగుపరిచే విటమిన్ ఎ ఇందులో పుష్కలంగా దొరుకుతుంది. అంతేకాదు దీని నుంచి మనకి అందే మంచి కొవ్వులూ అధికబరువునీ అదుపులో ఉంచుతాయట. అలానే మిటమిన్ 'ఇ' కాలేయాన్ని కాపాడుతుంది. హార్మోన్ల సమత్యులత దోహదపడుతుంది.
- వ్యాధినిరోధక శక్తి తక్కువుండేవారు, నెలసరి ఇబ్బందులతో బాధపడేవారు తప్పనిసరిగా రోజూ రెండు చుక్కలైనా నెయ్యివేసుకుని తీనిండి. ఇది అధిక రక్తస్రావాన్నీ, నొప్పులనీ నివారిస్తుంది. ఇందులో ఉండే బ్యూటెరిక్ ఆమ్లం వ్యాధినిరోధకం శక్తిని పెంచు తుంది. కాల్షియం దంత, ఎముక సంబంధిత సమస్యలనుతగ్గిస్తుంది. ఒంట్లోని మలినాలను పోగొడుతుంది. □

# ఆషాఢమాసం



ఆషాడం దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుడు దక్షిణ దిశగా సంచరిస్తూ కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనిని కర్కాటక సంక్రాంతి అని పిలుస్తారు. ఇది ఉత్తరాయణం తర్వాత సరిగ్గా ఆరు నెలల తర్వాత జరుగుతుంది. దక్షిణాయన సమయంలో భక్తులు సప్తమాతృక శక్తి దేవిని, బైరవ స్వామిని, నరసింహస్వామిని మహిషాసురుడిని పూజిస్తారు. చాతుర్మస్య నాలుగు నెలల పవిత్రకాలం, ఆషాడ మాసంలో శయన ఏకాదశినాడు ప్రారంభమవుతుంది. శయనీ ఏకాదశి, మొదటి ఏకాదశి అని పిలుస్తారు. ఆషాడ మాసంలోని శుక్ల పక్షంలోని పదకొండవ చంద్రరోజునాడు జరుపుకుంటారు వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రకృతికి కొత్త జీవం పోసి రైతులు వరి, ధాన్యం పండిస్తారు. ఇది ఆషాఢ మాసం యొక్క ప్రధాన విశిష్టత. నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు మట్టి పండుగలో పాల్గొని ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ రుతుపవనాలకు స్వాగతం పలికారు. ప్రజలు ఒకరికొకరు దహీ చియురా (పెరుగుతో కొట్టిన అన్నం) పంచుకోవడంతో పండుగ ముగుస్తుంది. ఇది అశుభకరమైన మాసం అని నమ్ముతారు. వివాహాలు, గృహప్రవేశం వంటి పవిత్రమైన సందర్భాలు నిర్వహించబడవు. కొత్తగా పెళ్లయిన జంటలు కలిసి ఉండేందుకు వీలులేదు. ఆషాఢమాసంలో గర్భందాల్చితే ఎండాకాంలోనే బిడ్డ పుడుతుందని దీని వెనుక శాస్త్రీయ కారణం ఉంది. కాబట్టి వేడి కారణంగా బిడ్డ మరియు తల్లి ఆరోగ్య సమస్యలకు గురవుతారు. ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో దంపతులు మళ్లీ ఒక్కటవుతారు. బాలికలు మరియు మహిళలు తమ అరచేతులు మరియు పాదాలకు మెహందీని పూస్తారు. దీని వెనుక ఉన్న సిద్ధాంతం ఏమిటంటే, వాతావరణ మార్పు చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు చర్మ సమస్యలను కలిగిస్తుంది. □

ఆధ్యాత్మికం

# చాడీలు వద్దు !



ఎంత ప్రాణ స్నేహితులైనా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసుకుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచుకోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చుకోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. □

# ప్లేయర్ల శాలరీ క్యాప్ రూ.100 కోట్లకు పెంపు



## ఒక్కో ఫ్రాంచైజీ 25 మంది కొనుగోలుకు వీలు

## ఐపిఎల్ వేలానికి బిసిసి ఊహించని ట్విస్ట్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈలోపే ఎడిషన్‌కు ముందుగా జరిగే ఆటగాళ్ల మెగా వేలం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో తొలి అడుగుగా ఇప్పుడు ఆటగాళ్ల శాలరీ క్యాప్, రిటైన్ తదితర అంశాలపై చర్చలు మొదలయ్యాయి. ఐపిఎల్ మెగా వేలం కోసం నిబంధనలను రూపొందించడానికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఈ నెలాఖరులో సమావేశం కానుంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తమ డిమాండ్లను క్రికెట్ బోర్డు ముందుంచాయి. ఇందులో ప్రధాన డిమాండ్లను పరిశీలిస్తే జట్టులో 8 మంది ఆటగాళ్లను ఉంచుకోవడం, ఆర్‌టిఎం కార్డ్‌ను కూడా ఉపయోగించడం, వేలం మొత్తాన్ని (శాలరీ క్యాప్) 100 కోట్ల నుండి 120 కోట్ల రూపాయలకు పెంచడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబరులో జరగనున్న ఈ మెగా ఆక్షన్‌కు బోర్డు ఇప్పటికే కొన్ని షరతులు పెట్టింది. ఫ్రాంచైజీలతో జర్చలు జరిపిన క్రికెట్ బోర్డు ఆటగాళ్ల రిటైన్, శాలరీ క్యాప్ విషయంలో స్పష్టత తీసుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకూ ప్లేయర్ల శాలరీ క్యాప్ విషయంలో స్థిరంగా పెరుగుదల కనిపిస్తూ వచ్చింది.

2008లో ఈ మొత్తం 5 మిలియన్ డాలర్లుగా (41.75 కోట్ల రూపాయలు) ఉంటే ప్రస్తుతం అది 100 మిలియన్ డాలర్లకు (835.07 కోట్ల రూపాయలు) చేరింది. 2025 ఐపిఎల్ వేలానికి సంబంధించి ఫ్రాంచైజీల శాలరీ క్యాప్ 20 శాతం పెంచేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అన్ని ఫ్రాంచైజీల సిఇఒలు ప్లేయర్ల శాలరీ క్యాప్ పరిమితిని పెంచాలని క్రికెట్ బోర్డును ఇప్పటికే కోరాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 నుండి 2024 మధ్య కాలానికి ఫ్రాంచైజీలకు 5 శాతం శాలరీ క్యాప్ పెరగగా అంటే 95 కోట్ల రూపాయల నుండి 100 కోట్ల రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు ఐపిఎల్-2025 మెగా వేలానికి ముందు జీతం పరిమితిని కనీసం 10 నుండి 20 శాతం పెంచాలని ఫ్రాంచైజీల హెడ్‌లు ప్రతిపాదించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, 8 మంది విదేశీ ప్లేయర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీలకు 110కోట్ల రూపాయల నుండి 120 కోట్ల రూపాయల వరకూ వ్యయం అవుతుంది. ఆమేరకు ఐపిఎల్- 2025 వేలానికి శాలరీ క్యాప్ నిర్ణయించేందుకు దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇక కొనుగోలు పరిమితికి సంబంధించి ఆటగాళ్లలో కొంత మందిని అలాగే ఫాంచైజీలు ఉంచుకుం టాయి.



శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను సత్కరిస్తున్న మహారాష్ట్ర సిఎం షిండే

## రోహిత్ మరో ముగ్గురికి ఘనసత్కారం

### రూ.11 కోట్ల నజరానా అందించిన మహారాష్ట్ర సిఎం షిండే

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించిన టీమిండియాను మహారాష్ట్ర ముఖ్యమంత్రి సత్కరించారు. వర్షా బంగ్లాలో శుక్రవారం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ముగ్గురు టీమ్ సభ్యులను సత్కరించారు. రోహిత్‌శర్మతోపాటు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి ప్రభుత్వ గౌరవాన్ని, భారత్‌ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసారని ప్రశంసించారు. వర్షాబంగ్లాలో టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మను దుశ్శాలువ జ్ఞాపికతో సత్కరించారు. అలాగే టీమ్ సభ్యులు యశస్విజైస్వాల్, శివమ్‌దూబే, సూర్యకుమార్‌యాదవ్‌లను కూడా సత్కరించి వారి విజయపటిమను అభినందించారు. సిఎం షిండే సూర్యకుమార్‌యాదవ్ ప్రతిభను ప్రత్యేకించి ప్రశంసించారు. టి20 ఫైనల్‌మ్యాచ్‌లో సూర్యకుమార్ క్యాచ్‌తో మ్యాచ్ విజయం వరించిందని,అద్భుత ప్రతిభతో ఎస్కైవై పట్టిన క్యాచ్‌తీరును ప్రశంసించారు. అంతేకాకుండా షిండే ప్రభుత్వం టీమిండియా ప్రపంచకప్‌ను 17 ఏళ్ల తర్వాత సాధించి ప్రతిష్టను ఇనుమడింపచేసిందని చెపుతూ రూ.11 కోట్ల రూపాయలు నగదు పురస్కారాన్ని కూడాప్రకటించారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ప్రపంచకప్‌లో టీమిండియా ఓడించడం తనకెంతో సంతోషం కలిగించిందని అన్నారు. దక్షిణాఫ్రికాతోఫైనల్‌లోసూర్యకుమార్‌యాదవ్ బౌండరీలైన్ వద్ద పట్టిన అద్భుతక్యాచ్ మ్యాచ్ మలుపు తిప్పేసిందన్నారు. మహారాష్ట్ర క్రికెట్‌కు చెందిన పరాస్ మాంబ్రే, అరుణ్ కనాడేలు టీమిండియా సహాయక సిబ్బందిగా తమ పాత్రను విజయవంతంగా నిర్వర్తించారని సీఎం షిండే అభినందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మరికొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.

## కెనడా ఓపెన్‌లో రాణిస్తున్న భారత్ షట్లర్ ప్రియాన్షు

**న్యూ ఢిల్లీ:** కెనడా ఓపెన్ కప్-2024లో భారత్ యువ షట్లర్ తన్యా హేమంత్ రాణిస్తోంది. ఈ నేపథ్యంలో రెండో రౌండ్‌కు చేరింది. కెనడాలోని కల్గరిలో జరుగుతున్న మహిళల సింగిల్స్‌లో తన్యా హేమంత్ 21-11, 21-11తో ఐర్లాండ్‌కు చెందిన రాచెల్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్ మరో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. తొలి రౌండ్‌లో డెన్మార్క్‌పై గెలిచి రెండో రౌండుకు చేరాడు. 39వ ర్యాంక్ రజావత్ 1721, 2116, 2114తో తన కంటే మెరుగైన ప్రత్యర్థి అయిన డెన్మార్క్‌కు చెందిన ఆటగాడు, 8వ సీడ్ రాస్మస్ జెమ్కెను ఓడించాడు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇండియా అథ్లెటిక్స్ రెడీ



### మొత్తం 28 మందితో కూడిన ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందం

### 26 నుండి ఆగస్టు 11 వరకూ క్రీడలు

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్-2024 కోసం ఇండియా అథ్లెటిక్స్ టీమ్ సిద్దమైంది. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని శుక్రవారం ప్రకటించింది. భారత్ బృందానికి జావెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఈ విశ్వ క్రీడలు ఈ నెల 26 వ తేదీ నుండి ఆగస్టు 11 వరకూ జరగనున్నాయి. ఈ ఒలింపిక్స్‌లో భారత్‌నుండి 28మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈ బృందంలో 17 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. ఈట్రాక్ ఫీల్డ్ కంటెంజెంట్‌లో భారత్ గోల్డెన్ బాయ్ మరియు పురుషుల జావెలిన్ త్రో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా కీలక పాత్ర వహించనున్నాడు. 26 ఏళ్ల నీరజ్ పారిస్‌లో ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనాతో కలిసి పాల్గొననున్నాడు.అతను పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు. అలాగే గత ఏడాది ఆసియా క్రీడల్లో బంగారు పతకంసాధించిన అన్నూరాణి మహిళల జావెలిన్ త్రోఈవెంట్‌లో పాల్గొననుంది. నీరజ్, అన్నుతో పాటు, అవినాష్ సేబుల్, ఆసియాలోని టాప్ పురుషుల షాట్‌పుట్ అథ్లెట్లలో ఒకరైన తజిందర్ పాల్ సింగ్ తూర, మహిళల రేస్ వాకర్ ప్రియాంక గోస్వామి, ముహమ్మద్ అనాస్, అమోజ్ జాకబ్ గత ఒలింపిక్స్ ఎడిషన్‌లో పోటీ పడ్డారు.

## కెనడా ఓపెన్ క్వార్టర్స్‌లోకి త్రిసా, జాలీ ద్వయం



**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక కెనడా ఓపెన్ కప్ మహిళల డబుల్స్‌లో భారత్ యువ షట్లర్ ద్వయం త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్‌లు క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే పురుషుల విభాగంలో ప్రియాన్షు రజావత్ ముందంజలో ఉన్నాడు. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ జోడీ అదరగొట్టింది. తమ కంటే తక్కువ ర్యాంక్ ద్వయమంఐన నటస్జా అంథోనిసెన్-అలిస్సా ట్రిస్టోనెటోనో జోడీపై త్రిసా, గాయత్రీ ద్వయం విక్టరీ సాధించింది. తొలి సెట్ కోల్పోయినా పట్టు విడవక పోరాడిన త్రిసా, గాయత్రి జంట 17-21, 21-7, 21-8తో అలవోకగా గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కృష్ణ సాయి-అనుమ ద్వయం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్-రుత్విక జంట ఓటమి పాలయింది. ఇక పురుషుల విభాగంలో భారత్ యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ సైతం క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాడు. జపాన్‌కు చెందిన తకుమా ఒబయశినితో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో రజావత్ తన రాకెట్ పవర్ చూపించాడు. తన కంటే మెరుగైన ర్యాంకర్ అయిన తకుమాకు రజావత్ వరుస సెట్లలో చుక్కలు చూపించాడు. వరు సెట్లలో 21-19, 21-11తో జయభేరి మోగించి క్వార్టర్స్‌లోకి కాలు మోపాడు. తర్వాత రౌండ్‌లో నాలుగో సీడ్ అండర్స్ అంటోన్సెన్‌తో భారత్ షట్లర్ తలపడనున్నాడు.

## 'అదానీ'పై హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో చైనా హస్తం?:

### మహేశ్ జెఠ్మలానీ ఆరోపణలు!

**న్యూఢిల్లీ, జులై 5:** అదానీ గ్రూప్, హిండెన్‌బర్గ్ వివాదంపై ప్రముఖ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ కీలక వ్యాఖ్యలు చేశారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా వర్గాల హస్తం ఉందని ఆరోపించారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్, అదానీ గ్రూప్‌పై నివేదికను సిద్ధం చేసేందుకు హిండెన్‌బర్గ్‌ను నియమించుకున్నారని తెలిపారు. అదే సమయంలో దానీ షేర్లలో ట్రేడ్ చేసేందుకు కోటక్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌ను కూడా సంప్రదించారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్‌కు భారత మార్కెట్ల నియంత్రణాధికార సంస్థ సెబి గతవారం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విషయంలో 'సహేతకం కాని ట్రేడింగ్' జరిపిందని ఆరోపణలు చేసింది. నివేదిక విడుదలకు ముందే కింగ్‌డన్‌తో హిండెన్‌బర్గ్ అనుబంధం మొదలైందని అందులో పేర్కొంది. తద్వారా అదానీ కంపెనీల షేర్లలో షార్ట్ పొజిషన్లు తీసుకుని నివేదిక విడుదల చేశాక వాటిని వదిలించుకోవడం ద్వారా కింగ్‌డన్ సొమ్ము చేసుకున్నారని ఆరోపించింది. ఇది హిండెన్‌బర్గ్, కింగ్‌డన్ కుట్రలో భాగమని పేర్కొంది. ఈ పరిణామాల ఆధారంగా మహేశ్ జెఠ్మలానీ తాజాగా ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు. అది జెఠ్మలానీ మాటల్లోనే..హిండెన్‌బర్గ్‌ను అదానీ గ్రూప్‌పై నివేదికను రూపొందించడానికి అమెరికన్ వ్యాపారవేత్త మార్క్ కింగ్‌డన్ నియమించారు. అదానీ షేర్లలో ట్రేడింగ్ కోసం ఆఫ్‌షోర్ ఫండ్, ఆఫ్‌షోర్ ఖాతాల ఏర్పాటుకు కోటక్ మహీంద్రా ఇన్వెస్ట్‌మెంట్‌ని కింగ్‌డన్ సంప్రదించారు.



అలా కోటక్ ఇండియా ఆపర్చునిటీ ఫండ్ (కెఐఒఎఫ్) ఉనికిలోకి వచ్చింది. హిండెన్‌బర్గ్ నివేదిక తయారీకి ముందే మారిషస్ మార్గంలోఅదానీ షేర్లలో కెఐఒఎఫ్ పెద్ద షార్ట్ పొజిషన్‌లను తీసుకుంది. దీని కోసం 'కింగ్‌డన్ మాస్టర్ ఫండ్' నిధులు అందించింది. ఈ ఫండ్‌లో కింగ్‌డన్ భార్య అన్లాచెంగ్‌తో సహా ఆయన కుటుంబానికి గణనీయ వాటాలున్నాయి. అన్లా చెంగ్ ఒక చైనీస్ అమెరికన్. అమెరికాలో చైనీస్ ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఆమె చైనా ప్రాజెక్ట్ అనే చైనా అనుకూల మీడియా సంస్థలను నిర్వహించారు. వీటికి అక్కడి కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధం ఉందని ఆరోపణలు రావడంతోఅవి మూతపడ్డాయి అంటూ హిండెన్‌బర్గ్ వెనక చైనా వర్గాల హస్తం ఉందని జెఠ్మలానీ ఆరోపించారు.

## వరల్డ్‌లోనే ఫస్ట్ సిఎన్‌జి బైక్..


**ముంబై, జులై 5:** ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి బైక్‌ను ప్రముఖ ఆటో దిగ్గజం బజాజ్ ఆటో శుక్రవారం విడుదల చేసింది. ఫ్రీడమ్ 125 పేరుతో దీన్ని లాంచ్ చేసింది. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపరిత రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. సిఎన్‌జితో పాటు పెట్రోల్‌తో కూడా నడిచే విధంగా ట్విన్ ట్యాంక్‌ను అమర్చారు. పెరిగిన పెట్రోల్ ధరల నుంచి వాహనదారులకు ఈ బైక్ ఊరట నిస్తుందని బజాజ్ ఆటో తెలిపింది.

ఫ్రీడమ్ 125 బైక్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. ఫ్రీడమ్ డిస్క్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ ఎల్ఇడి, ఫ్రీడమ్ డ్రమ్ వేరియంట్లలో ఈ బైక్ లభిస్తుందని బజాజ్ ఆటో పేర్కొంది. డ్యూయల్ టోన్ కలర్‌తో ఏడు రంగుల్లో ఈ బైక్ లభిస్తుందని తెలిపింది. 125 సిసి ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సిఎన్‌జి ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. రెండూ కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఇంజిన్ 9.5 పిఎస్ పవర్, 9.7 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తు చేస్తుంది. సిఎన్‌జి, పెట్రోల్ ట్యాంక్‌ను సీటు కింద అమర్చారు. ఈ బైక్ 11 రకాల సేఫ్టీ టెస్టుల్లో పాస్ అయ్యిందని కంపెనీ తెలిపింది. ప్రమాదాలు జరిగినప్పుడు సిఎన్‌జి లీక్ కాకుండా భద్రతా పరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. సాధారణ పెట్రోల్ బైక్‌తో పోలిస్తే 50శాతం తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో ఈ బైక్ నడుస్తుందని, కేవలం ఐదేళ్లలోనే రూ.75 వేల వరకు దీంతో ఆదా చేసుకోవచ్చని బజాజ్ ఆటో పేర్కొంది. సిఎన్‌జి, పెట్రోల్ మోడల్ ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చని కంపెనీ చెబుతోంది. బైక్‌ను ఆపకుండానే ఫ్యూయెల్ ఆప్షన్‌ను మార్చుకోవచ్చని తెలిపింది. బ్లూటూత్ కనెక్టివిటీతో కన్సోల్, మోనో షాక్ సస్పెన్షన్, పొడమైన సీటుతో ఈ బైక్ వస్తోంది. ఎల్ఇడి రౌండ్ హెడ్‌ల్యాప్ అమర్చారు.



## గ్యాస్ సిలిండర్లకు క్యూఆర్ కోడ్!


**న్యూఢిల్లీ, జులై 5:** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి) సిలిండర్లకు త్వరలో క్యూఆర్ కోడ్‌లతో వస్తాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. సిలిండర్లకు క్యూఆర్ కోడ్ చర్చ కొనసాగుతోందని చెప్పారు. క్యూఆర్ కోడ్ ఇవ్వడం వల్ల సిలిండర్ల సరఫరాలో అవకతవకలు తగ్గుతాయని అన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ల ట్రాకింగ్, ట్రేసింగ్, ఇన్వెంటరీ నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడతాయని వివరించారు. సిలిండర్ల క్యూఆర్‌కోడ్ ముసాయిదా గ్యాస్ సిలిండర్ రూల్స్ (జిసిఆర్)లో పొందుపరిచినట్లు వివరించారు. తుది నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెట్రోలియం పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పనితీరులో సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో పెట్రోలియం, పేలుడు పదార్థాలు, బాణసంచా, ఇతరసంబంధిత పరిశ్రమల ప్రముఖులనుంచి అభిప్రాయాలను కోరేందుకు దేశ రాజధానిలో జరిగిన వాటాదారుల సంప్రదింపులలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఈసమావేశాన్ని పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటి) ఏర్పాటు చేసింది. డిపిఐఐటి కింద పనిచేసే పెసో, 1884 ఎక్స్‌ప్రోజిన్స్ చట్టం, 1934పెట్రోలియం చట్టం నిబంధన లను నియంత్రించే కీలక బాధ్యతను పర్యవేక్షిస్తుంది. సమావేశంలో గోయల్ పిఇఎస్ఒ ద్వారా మంజూరు చేయబడిన లైసెన్సుల కోసం లైసెన్సింగ్ ఫీజులో మహిళా పారిశ్రామిక వేత్తలకు 80శాతం, ఎంఎస్ఎంఇలకు 50శాతం రాయితీని ప్రకటించారు.



# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా, జియో ఐపిఒ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 పాయింట్ల వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.48 గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడయింది.

## ఎయిర్‌టెల్ కస్టమర్ల డేటా లీక్!

**ముంబై, జులై 5:** ప్రముఖ టెలికం సంస్థ భారతీఎయిర్‌టెల్ ఓ వివాదం చుట్టుముట్టింది. దాదాపు 37.5 కోట్ల మంది కస్టమర్ల వ్యక్తిగత వివరాలు హ్యాకింగ్‌కి గురైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిని ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది. 'న్యాజెన్' పేరుతో ఉన్న హ్యాకర్, ఓ డేటాబేస్‌ను ఉంచాడు. దాన్ని ఎయిర్‌టెల్ కస్టమర్లకు సంబంధించిన డేటాగా పేర్కొన్నాడు. దాంట్లో యూజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి తదితర వివరాలు ఉన్నాయని తెలిపాడు. కావాల్సిన వారు 50 వేల డాలర్లు చెల్లించి యాక్సెస్ చేసుకోవచ్చని చెప్పుకొచ్చాడు. అఇయతే ఆ డేటా బేస్‌లో నిజంగానే కస్టమర్ల వ్యక్తిగత వివరాలు ఉన్నాయా? అనేది ఎవరూ ధ్రువీకరించలేదు. ఈ వార్తల్ని ఎయిర్‌టెల్ అధికార ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. తమ సెక్యూరిటీ వ్యవస్థలోకి ఇతరులు చొరబడిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి లొసుగులు గుర్తించలేదన్నారు. సంస్థ ప్రతిష్టను దిగజార్చడానికి కొంతమంది చేస్తున్న కుట్రగా ఆయన అభివర్ణించారు.




## క్షీణించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరు

**ముంబై, జులై 5:** ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన మొదటి వ్యాపార అప్డేట్స్ నివేదించిన తర్వాత, అడ్వాన్సులు, డిపాజిట్లు రెండింటిలో వరుస పతనాన్ని చూపించిన తర్వాత శుక్రవారం ప్రారంభ ఒప్పందాలలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్ దర 4శాతానికిపైగా క్షీణించింది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అడ్వాన్సులు 0.8శాతం క్వార్టర్ ఆన్ క్వార్టర్ (క్యూఒక్యూ) మార్చి 2024 చివరి నాటికి రూ.25.1 లక్షల కోట్ల నుంచి జూన్ 2024 చివరి నాటికి రూ.24.87 లక్షల కోట్లకు పడిపోయాయి. ఏదేమైనా, బ్యాంకు అడ్వాన్సులు సంవత్సరానికి ఆధారంగా రూ.16.30 లక్షల కోట్ల నుంచి 52.6శాతం పెరిగాయి. 2025 మొదటి త్రైమాసికంలో డిపాజిట్లు రూ.23,79,000 కోట్లు, రూ.19,13,100 కోట్ల నుంచి 24.4శాతం వృద్ధిని నమోదు చేశాయి. మార్చి 31, 2024 నాటికి ఊ.23,79,800 కోట్లతో పోలిస్తే డిపాజిట్లు ఒకేస్థాయిలో ఉన్నాయి. జులై 2023 విలీన ప్రభావం మినహా బ్యాంకు డిపాజిట్లు జూన్ 30, 2023 కంటే 16.5శాతం పెరిగాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తక్కువ ధర డిపాజిట్ల కరెంట్, సేవింగ్స్ ఖాతాల నిష్పత్తి మొత్తం డిపాజిట్ల నిష్పత్తి మార్చి 2024చివరి నాటికి 38.2శాతంనుంచి జూన్ 2024 చివరినాటికి 36.3 శాతం తగ్గింది. మొదటి త్రైమాసికంలో లిక్విడిటీ కవరేజ్ నిష్పత్తి మునుపటి త్రైమాసికంలో 115 శాతంతో పోలిస్తే 123 శాతానికి మెరుగుపడింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.